
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

విశాఖ సిటీ

శుక్రవారం 25 ఆగస్టు 2017 | 16



గాజువాకలో భారీ గణనాథుడు

నగర పరిధిలోని షీలానగర్ పెట్రోల్ బంక్ వద్ద 96 అడుగుల భారీ గణనాథుడి విగ్రహం ఏర్పాటుచేస్తున్నారు. కోల్‌కతా, ముంబై, అనకాపల్లి ప్రాంతానికి చెందిన నిపుణులు నెల రోజులుగా ఈ విగ్రహాన్ని రూపొందిస్తున్నారు. వెదురు, గోదావరి, కృష్ణా, తుంగభద్ర నదుల మట్టి, గడ్డితో ఈ విగ్రహం తయారుచేస్తున్నారు. వినాయకచవితి నుంచి 21 రోజుల పాటు అఖండ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ స్పష్టం చేసింది.

- ప్రధాన జంక్షన్లన్నీ కిటకిట
- పందిళ్ల డెకరేషన్‌లో నిర్వాహకులు

చవితి శోభ





రద్దీగా పూర్ణామార్కెట్

చుక్కలనంటిన ధరలు

కొబ్బరికాయ రూ.20-30

అరటి పండ్లు డజను రూ.70-100

నాలుగు బత్తాయిలు రూ.50

పూల ధరలకు రెక్కలు ...

మొక్కజొన్న రూ.10

14



పూజసామగ్రి కొనుగోలు చేస్తున్న వినియోగదారులు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

నగరంలో ఎక్కడ చూసినా చవితి సందడి కనిపిస్తోంది. పూజకు అవసరమైన వినాయక ప్రతిమలు, పత్రి, పండ్లు కొనుగోలు చేసేందుకు గురువారం సాయంత్రం వేలాది మంది రహదారులపైకి రావడంతో మార్కెట్లు కిటకిటలాడాయి. అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను మళ్లించాల్సి వచ్చింది. పూర్ణామార్కెట్, అక్కయ్యపాలెం, ఎంవీపా కాలనీ, గోపాలపట్నం, ఎన్‌ఏడీ, మర్రిపాలెం, కంచరపాలెం, జ్ఞానాపురం, సింహాచలం, ఆరిలోవ, హనుమంతవాక జంక్షన్ ప్రాంతాల్లో రహదారులన్నీ రద్దీగా మారిపోయాయి. శుక్రవారం ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. పదిన్నర గంటలకు ముందే ... మిగతా 14వ పేజీలో

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం



అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తున్న దృశ్యం

ఐదో జోన్‌లో ప్రారంభమైన తొలగింపు ప్రక్రియ 10

ఇకపై అక్రమాలను ఉపేక్షించం : జేడీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

విశాఖ జిల్లాలో పిడుగుల వర్షం

- ముగ్గురి మృతి
- మృతుల్లో తల్లీకూతురు

6

ఐటీకి గమ్యనగరం

విశాఖకు బ్రాండ్ ఇమేజ్ తేవాలి

- రియల్ ఎస్టేట్ డెవలపర్లు సహకరించాలి
- రాష్ట్రంపై ఐటీ కంపెనీల ఆసక్తి
- 21 రోజుల్లో అన్నిరకాల అనుమతులు
- మంత్రి నారా లోకేష్

- 3, 16 పేజీల్లో



టెక్ హబ్‌ను ప్రారంభిస్తున్న ఐటీ మంత్రి లోకేశ్



వికలాంగుడికి ఉద్యోగ నియామకపత్రం అందజేస్తున్న లోకేశ్

పనిచేసే చోటే ఐటీ ఉద్యోగులకు గృహాలు

- కాపులుప్పాడలో సైబర్ సిటీలో ప్రయోగం
- రెండేళ్లలో లక్ష మందికి ఐటీ ఉద్యోగాలు
- ఒక్క విశాఖలోనే 80 వేల మందికి ఉపాధి
- రూ.20 వేల కోట్ల ఎగుమతుల లక్ష్యం
- ఆండ్రాయిడ్‌తో ఫైబర్ నెట్ సెట్‌టాప్ బాక్సులు
- ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ... మెయిన్‌లో

విప్రోలో ఐదు వేల మందికి ఉద్యోగాలు

- స్థలాలు తీసుకున్న వారికి రెండేళ్ల గడువు
- ఐటీ కంపెనీలకు ఏపీ ఫైబర్ నెట్
- ఐటీ మంత్రి నారా లోకేశ్ ... మెయిన్‌లో

పెద్ద కంపెనీలను రప్పించేందుకు యత్నిస్తున్నాం : మంత్రి లోకేశ్ 14

WOMEN'S 26th EQUALITY DAY

సమాజ సహకారంతోనే సమానత్వం



కుటుంబం నుంచి సహకారం తప్పనిసరి..

సమాజంలో మహిళలు, పురుషులు సమానమేనని పురాతన కాలం నుంచి ఇప్పటివరకు ప్రతిఒక్కరూ చెబుతారు... చట్టాలూ ఘోషిస్తున్నాయి... ఇదంతా నాణేనికి ఒక వైపు... మరోవైపు ఇంటితోపాటు ఆమె పనిచేసే ప్రతిచోటా వివక్షకు గురవుతుంది. విజ్ఞానం, నాగరికతలో మనకంటే అనేక రెట్లు ముందున్న పాశ్చాత్య దేశాల్లో ఇంచుమించుగా వివక్ష వుందని మహిళా హక్కుల కార్యకర్తలే వ్యాఖ్యానిస్తున్నారు. సమాజంలో మహిళ పాత్ర గొప్పదని అందరికీ తెలుసు. అయినా ఆమెను తనతో సమానంగా చూసేందుకు పురుషుడి మనసు అంగీకరించదు. విద్య, పరిజ్ఞానం, ఆర్థిక స్వాతంత్ర్యం లేని మహిళల పరిస్థితి మరింత దారుణంగానే వుంది. మహిళలకు సమానత్వం కోసం అనేక పోరాటాల నేపథ్యంలో కొంత మార్పు వచ్చిందనే చెప్పాలి. ప్రభుత్వాలు అనేక చట్టాలు చేశాయి. అయితే చట్టం చేసినంత మాత్రాన ఫలితం రాదని... దానిని ఆచరించినప్పుడే మహిళలకు సమాన హక్కులు లభిస్తాయన్నది సామాజిక, న్యాయ నిపుణులు ఘంటాపథంగా చెబుతున్నారు. ఏటా ఆగస్టు 26న మహిళల సమానత్వం దినంగా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలో మహిళల సమానత్వంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

మహిళలకు సమాన హక్కులపై పెరిగిన చైతన్యం

కొన్ని వర్గాల్లో ఇంకా పురుషాధిక్యం

మహిళల సమానత్వ దినోత్సవం రేపు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

మహిళలకు ఓటు హక్కు కల్పిస్తూ 1920 ఆగస్టు 26న అమెరికా రాజ్యాంగంలో భాగమైంది. అమెరికాలో 1787లో రాజ్యాంగం అమలులోకి వచ్చింది. అయినా మహిళలకు ఓటు హక్కు వుండేది కాదు. అయితే 1870లో అమెరికాలో పౌర విప్లవం రావడంతో 14వ రాజ్యాంగ సవరణ ద్వారా అమెరికా రాజ్యాంగంలో సమానత్వం అనే పదాన్ని చేర్చారు. ఆ తరువాత అనేక పోరాటాలు, ఉద్యమాల నేపథ్యంలో మహిళలు కూడా తమ ఓటు హక్కుకోసం పోరుబాట పట్టారు. ఫలితంగా అమెరికాలో మహిళలకు ఓటు హక్కు కల్పించారు. మహిళా పోరాటాల చరిత్రలో ఆగస్టు 26కు ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ నేపథ్యంలో 1973లో ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం ఆగస్టు 26న మహిళల సమానత్వం దినోత్సవంగా పాటిస్తోంది.

భారత్‌లో తొలుత మహిళలతే ఆధిపత్యం

వేల సంవత్సరాల చరిత్ర వున్న భారత్‌లో తొలుత మహిళలదే ఆధిపత్యం. పురుషులతో సమాన స్థాయి కలిగిన స్త్రీలు, మధ్యయుగానికి వచ్చేసరికి అధమ స్థాయికి దిగజారారు.

అనేకమంది సంఘ సంస్కర్తలు మహిళలకు తిరిగి సమాన హక్కులు కల్పించేందుకు పోరాటం చేశారు. దేశంలో మహిళల చరిత్రను అనేక పోరాటాలు, సంఘటనల సమాహారంగా పేర్కొనాలి. దేశ ప్రధాని నుంచి రాష్ట్రపతి పదవులను మహిళలు అధిరోహించారు. టీచర్ నుంచి ఉపకులపతి వరకు, గుమస్తా నుంచి ప్రధాన కార్యదర్శి వరకు, కార్మికురాలి నుంచి కంపెనీ సీఈవో వరకు మహిళలు వున్నారు. ప్రతిచోటా పురుషులతో మహిళలకు సమాన అవకాశాలు ఇవ్వాలన్న సామాజిక శాస్త్రవేత్తల పోరాటం నేపథ్యంలో అనేక రంగాల్లో వారి సంఖ్య పెరిగింది. అయితే కొన్నిచోట్ల సమాన న్యాయం దక్కలేదనే చెప్పాలి. ఇంకా మరికొన్ని చోట్ల అవకాశాలు ఇవ్వడానికి అనుకూల వాతావరణం లేదు. చదువు, ఉద్యోగాల్లో మన రాష్ట్రంలో 33 శాతం రిజర్వేషన్లు వుండడంతో మహిళల్లో ఆత్మస్థైర్యం పెరిగింది. మహిళలకు సదుపాయాల నుంచి సంక్షేమ పథకాల వరకు ప్రభుత్వాలు భారీ సాయం చేయడంతో పాటు చట్టాలను అమలు చేస్తోంది. చట్టాలు చాలా వున్నాయి కదా... అని మురిసిపోవడం కాదు.. వాటిని సమాజం స్వీకరించి ఆచరించాలి... అప్పుడే మహిళలకు మనం సమాన హోదా, సమానత్వం, హక్కులు ఇచ్చినట్టు. అయితే అనేకచోట్ల చట్టాలు కూడా అమలుకు నోచుకోవడం లేదు. జండర్ అసమానతలు కనిపిస్తున్నాయి. అత్యాచారాలు, వరకట్న చావులు, వేధింపులు, ఆత్మహత్యలు, హత్యలు... నిత్యం జరుగుతూనే వున్నాయి. అంటే ప్రభుత్వం చట్టం చేసినా సమాజం సదరు చట్టాన్ని ఆచరించాలి... అప్పుడే మహిళ గౌరవింపబడుతుంది. అమెరికాలో నల్ల జాతీయులకు సమానత్వం ఇచ్చారు.. కానీ వారికి వేరుగా ఇవ్వడాన్ని అప్పట్లో అమెరికాకు చెందిన సామాజిక న్యాయ నిపుణుడు రాబర్ట్ నిస్బట్ తప్పుబట్టారు.

సమానత్వం ఇవ్వడం కాదు దాని ఫలితం రావాలి, అప్పుడు చట్టం అమలు జరిగినట్టు అని ఆయన వివరించారు. అచ్చుగుద్దినట్టు నిస్బట్ చెప్పిన విశ్లేషణ భారతదేశంలో మహిళల సమానత్వం కోసం చట్టాలు వున్నా.. ఆచరణలో వాస్తవానికి దూరంగా వుందని ఏయూ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డీవీ ప్రకాశరావు వ్యాఖ్యానించారు. సమానత్వం అంటే సమానావకాశాలు.. హక్కులు రావాల్సిందే. దీంట్లో మరోమాటకు తావులేదన్నారు.



సమస్య ఉన్నచోటే చెప్పాలి..

ప్రధానంగా మహిళలకు పురుషుల నుంచి ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అది ఇళ్లు కావచ్చు.. చదువుకునే చోటు కావచ్చు.. పనిచేసే పొలం/కార్యాలయం అవ్వొచ్చు. అటువంటిచోట్ల మహిళల పట్ల చిన్నచూపు, వెకిలిచేష్టలు, అసభ్యంగా ప్రవర్తించడం, లైంగిక వేధింపులకు పాల్పడే పురుషులతో సమావేశాలు నిర్వహించాలి. అంతే తప్ప పదిమంది మహిళలు ఒకచోట సమావేశమై ఆవేశాలకు పోయి మాట్లాడితే ఫలితం రాదు. ఎవరి నుంచి ఇబ్బందులున్నాయో ఆ వర్గానికి పిలిచి చెప్పినపుడు సమానత్వం దిశగా సమాజం పయనిస్తోంది. రాత్రికి రాత్రే ఏదీ రాదు.. పోరాటంతో కలిసి పనిచేయడంతోనే మహిళలకు సమానత్వం వస్తుంది. భారతీయ కుటుంబ వ్యవస్థలో ప్రధానంగా హిందూ సమాజంలో స్వాతంత్ర్యానికి పూర్వం మహిళల హక్కులపై చట్టాలే లేవు. భర్త వదిలేస్తే కనీసం రక్షించే చట్టం లేదప్పుడు. బ్రిటీష్ ప్రభుత్వంలో ఒకరు మహిళల హక్కుల కోసం ఆలోచన చేసి అందుకు శ్రీకారంచుట్టారు. కొంతమేర మహిళలకు రక్షణ కల్పించే చట్టం చేశారు. 1956లో హిందూ కుటుంబ వ్యవస్థలో మహిళలకు రక్షణగా కేంద్రం చట్టం చేసింది. అప్పటినుంచి మహిళకు ఆస్తిలో వాటా అనేది వచ్చింది. తల్లి/కుమార్తె/ భార్యకు గౌరవం దక్కింది.

కొంత మార్పు వచ్చింది



మహిళల హక్కులు, సమానత్వం కోసం ప్రపంచ వ్యాప్తంగా అనేక పోరాటాలు జరిగాయి. పాశ్చాత్య దేశాలు మనకంటే ముందుగానే కొంత చైతన్యం పొందినా ఇంకా అక్కడా కూడా వివక్ష వుంది. మనదేశంలో అసమానతల కోసం అనేక పోరాటాలు జరిగాయి. దీంతో ఐక్యరాజ్యసమితి చొరవ తీసుకుని భారత్‌లోనూ మహిళలకు సమానత్వం కోసం చట్టాలు వచ్చాయి. ఏళ్లతరబడి సాగిన పోరాటాలు, ప్రభుత్వ చట్టాలతో సమానత్వం విషయంలో కొంత మార్పు వచ్చింది. అయినా కొన్నిచోట్ల వైరుధ్యాలున్నాయి. అటువంటిచోట్ల ప్రయత్నాలు జరిగినా మార్పు రాలేదు. చట్టం, న్యాయం మహిళలకు అండగా వుంటుందని అందరూ న్యాయం, సమానత్వం కోసం కోర్టులకు వెళ్లలేరు. చట్టానికి కూడా కొన్ని హద్దులుంటాయి. సమాజంలో మార్పులు వస్తే చట్టం మరింత పటిష్ఠంగా అమలు జరుగుతుంది. చదువు, ఆర్థిక స్వాతంత్ర్యం వల్ల మహిళలు సమానత్వం సాధించగలుగుతున్నారు. ఈ రెండూ లేనిచోట్ల మహిళలు దోపిడీకి గురవుతున్నారు.

-ఆచార్య రాజ్యలక్ష్మి,
సీనియర్ ప్రొఫెసర్, ఏయూ న్యాయ కళాశాల

మనమే సాధించుకోవాలి



మహిళలకు సమానత్వం అనేది గతంతో పోల్చితే మెరుగైంది. ఆర్థిక స్వాతంత్ర్యం, విద్యార్హతలు ఉన్నచోట ఫర్వాలేదు. అయితే ఉద్యోగాలు చేసిన ప్రదేశాలలో చాలామంది మహిళలు వివక్షకు గురవుతున్నారు. ప్రధానంగా కింది స్థాయి ఉద్యోగులు అభద్రత భావంతో పనిచేస్తున్నారు. మహిళలు అనే భేదం కూడా వుంది. వాటిని అధిగమించాలి. ఆత్మస్థైర్యంతో పనిచేసినప్పుడు సమానత్వం అనేది సాధ్యం. ఏ రంగంలోనైనా, ఏ పనైనా తాము చేయగలమనే ధైర్యంతో ముందుకెళ్లినప్పుడు ఫలితం వుంటుంది. మహిళకు సమానత్వం అనేది ఎవరో ఇస్తే రాదు మనకు మనం సాధించుకోవాలి.

-జి.నాగమణి,
జిల్లా విద్యాశాఖాధికారి, విశాఖపట్నం

ఆస్తి హక్కుకు ఆద్యుడు ఎన్‌టీఆర్



దేశచరిత్రలో మహిళలకు ఆస్తి హక్కు కల్పించినది మాత్రం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివగంత నందమూరి తారకరామారావే. ఈ చట్టం కార్యరూపం దాల్చాలంటే పార్లమెంట్ ఆమోదం పొందాలి. 1985లో కేంద్ర మానవ వనరుల మంత్రిగా వున్న పీవీ నరసింహరావు ఆస్తిహక్కు చట్టంపై పార్లమెంట్‌లో చర్చను ప్రారంభిస్తూ మహిళలకు ఇదెంతో అండగా వుండడమే కాకుండా విప్లవాత్మకమైనదిగా అభివర్ణించారు. కేంద్రం కూడా దీనిపై చట్టం తీసుకువస్తోందని చెప్పడం... ఈ చట్టం గొప్పతనం చెప్పకనే చెబుతుంది. ఆ తరువాత మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాలు మహిళలకు ఆస్తి హక్కు కల్పించాయి. చివరకు కేంద్రం 2005లో హిందూ వారసత్వ హక్కు బిల్లు ఆమోదించింది. రాజ్యాంగంలో 73, 74 రాజ్యాంగ సవరణల ఫలితంగా స్థానిక సంస్థలలో మేయర్, మునిసిపల్ చైరపర్సన్, మండల, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, సర్పంచ్, కార్పొరేటర్, కౌన్సిలర్‌గా మహిళలు కనిపిస్తుంటారు. తరువాత ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశారు.

సమానత్వ పయనం సాగుతూ ఉండాలి



మహిళలకు సమానత్వం రావడానికి చట్టం చేస్తే సరిపోదు. చట్టాన్ని సమాజం స్వీకరించి ఆచరించాలి. లేకపోతే ఫలితం వుండదు. సమానత్వం కోసం చాలా కాలంగా పోరాటం జరుగుతుంది. ఇది నిరంతర ప్రక్రియగా భావించి ముం దుకు పయనించాలి. చట్టం వుంది కదా అని ఆగిపోకూడదు. అయితే ప్రస్తుతం సమానత్వం కోసం ప్రచారం బాగానే వుంది. విద్య, ఉద్యోగాల కల్పన, సాధికారికతలో ఫలితాలు వచ్చాయి. మహిళలు అవకాశాలను వినియోగించుకుంటున్నారు. వరకట్నాల వద్ద కొంత మార్పులు వచ్చినా... ఇంకా కొన్ని వర్గాల్లో కొనసాగడం ఆందోళన కలిగిస్తోంది. మహిళకు తొలుత కుటుంబంలోనే అసమానత్వం కనిపిస్తోంది. స్త్రీ, పురుషులు సమానమనే భావన తొలుత అక్కడ రావాలి. ఎందుకంటే కుటుంబాన్ని నడిపేది మహిళే. సాధారణంగా కుటుంబం నడపడం ఎంతో కష్టం. అంతలా కష్టపడే మహిళను కుటుంబం గుర్తించాలి. అప్పుడు సమాజం సమానత్వం ఇస్తోంది. గతంతో పోల్చితే ఈవ్‌టీజింగ్ తగ్గింది. అబ్బాయిలు, అమ్మాయిలు మధ్య స్నేహం పెరుగుతుంది. అయితే కొందరి విషయంలో స్నేహం అతి చనువు, అవాంఛనీయం వరకు వెళ్లకూడదు.

-ఎస్.సుమిత్ర,
చైర్మన్, బోర్డు ఆఫ్ స్టడీస్, ఏయూ న్యాయ కళాశాల

కుటుంబ వ్యవస్థ నుంచే అసమానతలు

భారతీయ సమాజమే కాదు ప్రపంచంలో అనేకచోట్ల మహిళలపై కుటుంబం నుంచే అసమానతలు ప్రారంభమవుతాయి. కుటుంబంలో మహిళల పాత్ర ఎంతో విశిష్టమైనది. ఇంటిని, కుటుంబాన్ని చూసుకునేందుకు ఇంటి దగ్గర భార్య వుందనే ధీమాతో ఉపాధి, ఉద్యోగానికి బయటకు వెళ్లే పురుషుడు ఎంతో ధైర్యంగా విధులు నిర్వహిస్తాడు. కొన్ని కుటుంబాలు ఎంతో అభివృద్ధిలోకి వచ్చాయంటే కారణం మహిళేనని చెప్పకతప్పదు. ఆ విషయం అతనికి తెలుసు. అయినా భార్య దగ్గరకు వచ్చేసరికి కొంత తేడా చూపుతాడు. ఇప్పటికీ కొన్ని వర్గాల్లో మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులగా చూస్తారు. పల్లెల్లోనే కాదు.. నగరాల్లోనూ ఇటువంటి ధోరణి కనిపిస్తోంది.

మహిళలకు సమాజం నుంచి గౌరవం లభిస్తోందా? లేదా అనే విషయాన్ని పక్కన పెడితే ముందుగా ఇంట్లో ఆమెకు గౌరవం రావడం.. సమానత్వం దక్కాలి. భార్య/తల్లి/కుమార్తె నాతో సమానమేనని భావన పురుషుడిలో రావాలి. ఇంట్లో సమానత్వం లభించనప్పుడు బయట దొరుకుతుందనేది అత్యాశే అవుతుంది. చట్టాలు వున్నాయి కదా అని అనుకున్నా తప్పే అవుతుంది.

CLASSIFIEDS

EDUCATION

★ ఇంటర్ పాసైన వారు పారామెడికల్ 2 సం॥ల D.M.P.H.A.(Male) డిప్లొమా కోర్సులో చేరాలని ఆసక్తిగలవారు సం॥ మదర్ థెరిస్సా పారామెడికల్ ఇనిస్టిట్యూట్, చోడవరం. 8019512349
AJV_403110

బంగారం కొనబడును

బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.
AJC_397076

CATERING

HEALTH CARE

REAL ESTATE

FLATS FOR SALE

★ 1 BHK MIG Flat at APHB Colony, Pedagantyada, First Floor for Sale. Ready for Occupation. Cont.: 81437 62449.
AJV_394679

PLOT FOR SALE

★ 534 Sq Y. Vuda Plot, 80/60, W/F 40 ft. Road, 50 Metres from 300 ft. Road, 10 km from Kothavalasa, Towards Vizianagaram, for Sale @ 30 Lakhs. Reasonable Price, Genuine Property & Excellent for Investment. Ph: 9490831232. No Mediaters.
AJV_394973

★ 217 sq.yds. W/F 100 ft. Road, Nr. BRTS Road, SVLN Layout, Vepagunta to Simhachalam, Visakhapatnam. Cont.: 9885180930
AJV_394612

★ సబ్బవరం, కొత్తవలసకు దగ్గరలో కేవలం రూ.2.99/- లక్షలకే అన్ని సదుపాయాలతో గోల్డ్‌స్టార్ జంక్షన్ వద్ద వుడా అనుమతులతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోను. సం॥ 7780217788
AJV_403152

☞ విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : 92464 60822
AJB_406

HOUSE FOR SALE

★ అనకాపల్లి ఆనందిని హోమ్స్ వుడా అప్రూవ్డ్ లే అవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్ 26 లక్షలు నుండి. సంప్ర: 9502839924, 9848039898.
AJV_394676

SITUATION VACANT

WANTED

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్లు, టెలీకాలర్స్, కలెక్షన్, బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్ కావలెను. సం॥ 9505855554, 8142055554
AJV_383699

★ రిసెప్షనిస్ట్ M/F డిగ్రీ, హిందీ భాష & రూంబాయ్స్ & బాదరబందీలేని భార్యభర్తలు కలిసి పనిచేయగలవారు కావలెను. వైజాగ్. ఫోన్: 9848359977, 7842493394
AJV_394623

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

విశాఖకు బ్రాండ్ ఇమేజ్ తేవాలి

ఐటీ కంపెనీలకు భూ సేకరణ అవసరం: మంత్రి లోకేశ్



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి లోకేశ్

విశాఖపట్నం, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): దినదినాభివృద్ధి చెందుతున్న విశాఖకు ఐటీ కంపెనీల రాకతో బ్రాండ్ ఇమేజ్ తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. గురువారం విశాఖలోని పోర్టు గెస్ట్‌హౌస్‌లో ఐటీ పరిశ్రమలకు అనువైన భూములు, మౌలిక వసతుల కల్పన, స్మార్ట్‌సిటీ తదితర అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షించారు. యువతను ఆకర్షించేందుకు విశాఖలో ఈవెంట్స్ పెంచాలని, దీనికి అధికారులు క్యాలండర్ రూపొందించాలని ఆదేశించారు. విశాఖలో ప్రతినెలా కనీసం ఒక కార్యక్రమం జరిగేలా ప్లాన్ చేయాలని సూచించారు. యువతను లక్ష్యంగా చేసుకొని మారథాన్, ప్రోకబడ్డీ, సైకిల్‌రేస్ వంటి వినోద కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. యువత బెంగళూరు, హైదరాబాద్‌లపై చూపుతున్న మక్కువ భవిష్యత్‌లో విశాఖపై చూపేలా తయారు చేయాలన్నారు. విశాఖ స్మార్ట్ సిటీలో అనేక వేదికల వద్ద పార్కింగ్ సమస్య ఉందని, ఓపెన్ పార్కింగ్ స్థలాలను గుర్తించి పనులు చేపట్టాలన్నారు. ఐటీ కంపెనీలకు జిల్లాలో అనువైన భూములను త్వరగా గుర్తించి ఇవ్వాలని రెవెన్యూ, వుడా, సంయుక్త ఆధ్వర్యంలో ఈ స్థలాలను గుర్తించాలని సూచించారు. విశాఖలో పరిశ్రమల ఏర్పాటుతోపాటు మౌలిక వసతుల కల్పన, సుందరీకరణ జరిగితే ప్రతిఒక్కరూ విశాఖలో ఉండాలని కోరుకుంటారని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జేసీ సృజన, వుడా వీసీ బసంత్‌కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణ్, మంత్రి ఐటీ ఓఎస్‌డీ కిరణ్ తదితరులు హాజరయ్యారు.

నేటి నుంచి ఐటీఐ దరఖాస్తుల విక్రయం

సమర్పణకు 28 వరకు గడువు ● 30, 31న మూడో విడత కౌన్సెలింగ్

కంచరపాలెం: జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ ఐటీఐల్లో మూడో విడత కౌన్సెలింగ్‌లో భర్తీకాని సీట్లకు శుక్రవారం కంచరపాలెంలోని ప్రభుత్వ ఐటీఐలో దరఖాస్తుల విక్రయం ప్రారంభిస్తున్నామని ఐటీఐల జిల్లా కన్వీనర్ ఆర్‌వీ రమణ పేర్కొన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈ నెల 28వ తేదీ సాయంత్రం ఐదు గంటలలోపు ఏ ఐటీఐలో చేరదలచుకున్నారో అక్కడ అందజేయాలని సూచించారు. ఈనెల 30న అన్ని ప్రభుత్వ ఐటీఐల్లో ఖాళీలకు, 31 ప్రైవేటు ఐటీఐల్లో ఖాళీలకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు నేరుగా కౌన్సెలింగ్ కేంద్రాలకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరుకావాల్సి ఉంటుందన్నారు.

అభ్యర్థుల అసంతృప్తి

ఐటీఐల్లో మూడో విడత కౌన్సెలింగ్‌కు విడుదల చేసిన నోటిఫికేషన్‌పై దరఖాస్తుదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తుల విక్రయం, స్వీకరణకు కేవలం మూడు రోజులే వ్యవధి ఇచ్చారని, ఈ మూడు రోజుల్లో వినాయక చవితి, ఆదివారం ఉండడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పునరాలోచించి గడువు పెంచితే పలువురికి ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

వైజాగ్ వెటరన్స్ విజయం

విశాఖపట్నం (స్పోర్ట్సు): వీడీసీఏ నిర్వహిస్తున్న తొలి డివిజన్ లీగ్ టోర్నీలో భాగంగా గురువారం జింక్ గ్రౌండ్‌లో జరిగిన మ్యాచ్‌లో వైజాగ్ వెటరన్స్ నాలుగు వికెట్ల తేడాతో కౌంటీ సీసీపై విజయం సాధించింది. తొలి బ్యాటింగ్ చేసిన కౌంటీ 33 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌట్ అయింది. జీజీ.సాలే హాఫ్ సెంచరీ (51), కె.హరీష్ 45 నాటౌట్ పరుగులు చేశారు. వైజాగ్ వెటరన్స్ బౌలర్లలో డి.రమేష్ నాలుగు, ఏ.సూర్య మూడు వికెట్లు తీసారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వైజాగ్ వెటరన్స్ 31.3 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. డి.వినోద్‌కుమార్ 35, సి.పవన్ 31, జీవీ అరవింద్ 29 పరుగులతో రాణించి జట్టుకు విజయాన్నందించారు.

27న డీఆర్‌ఎం కప్ స్విమ్మింగ్ పోటీలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఆర్‌ఎం మథుర్

విశాఖపట్నం (స్పోర్ట్సు): తూర్పు కోస్తా రైల్వే స్పోర్ట్సు అసోసియేషన్ వాల్తేరు డివిజన్ ఆధ్వర్యంలో ఈనెల 27న రెండవ డీఆర్‌ఎం కప్ జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలు జరగనున్నాయి. రైల్వే కాంప్లెక్సులోని స్విమ్మింగ్ పూల్‌లో జరిగే ఈ పోటీల్లో గ్రూప్-1 నుంచి గ్రూప్-5 కేటగిరిలలో స్విమ్మర్లు ఫ్రీస్టైల్, బ్రెస్ట్ స్ట్రోక్, బటర్ ఫ్లై, బ్యాక్ స్ట్రోక్ అంశాల్లో పోటీపడతారు. ఈ టోర్నీకి సంబంధించిన పోస్టర్‌ను డీఆర్‌ఎం ముకుల్ శరణ్ మథుర్ గురువారం తన చాంబర్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్సు ఆఫీసర్, సీనియర్ డీపీవో డాక్టర్ సక్కీర్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బి.అప్పన్నరెడ్డి, స్విమ్మింగ్ పూల్ ఇన్‌చార్జి ఆర్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

27న స్విమ్మింగ్ జట్టు ఎంపికలు

విశాఖపట్నం (స్పోర్ట్సు): జిల్లా సీనియర్ స్విమ్మింగ్ జట్టు ఎంపికలు ఈనెల 27న నిర్వహించనున్నట్టు అసోసియేషన్ కార్యదర్శి మోహన్ వెంకటరామ్ తెలిపారు. రైల్వే స్విమ్మింగ్ పూల్‌లో 27న జరిగే డీఆర్‌ఎం కప్ స్విమ్మింగ్ పోటీల అనంతరం మధ్యాహ్నం 2.30 గంటలకు జిల్లా జట్టు ఎంపిక జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపికైన స్విమ్మర్లు ఆగస్టు పదిన బీచ్‌రోడ్‌లోని ఆక్వా స్పోర్ట్సు కాంప్లెక్సులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

రేపటి నుంచి డిజిటల్ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): నగరంలోని హవామహల్‌లో విశాఖ కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 26, 27న డిజిటల్ ఫొటోగ్రఫీ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్టు చైర్మన్ బీకే అగర్వాల్ తెలిపారు. 39 దేశాలకు చెందిన 3582 ఫొటోలు రాగా వాటిలో ఎంపికచేసిన 958 ఫొటోలను ఎగ్జిబిషన్‌లో ప్రదర్శిస్తామన్నారు. ఫొటోలను కలర్, మోనోక్రోమ్, వైల్డ్ లైఫ్ విభాగాలుగా విభజించామన్నారు.

26న సైపుద్దీన్ ముబారక్ మొహ్మదీ మసీద్ సందర్శన

ఎండాడ: గొల్లల ఎండాడ ప్రాంతంలో ముబారక్ కాలనీలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన మసీదును ఈ నెల 26న ఆధ్యాత్మిక మత గురువు డాక్టర్ సయ్యద్‌నా ముఫద్దల్ సైపుద్దీన్ సందర్శించనున్నారు. ఈ సందర్భంగా మసీదును సుందరంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా బొహ్రా మతస్థులకు సంబంధించిన విషయాలను చర్చిస్తారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.

9397870137 ikm.krishnamurty@gmail.com

డ్రైనేజీలు నిర్మించాలి

మిథిలాపురి కాలనీ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా సరైన మురుగు నీటి వ్యవస్థ లేకపోవడం దారుణం. రోడ్లపైకి మురుగు రావడంతోపాటు, ఇళ్ల సమీపంలో నీరు నిల్వ ఉంటోంది. ఈ కారణంగా దోమల వ్యాప్తి విపరీతంగా పెరిగింది. తద్వారా కాలనీ వాసులు తరచూ జ్వరాలబారిన పడుతున్నారు. జీవీఎంసీ కుళాయిల నీటి సరఫరాలో వేళలు పాటించడం లేదు. జీవీఎంసీ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

-సుబ్బారావు, మిథిలాపురి కాలనీ

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

లాజిస్టిక్స్ రంగంలో యువతకు అవకాశాలు

జీఎస్‌ఐబీ కార్యక్రమంలో మార్స్క్ గ్లోబల్ హెడ్



కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సంజయ్ తివారీ

సాగర్‌నగర్: ప్రపంచ ఆర్థిక రంగంలో వస్తున్న మార్పులు, భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కొత్త పరిణామాల కారణంగా లాజిస్టిక్స్ సప్లైచైన్‌మేనేజ్‌మెంట్ రంగంలో యువతకు అవకాశాలు పెరుగుతున్నాయని ప్రముఖ సంస్థ మార్స్క్‌గ్లోబల్ షిప్పింగ్ లైన్ గ్లోబల్ హెడ్ సంజయ్ తివారీ పేర్కొన్నారు.గీతం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గురువారం ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. అంతర్జాతీయ వాణిజ్యంలో లాజిస్టిక్స్ అత్యంత కీలకంగా మారిందని, అయితే నిపుణుల కొరత అధికంగా ఉందన్నారు.గీతం వంటి అతి తక్కువ విశ్వవిద్యాలయాలలో మాత్రమే లాజిస్టిక్స్ సప్లైచైన్‌మేనేజ్‌మెంట్ విద్యాబోధన జరుగుతోందని తెలిపారు. నౌకా వాణిజ్యంలో కంటైనర్ కార్గో రంగాలలో లాజిస్టిక్స్ నిపుణులకు గల ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. జీఎస్ఐబీ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.కె.నారాయణన్, సీఈవో కార్యక్రమాల చైర్‌పర్సన్ డాక్టర్ రాధా రఘురామపాత్రుడు తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు

తగరపువలస: మెయిన్ రోడ్డులో రెండు వారాలుగా వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో ఇటీవల వార్త ప్రచురించడంతో అధికారులు స్పందించి దీపాలకు మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకు వచ్చారు.

గ్రామీణ వైద్యుల హర్షం

కొమ్మాది:రాష్ట్రంలోని ఆర్ఎంపీ వైద్యులకు చట్టపరమైన హక్కులు కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల మధురవాడ గ్రామీణ ఆర్ఎంపీ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. పాదయాత్రలో చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. నలభై ఏళ్లగా దీని కోసం పోరాడుతున్నామని, ఈ సమస్యను పరిష్కరించడం ద్వారా రాష్ట్రంలోని 65వేల మంది ఆర్ఎంపీలకు మేలు చేసినవారయ్యారని సీఎం చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులు బగాది జగదీశ్వరరావు, సనపల కాంతారావు, డీఎన్‌రావు, ఎం.చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేసే యువత అవసరం

గీతంలో ఐ ఫోకస్ నిపుణుల సూచన

సాగర్‌నగర్: భారతదేశంలో ఉన్న యువత మేధోశక్తి దేశాన్ని ముందుకు నడిపే విధంగా ఉండాలని ముఖ్యంగా ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో విలువలతో కూడిన నాయకత్వ లక్షణాలు గల యువత అవసరం ఉందని ప్రముఖ సామాజిక సేవా సంస్థ ఐ ఫోకస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన జి.విష్ణువర్ధన్ పేర్కొన్నారు.అన్ని రంగాలలో అవకాశాలు విస్తృతంగా ఉన్నప్పటికీ సరైన మార్గదర్శకం లేక యువత అవకాశాలను కోల్పోతున్నారని తెలిపారు.పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలవాలంటే ప్రతి విద్యార్థి ఆత్మవిమర్శతో ఎదగాలని సూచించారు. బిజినెస్ మేనేజ్‌మెంట్ నిపుణుడు జి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణంలో విద్యార్థులు అనవసర అంశాలను, మేధస్సును తప్పుదోవ పట్టించే ఆకర్షణలను వదిలి వాస్తవానికి దగ్గరగా ఆలోచన మొదలు పెట్టాలన్నారు. యువత వ్యక్తిత్వం తమ చుట్టూ ఉన్నవారిని సహితం ప్రభావితం చేసే విధంగా ఉండాలి తప్ప సమాజం తిరస్కరించే విధంగా ఉండకూడదన్నారు.ఐఫోకస్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో గీతం విశ్వవిద్యాలయం ప్రొవైస్-చాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, విజయనిర్మాణ్ కంపెనీ సీఎండీ డాక్టర్ ఎస్.విజయ్‌కుమార్, సెంటర్ ఫర్ గాంధియన్‌స్టడీస్ ఇన్‌చార్జి డైరెక్టర్ డాక్టర్ బి.నళిని తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు పంపిణీ

భీమునిపట్నం: ఎస్‌వోఎస్ చిల్డ్రన్ విలేజ్ అనుబంధంగా నిర్వహిస్తున్న కుటుంబ బలోపేత పథకంలో భాగంగా లబ్ధిదారులకు గురువారం జామ, బొప్పాయి మొక్కలు పంపిణీ చేశారు.తోటవీధి తుఫాన్ షెల్టరులో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు,ఎఫ్ఎస్‌పీ కో-ఆర్డినేటర్ దుర్గరాజ్, యూసీడీ సీవో రమణ పాల్గొన్నారు.

అవంతి ఇంజనీరింగ్ విద్యార్థుల శ్రమదానం



తగరపువలస సంత రోడ్డును శుభ్రపరుస్తున్న విద్యార్థులు

తగరపువలస: స్థానిక కూడలి, సంత రోడ్డులో అవంతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు గురువారం శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. జాతీయ సేవా పథకంలో భాగంగా వీరు ఈ పనులు చేపట్టారు. రోడ్డును శుభ్రపరిచిన అనంతరం చెత్తను బుట్టల్లోకి ఎత్తి తరలించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎ.చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సురేష్, డైరెక్టర్ రాఘవరావు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ



మట్టివినాయక ప్రతిమను ఎంపీపీ కృష్ణవేణికి అందిస్తున్న భాస్కరరావు

భీమునిపట్నం: మన సంస్కృతి, సంప్రదాయాలు మానవాళి మనుగడకు ఎంతో దోహదపడతాయని భీమిలి మండల పరిషత్ అధ్యక్షురాలు యరబాల కృష్ణవేణి అభిప్రాయపడ్డారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మట్టి వినాయక ప్రతిమల తయారీ, ఉచిత పంపిణీని గురువారం ఆమె ప్రారంభించారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు జేఈ ఎన్.వి.భాస్కరరావు మాట్లాడుతూ చిప్పాడ దివీస్ కంపెనీ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుల తయారీ, గన్నీ బ్యాగ్‌లను ప్రజలకు పంపిణీ చేయడం తనకెంతో ఆనందాన్నిచ్చిందన్నారు. ఎంపీడీవో హరిప్రసాదరావు, చిప్పాడ దివీస్ కంపెనీ డీజీఎం వైఎస్ కోటేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు ఎస్.అప్పారావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మట్టి గణపతి ప్రతిమలు పంపిణీచేసిన విద్యాసంస్థలు భీమిలి ది సన్ స్కూల్ విద్యార్థులు సుమారు వెయ్యి మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి భీమిలి, తగరపువలస ప్రాంతాల్లో పంపిణీ చేశారు. భీమిలి మండలం కె.నగరపాలెం సంపత్ విద్యా నికేతన్ స్కూల్ విద్యార్థులు సుమారు వెయ్యి మట్టి ప్రతిమలను కాపులుప్పాడ, చేపలుప్పాడ, కె.నగరపాలెం, పరిసర గ్రామప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ది సన్‌స్కూల్ కరస్పాండెంట్ కె.శ్రీనివాసరావు, సంపత్ విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తగరపువలస: మట్టి వినాయక ప్రతిమలను టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొప్పల రమేష్ గురువారం పంపిణీ చేశారు. పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కొప్పల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు మద్దిల దేముళ్లు, చిలకా నర్సింగరావు, రవ్వ వెంకటరావు, తమ్మిన సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రూప కుటుంబాన్ని ఆదుకోవాలి



తగరపువలస: నగరపాలెంలో ప్రేమోన్మాది కిరోసిన్ పోసి తగులబెట్టిన రూప కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం అందివ్వాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం తగరపువలసలో మహిళలు ధర్నా చేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాతంత్ర మహిళా సంస్థ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ద్రాక్షాయణి, నాగరాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బి.లక్ష్మి, సీఐటీయూ నాయకుడు ఎస్.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటి కాలువల్లో పూడికతీత పనులు

తగరపువలస: సంగివలస, వలందపేట, తగరపువలస, చిట్టివలస గ్రామాల్లోని మురుగునీటి కాలువల్లో పూడికతీత పనులు గురువారం నుంచి చేపట్టారు. ఆ కాలువల్లో చెత్తాచెదారం పెద్ద ఎత్తున పేరుకుపోవడంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. దుర్గంధం, దోమల వ్యాప్తితో పరిసర ప్రాంత నివాసులు ఇబ్బందులు పడేవారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ పనులు చేపట్టారు.

'సేవలు సద్వినియోగం చేసుకోవాలి'

పద్మనాభం: సత్యసాయి సేవాట్రస్టు ద్వారా అందిస్తున్న సేవలను పద్మనాభం మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆసంస్థ అధ్యక్షుడు డాక్టర్ ఎ.శ్రీరామ్మూర్తి కోరారు. స్థానిక ఆర్.అప్పారావు క్లినిక్‌లో తమ సంస్థ ద్వారా ఉచిత ఆపరేషన్ చేయించుకున్న పి.పాపారావు అనే వ్యక్తికి గురువారం పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈమండలంలోని పేదవారికి ఉచిత విద్య, వైద్యసేవలను సంస్థ ద్వారా అందిస్తున్నామన్నారు. పాపారావు అనే వ్యక్తికి రూ.30వేల విలువైన శస్త్రచికిత్సను ఉచితంగా చేశామన్నారు. ఈ మండలంలోని విద్యార్థులతో పాటు విజయనగరంలోని సుమారు 33మంది ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు ఇంటర్ విద్య అందిస్తున్నామన్నారు. జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు బి.శ్రీను, హేబిటేషన్ కమిటీ చైర్మన్ సన్యాసిరావు పాల్గొన్నారు.

అనంతధార పరిరక్షణకు శాశ్వత చర్యలు: ఈవో

సింహాచలం: సింహాద్రినాథుడి నైవేద్యాల తయారీకి వినియోగించే నీటిని అందించే అనంతధార ప్రవాహాన్ని పరిరక్షించేందుకు పక్కా ప్రణాళికతో శాశ్వత చర్యలు తీసుకుంటున్నట్టు సింహాచల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ తెలిపారు.

తగ్గుతున్న అనంతధార నీటి ఉధృతి అన్న శీర్షికన గురువారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆయన అనంతధార నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటు, తూర్పుమాడ వీధుల నిర్మాణం సందర్భంగా నీటి ప్రవాహానికి కొంత మేరకు ఇబ్బంది కలిగిందని, అదే విధంగా పురాతనమైన కాలువ కావడంతో వచ్చిన తాత్కాలిక ఇబ్బందులను తొలగించేందుకు ప్రస్తుతం వస్తున్న నీటి మార్గానికి మరమ్మతులు చేయడం లేదా కొత్త రాతి కాలువను ఏర్పాటు చేసే అంశంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: జయ జానకీ నాయక

నష్టపరిహారం ప్రకటించకపోతే సహకరించం

అధికారులకు తేల్చిచెప్పిన భూ నిర్వాసితులు

ఆనందపురం: నేషనల్ హైవే-16 విస్తరణలో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు ఎంత నష్ట పరిహారం అందిస్తారో ప్రకటించకపోతే సహకరించేది లేదని మండలంలోని గండిగుండం గ్రామస్థులు తేల్చి చెప్పారు. స్థానిక మండలాభివృద్ధి కార్యాలయ ఆవరణలో నేషనల్ హైవే విస్తరణలో భూములు కోల్పోతున్న రైతుల రికార్డుల నిర్ధారణ కార్యక్రమాన్ని అధికారులు గురువారం చేపట్టారు.ఈ సందర్భంగా గండిగుండం సర్పంచ్ గండ్రెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాయకులు గండ్రెడ్డి స్వామినాయుడు, మదపాడ సత్తిబాబు, గ్రామస్థులు అధికారుల వద్దకు వచ్చి రోడ్డు విస్తరణలో భూములు, ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ఎంత మేరకు


అధికారులను నిలదీస్తున్న దృశ్యం

నష్టపరిహారం అందిస్తారో తెలపాలన్నారు.చాలా చోట్ల మార్కెట్ విలువకు అదనంగా చెల్లింపులు జరుగుతున్నాయని అదే విధంగా ఇక్కడ కూడా ఎంత ఇస్తున్నారన్నది ప్రకటించాలని లేకుంటే అధికారులకు సహకరించేదిలేదని చెప్పారు. అలాగే ఇళ్లు కోల్పోతున్న బాధితులకు స్థలాలు కేటాయించాలని కోరారు. పరిశీలనాధికారులు, నేషనల్ అథారిటీ డీటీలు నగేష్, శ్రీనివాస్, సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం సర్వే అనంతరం రికార్డులు పరిశీలిస్తున్నామన్నారు.

నష్ట పరిహారం అందజేతను నేషనల్ హైవే అథారిటీ చూసుకుంటుందని చెప్పారు. అనంతరం గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. అధికారులు గండిగుండం, శొంఠ్యాం, గుడిలోవ గ్రామాలకు చెందిన రైతుల రికార్డులు పరిశీలన చేపట్టారు.అలాగే శుక్రవారం కూడా మిగిలిన గ్రామాలు పరిశీలన చేస్తున్నామని రైతులు సహకరించాలని కోరారు.

'ఉన్నత భావాలు పెంపొందించుకోవాలి'


సమావేశంలో మాట్లాడుతున్న స్వామీజీ

ఆనందపురం: ప్రతి ఒక్కరూ ఉన్నత భావాలను పెంపొందించుకుని ఆనందజీవితానికి అలవాటుపడాలని రామకృష్ణ మిషన్ స్మామీజీ గుణేషానంద సూచించారు. మండలం గంభీరం సమీపంలో ఉన్న పైడా ఇంజనీరింగ్ కళాశాలలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. నేడు యువత అన్ని రంగాలలో రాణించినట్లయితే దేశాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. సీఐ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు వాహనచోదకులు తప్పక పాటించాలని, ఉల్లంఘించిన వారికి శిక్షలు తప్పవన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్‌ఐ సోమేశ్వరరావు, పైడా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ సరాబందీ తదితరులు పాల్గొన్నారు.

మద్యం దుకాణం సీజ్

పద్మనాభం: మండలంలోని రేవిడి గ్రామంలో మద్యంలో నీరు పోసి విక్రయిస్తున్న ఎస్‌బీఎస్ బ్రాందీషాపును సీజ్ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు గురువారం తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఈగ్రామంలోని ఎస్‌బీఎస్ బ్రాందీషాపు నిర్వాహకులు బ్రాందీసీసాల మూతను విప్పి అందులో నీటిని కలుపుతున్న విషయం వారి దృష్టికి వెళ్లడంతో ప్రత్యేక బృందం ఈనెల 22న దాడి చేసి బ్రాందీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పరీక్షలకు పంపగా 170 సీసాలలో నీరు కలిపినట్లు రుజువు కావడంతో గాజువాక ఎక్సైజ్ సూపరింటెండెంట్ డీఎస్ఆర్ మూర్తి ఆదేశాల మేరకు షాపును 23వ తేదీ రాత్రి సీజ్ చేశామని వారు పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

పద్మనాభం: ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదర రావు చెప్పారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఉద్యానశాఖ ద్వారా పలువురు రైతులకు గురువారం మామిడి మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా తునివలస, పెంట, పాండ్రంగి గ్రామాలకు చెందిన రైతులకు 308మామిడి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, తెలుగుమహిళ రూరల్ జిల్లా అధ్యక్షురాలు కె.లీలావతి, వెలుగు ఏపీఎం సాయిరమేష్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

పద్మనాభం: మండలంలోని పొట్నూరు ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను స్థానిక నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఇక్కడ పాఠశాలలో పనిచేసిన ఎస్.రాజేశ్వరరావు, కె.విజయలక్ష్మి, పి.వెంకటరావు, ఎం.సూరిబాబు బదిలీపై వేరే పాఠశాలలకు వెళ్లారు. ఈనేపథ్యంలో తమ విద్యార్థులకు మంచి సేవలు అందించిన ఉపాధ్యాయులకు టీడీపీ జిల్లా కార్యదర్శి ఎం.నందీశ్వరరావు ఘనంగా సన్మానం చేశారు.

వృద్ధుల ఆశ్రమానికి బియ్యం వితరణ

భీమునిపట్నం: మండలం నిడిగట్టు పంచాయతీ రామజోగి అగ్రహారంలో వున్న సద్గురు సేవాశ్రమానికి చిప్పాడ మాజీ సర్పంచ్ సరగడ రఘునాథరెడ్డి నాలుగు బస్తాల బియ్యం వితరణ చేశారు. భీమిలి ది కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షుడు కోట వెంకట హరినాథ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన అభిమానిగా ఈ వితరణ చేసినట్లు తెలిపారు. గురువారం వృద్ధాశ్రమ నిర్వాహకుడు కె.ఎ.రాజుకు బియ్యం బస్తాలు అందజేశారు.

బాలికల విద్య ద్వారానే సాధికారత సాధ్యం

పద్మనాభం: బాలికల విద్యద్వారానే సాధికారత సాధించగలుగుతారని మాన్సాస్ విద్యా సంస్థల ట్రస్టీ పూసపాటి అతిధి విజయలక్ష్మి గజపతి చెప్పారు. స్థానిక రెండో విజయరామరాజు జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న 30 మంది బాలికలకు గురువారం ఆమె సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. మాన్సాస్ సంస్థ బాలికల విద్యను ప్రోత్సహించడానికే సైకిళ్లను పంపిణీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో మహారాజ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కెవీఎల్‌పీ


సైకిళ్లు పంపిణీ చేస్తున్న మాన్సాస్ ట్రస్టీ అతిధి గజపతి

రాజు, కరస్పాండెంట్ డాక్టర్ డీఆర్‌కే రాజు, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.వెంకటాచారి, మాజీ ప్రిన్సిపాల్ పీఎల్‌పీ రాజు పాల్గొన్నారు.

'ప్రగతి పథంలో మధురవాడ వీసీబీ శాఖ'

మధురవాడ : రూ.54.8 కోట్ల డిపాజిట్లతో మధురవాడ ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంకు శాఖ ప్రతిపథంలో పయనిస్తోందని బ్యాంకు ఎమిరిటస్ ఛైర్మన్ మానం ఆంజనేయులు అన్నారు.మధురవాడ శాఖ సభ్యుల మహాసభ గురువారం మిథిలాపురి వుడాకాలనీలో జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథిగా వచ్చిన ఆంజనేయులు మాట్లాడుతూ తక్కువకాలంలో బ్రాంచిని ప్రగతిపథంలోనికి తీసుకెళ్లిన ఘనత ఖాతాదారులకే చెందుతుందన్నారు. బ్రాంచి పరిధిలో రూ.41.13 కోట్లు రుణాలు అందించామన్నారు.అలాగే 893 మంది సభ్యులు రూ.3.5 కోట్లు షేరు ధనంగా ఉంచారని ఆంజనేయులు వివరించారు. 2010లో ప్రారంభమైన బ్రాంచి ఏడున్నర ఏళ్లలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు.

ఖాతాదారుల నమ్మకంతోనే బ్యాంకు పురోభివృద్ధి సాధించిందన్నారు.ఈ మహాసభలో చెర్మన్ చలసాని రాఘవేంద్రరరావు, సీఈవో పి.వి.నరసింహమూర్తి,బ్రాంచి మేనేజర్ బి.త్రినాథరావు, కాకి భవానీ, తెన్నేటి పద్మావతి, వి.చంద్రవేఖర్, మరుపిళ్ల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రాధాన్యం

మధురవాడ, ఆగస్టు 24:
విశాఖ స్టీల్‌ప్లాంట్ సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆర్ఐఎన్ఎల్(స్టీల్‌ప్లాంట్) డైరెక్టర్ (పర్సనల్) కిషోర్‌చంద్రదాస్ పేర్కొన్నారు.మధురవాడ సమీపంలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీఎస్ఆర్ ప్రాజెక్టు కింద 220 బెంచీలను గురువారం అందించారు. అ నంతరం దాస్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉంటే విద్యార్థుల హాజరు శాతం అధికంగా ఉంటుందన్నారు.

స్టీల్‌ప్లాంట్ జీఎం (అడ్మినిస్ట్రేషన్)ఆర్‌కే మహాపాత్రా, డీజీఎం(సీఎస్ఆర్) జి.గాంధీతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజాబాబు, జయప్రద, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళానగర్‌లో రెవెన్యూ అధికారుల పరిశీలన

మధురవాడ, ఆగస్టు 24 :
జీవీఎంసీ 5వ వార్డు పరిధిలోని కళానగర్‌లో గురువారం విశాఖ గ్రామీణ మండలం రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు.

ఇక్కడ సర్వేనంబరు 61పీ లో 1983లో ఆర్.వి.రమణ, శివజ్యోతితో పాటు మరో నలుగురు కళాకారులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చారు.ఆ స్థలాలు ఇప్పుడు ఆక్రమణకు గురయ్యాయని బాధితులు విశాఖ గ్రామీణ మండలం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.దీనిపై రెవెన్యూ ఇనస్పెక్టర్ రాంబాయి, సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వో అప్పారావు తదితరులు క్షేత్రస్థాయిలో సర్వేచేశారు. వీటిపై తహసీల్దార్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

కాండూరి సత్రం పునర్నిర్మాణానికి సహకరించండి

•వ్యవస్థాపక ట్రస్టీ రామాచార్యుల విజ్ఞప్తి

సింహాచలం: సింహగిరిపై కాండూరి రామానుజ కూటమి(సత్రం) పునర్నిర్మాణానికి సహకరించాలని సింహాచల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్‌ను సత్రం వ్యవస్థాపక ట్రస్టీ రేజేటి శ్రీరామాచార్యులు కోరారు. దీనిలో భాగంగా గురువారం ఉదయం సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో అధికారులతో చర్చించారు. 1887లో సింహగిరిపై ఉత్తర మాడవీధిలో సుమారు 32సెంట్ల స్థలంలో కాండూరి రామానుజ కూటమిని తమ పూర్వీకులు స్థాపించారని, సుమారు నాలుగు దశాబ్దాల కిందట వరకు సత్రం నిర్వహణ జరిగిందన్నారు. ఇది శిథిలంకావడంతో దానిని వాడకుండే తమ పెద్దలు వదిలేశారన్నారు. అనంతర కాలంలో దేవస్థానం అధికారులు ఆ స్థలంలో తమకు అవసరమైన నిర్మాణాలను చేపట్టి అందుకు ప్రత్యామ్నాయంగా వేరొక చోట అదే విస్తీర్ణం గల సత్రాన్ని ఇవ్వడానికి అంగీకరించారన్నారు. గడచిన మూడేళ్లుగా కాండూరి సత్రానికి సరిపడా ప్రత్యామ్నాయ స్థలం కేటాయించాలంటూ పలుమార్లు దేవాదాయ శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా చేశామన్నారు. తాజాగా మరొకసారి గురువారం ఉదయం ఈవోను కలిసి విజ్ఞాప సమర్పించారు. ఈవో రామచంద్రమోహన్ మాట్లాడుతూ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించిన అనంతరం తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

కాకినాడలో ఎన్నికల ప్రచారం



కాకినాడ కార్పొరేషన్‌కు జరుగుతున్న ఎన్నికల ప్రచారానికి విశాఖ నేతలు తరలి వెళ్లారు. మంత్రి అయ్యన్నపాత్రుడు, అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి అక్కడ ప్రచారం చేస్తున్నారు. - ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

నేడు 96 అడుగుల వినాయక ప్రతిమ ప్రారంభం

అక్కిరెడ్డిపాలెం: శ్రీమహా గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో షీలానగర్‌లో భారీ వినాయక ప్రతిమను శుక్రవారం ప్రారంభించనున్నామని నిర్వాహకులు బచ్చల త్రిమూర్తులు తెలిపారు. భారీ వినాయక ప్రతిమ వేదిక వద్ద గురువారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోల్‌కతాకు చెందిన సుమారు 80 మంది శిల్పులు 25 రోజులు శ్రమించి 96 అడుగుల మట్టి వినాయక ప్రతిమ తయారు చేశారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం 3.16 గంటలకు మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులు తొలి పూజ చేసి ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. జాతీయ రహదారిని ఆనుకుని ఏర్పాటు చేసిన ఈ విగ్రహం వద్ద 21 రోజులపాటు నిత్యం ప్రత్యేక హోమాలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నామని చెప్పారు. జాతరను తలపించేలా 21 రోజుల పాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భక్తులకు ఉచితంగా స్వామివారి దర్శనం కల్పిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో నిర్వాహకులు పి. రాధాకృష్ణమూర్తి, కరణంరెడ్డి నర్సింగరావు, సర్వసిద్ధి అనంతలక్ష్మి. జి.సాధూరావు, జి.శ్రీనివాసు, త్రినాథ్, జోగారావు, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

వినాయక విగ్రహాల నిమజ్జనానికి ట్రాఫిక్ ఆంక్షలు

అక్కయ్యపాలెం, ఆగస్టు 24: వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం సందర్భంగా పోలీసులు ట్రాఫిక్‌పై ఆంక్షలు విధించారు. పోర్టు వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి పార్కు హోటల్ వరకు గల బీచ్‌లో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసేందుకు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఏరియా నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం తీసుకుని వచ్చే వాహనాలన్నీ బీచ్ రోడ్డు మీదుగా డాల్ఫిన్, జగదాంబ, సెవెన్‌హిల్స్ హాస్పిటల్, సిరిపురం, మూడో పట్టణ పోలీస్ స్టేషన్, పెదవాల్తేరు జంక్షన్ మీదుగా జాలరిపేట బీచ్ వద్దకు చేరుకుని విగ్రహాలు నిమజ్జనానికి నిర్ణయించిన ప్రదేశానికి తీసుకురావాలని పేర్కొన్నారు. వినాయక విగ్రహాల నిమజ్జనం తర్వాత వాహనాలన్నీ గిరిజన కార్పొరేషన్ జంక్షన్ మీదుగా తిరిగి వెళ్లాలి. రెండో పట్టణ పోలీస్ స్టేషన్ ఏరియా నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం తీసుకు వచ్చే వాహనాలన్నీ జగదాంబ, సెవెన్‌హిల్స్ హాస్పిటల్, సిరిపురం, మూడో పట్టణ పోలీస్ స్టేషన్, పెదవాల్తేరు జంక్షన్ మీదుగా పెదవాల్తేరు జాలరిపేట వద్దకు చేరుకుని విగ్రహాలు నిమజ్జనానికి నిర్ణయించిన ప్రదేశానికి తీసుకుని రావాలి. వినాయక విగ్రహాల నిమజ్జనం తరువాత వాహనాలన్నీ గిరిజన కార్పొరేషన్ జంక్షన్ మీదుగా తిరిగి వెళ్లాలి. మూడో పట్టణ పోలీస్ స్టేషన్ ఏరియా నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం తీసుకొని వచ్చే వాహనాలన్నీ సిరిపురం, మూడో పట్టణ పోలీస్ స్టేషన్, పెదవాల్తేర్ జంక్షన్ మీదుగా పెదవాల్తేరు జాలారిపేట బీచ్ వద్దకు చేరుకొని విగ్రహాలు నిమజ్జనానికి నిర్ణయించిన ప్రదేశానికి తీసుకునిరావాలి. వినాయక విగ్రహాల నిమజ్జనం తర్వాత వాహనాలన్నీ గిరిజన కార్పొరేషన్ జంక్షన్ మీదుగా తిరిగి వెళ్లిపోవాలి. ఎంవీపీ డబల్ రోడ్డు, టాస్క్‌ఫోర్స్ పోలీస్‌స్టేషన్, వాసపువానిపాలెం, అప్పుఘర్ మీదుగా జోడుగుళ్లపాలెం బీచ్ వద్దకు చేరుకుని విగ్రహాలు నిమజ్జనానికి నిర్ణయించిన ప్రదేశానికి తీసుకుని రావాలి. నాల్గో పట్టణ పోలీస్ స్టేషన్ ఏరియా నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం తీసుకు వచ్చే వాహనాలన్నీ ఎంవీపీ డబల్ రోడ్డు, టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్, వాసపువాని పాలెం, అప్పుఘర్ మీదుగా జోడుగుళ్లపాలెం బీచ్ వద్దకు చేరుకుని విగ్రహాలు నిమజ్జనానికి నిర్ణయించిన ప్రదేశానికి తీసుకురావాలి. కంచరపాలెం పోలీస్ స్టేషన్ ఏరియా నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం తీసుకు వచ్చే వాహనాలన్నీ ఎంవీపీ డబల్ రోడ్డు, టాస్క్‌ఫోర్స్ పోలీస్ స్టేషన్, వాసపువానిపాలెం, అప్పుఘర్ మీదుగా జోడుగుళ్లపాలెం బీచ్ వద్దకు చేరుకుని విగ్రహాలు నిమజ్జనానికి నిర్ణయించిన ప్రదేశానికి తీసుకు రావాలి. గోపాలపట్నం, పెందుర్తి పోలీస్‌స్టేషన్ ఏరియాల నుంచి వినాయక విగ్రహాలను నిమజ్జనం నిమిత్తం తీసుకు వచ్చే వాహనాలన్నీ అడవివరం, హనుమంతువాక, విశాఖవ్యాలీ మీదుగా సాగర్‌నగర్ బీచ్ వద్దకు చేరుకుని విగ్రహాలు నిమజ్జనానికి నిర్ణయించిన ప్రదేశానికి తీసుకు రావాలని పేర్కొన్నారు.



రాములమ్మ (ఫైల్) పార్వతి (ఫైల్) దొగ్గ సన్నిబాబు (ఫైల్)

పిడుగులు పడి ముగ్గురి మృతి

మృతుల్లో తల్లీకూతురు

చీడికాడ/ దేవరాపల్లి, ఆగస్టు 24: విశాఖపట్నం జిల్లా మాడుగుల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గురువారం సాయంత్రం పిడుగులు పడడంతో ముగ్గురు మృతిచెందారు. వీరిలో తల్లీకుమార్తె వున్నారు. చీడికాడ మండలం వరహాపురం గ్రామానికి చెందిన మిస్కా పార్వతి (22), ఆమె తల్లి పాలబోయిన రాములమ్మ (45), మిస్కా లక్ష్మి, పాలబోయిన మాధురి...వరి నాట్లు వేసేందుకు పొలం వెళ్లారు. సాయంత్రం 5.30 గంటల ప్రాంతంలో వర్షంతోపాటు పిడుగులు పడ్డాయి. కొంచెం దూరంగా వున్న పశువులపాక వద్దకు వెళుతుండగా వీరిపై పిడుగుపడింది. దీంతో పార్వతి (22) అక్కడికక్కడే మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన రాములమ్మ (45)ను చికిత్స నిమిత్తం 108 వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా చనిపోయింది. గాయపడిన మాధురిని అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. మిస్కా లక్ష్మికి స్థానికంగా చికిత్స అందించడంతో కోలుకుంది. మృతురాలు పార్వతికి పది నెలల కుమార్తె వుంది.

పిడుగుపాటుకు తల్లీకూతురు మృతిచెంద డంతో వరహాపురంలో విషాదఛాయలు అలముకున్నాయి. అలాగే దేవరాపల్లి మండలం రైవాడ పంచాయతీ శివారు శ్రీరాంపురంలో గేదెలు కాస్తున్న దొగ్గ సన్నిబాబు (55) పిడుగుపాటుకు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సమయంలో సన్నిబాబు భార్య దేముడమ్మ, కుమారుడు ఎరుకునాయుడు, మరికొంతమంది కూలీలు పొలంలో వరినాట్లు వేస్తుండగా వారికి సమీపంలోనే ఈ ఘటన జరిగింది. కాగా దేవరాపల్లిలో కృష్ణుడు కోవెలకు ఎదురుగా వున్న చీపురుపల్లి తాతయ్యమ్మ ఇంటిపై పిడుగు పడింది. దీంతో ఇంటిలో వున్న ఆమె కుమార్తె సరోజని, కుమారుడు భానుప్రసాద్ భయంతో బయటకు పరుగులు తీశారు. ప్రాణాపాయం నుంచి బయటపడగా, గృహోపకరణాలు కాలిపోయాయి.

విద్యార్థి ఆరోగ్యస్థితి పూర్తిగా తెలియాలి

మంత్రి గంటా శ్రీనివాసరావు

ఎంవీపీకాలనీ: హెల్త్‌కార్డ్ ద్వారా విద్యార్థి ఆరోగ్యస్థితి పూర్తిగా తెలియాలని, ఆడపిల్లలకు ఆరోగ్యవిషయాలపై అవగాహన పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన తన నివాసంలో జిల్లా విద్యాశాఖాధికారి, డీఎంహెచ్‌వో, ఎస్ఎస్ఏ పీవో, డాక్టర్ సుధలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల సహకారంతో బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.

భీమిలి నియోజకవర్గంలోని 80 వేల మంది విద్యార్థులకు మొదటి దశలో పైలట్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేసి దాని ఫలితాలననుసరించి రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలని సూచించారు.

● మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన లోకేష్



స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను మంత్రి నారా లోకేష్ గురువారం పంపిణీ చేశారు. అంతకు ముందు నగరానికి వచ్చిన మంత్రి నారా లోకేష్‌ను స్వాతి ప్రమోటర్స్ కృష్ణారెడ్డి, ఎండీ రమేష్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. లోకేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు స్వాతి ప్రమోటర్ అధినేత కృష్ణారెడ్డి మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. - సీతమ్మధార

ప్రైవేటు విద్యాసంస్థలపై దాడులను అరికట్టాలి

మహారాణిపేట : ప్రైవేటు విద్యాసంస్థలపై జరుగుతున్న దాడులను అరికట్టి రక్షణ కల్పించాలని ఏపీ అన్-ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసి యేషన్ అధ్యక్షుడు ఎ.కృష్ణారెడ్డి కోరారు. ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారంనగరంలో ప్రైవేటు విద్యాసంస్థల బంద్ పాటించారు. జిల్లా పరిషత్ వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు కక్ష సాధింపు ధోరణితోనే ప్రైవేటు విద్యాసంస్థల సంఘ నాయకులపై దాడి చేశారని ఆరోపించారు. ఈ దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగరంలోని పలు విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సంఘ నేతలు పాల్గొన్నారు.



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

అప్పన్న హుండీ ఆదాయం రూ.92.69 లక్షలు


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

సింహాచలం : వరాహ లక్ష్మీనృసింహ స్వామికి భక్తులు హుండీల్లో కానుకల రూపంలో సమర్పించిన ఆదాయం సుమారు రూ.92.69 లక్షలు సమకూరింది. అప్పన్న ఆలయ కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్ పర్యవేక్షణలో గురువారం ఉదయం హుండీల లెక్కింపు చేపట్టారు. భక్తులు సమర్పించిన మొక్కుబడుల ద్వారా రూ.92,69,475లు నగదు లభించగా, 124 గ్రాముల స్వర్ణం, 8.2 కిలోల రజత ఆభరణాలు, మరికొన్ని విదేశీ కరెన్సీ అప్పన్న ఖజానాకు జమయ్యాయి.

అక్షర మణిహారం





పదేళ్ల బాలికను ఏడు పదుల వయసున్న వృద్ధునికిచ్చి పెళ్లి చేయడం అప్పుడు తప్పుకాదు. ఆడపిల్ల ఉంటే ఆదాయ మార్గంగా భావించే ఆ రోజుల్లో బిడ్డ భవిష్యత్తు కంటే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనుకునే చాందసవాదుల కాలమది. ఊహతెలిసే సరికే భర్త కాలం చేస్తే జీవితాంతం వైధవ్యమనే నరక కూపంలో మగ్గిపోవాలని తెలిసినా, కూతురి జీవితం బుగ్గిపాలవుతుందని అర్థమైనా కళ్లు, చెవులు మూసుకుని 'సంప్రదాయం' ముసుగులో చాందసవాదులు పాటించే అరాచకత్వాన్ని 'అక్షరాయుధం'తో పటాపంచలు చేసిన 'కలం'యోధుడు గురజాడ అప్పారావు. ఆయన విరచిత 'కన్యాశుల్కం' సాహితీ అమ్ములపొదిలో అద్భుత ఆయుధం. బాల్యవివాహమనే దుష్టసంప్రదాయంపై గురజాడ వింటినెక్కుపెట్టి విడిచిపెట్టిన 'కన్యాశుల్కం' బాణం ఇప్పటికీ జనసామాన్యాన్ని వెంటాడుతూ అప్రమత్తం చేస్తుండడం విశేషం.

- వాడిపోని నాటక సుమం... కన్యాశుల్కం
- సామాజిక రుగ్మతపై సాహితీకారుని ఆయుధం
- జనసామాన్యం మనసు చూరగొన్న రచన
- 125 ఏళ్లు దాటినా వన్నెతగ్గని వైనం
- నేటికీ ఎక్కడో ఒకచోట తారసపడే పాత్రలు
- రేపటి నుంచి ఉత్సవాలు

విశాఖపట్నం, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : సాహిత్యం అంటే చందస్సు...కఠిన పదబంధనంతో మేధావి వర్గానికి మాత్రమే అర్థమయ్యే గ్రాంధికం అని భావించే రోజుల్లో సంప్రదాయ సంకెళ్లను తెంచి, చాందసవాద పోకడలను ఎదిరించి వ్యావహారిక భాషలో రచనల ద్వారా సాహితీలోకాన్ని ఆకర్షించిన వ్యక్తి గురజాడ అప్పారావు. తన రచనల ద్వారా సమాజంలోని పోకడలను ఆవిష్కరించిన ఘనాపాటి. ఆయన సృష్టించిన సాహితీ సుమాలు నేటికీ చెక్కు చెదరలేదంటే లభించిన ప్రజాదరణకు కొలమానం లేదనే చెప్పాలి. ఏ కొద్దిమంది సాహితీ వేత్తలకో సాధ్యమయ్యే గొప్ప విషయం ఇది. గురజాడ చరిత్రలో నిలిచిపోయే యుగపురుషుడు. వందేళ్ల తర్వాత దేశ భవిష్యత్తును, కాలమాన పరిస్థితులను ఆనాడే కళ్లకు కట్టినట్లు అంచనా వేసిన సాహితీ మేధావి. మహిళ వంటింటికే పరిమితం కాదని, ఆమెలో దేశభవిష్యత్తును లిఖించగలిగే శక్తి ఉన్నదని నిరూపించిన వ్యక్తి. స్త్రీ పాత్ర ఔన్నత్యాన్ని పెంపొందించిన ఆయన మానవతా విలువలకు అంతే ప్రాధాన్యం ఇచ్చారు. చదువు, ఆస్తిహక్కు, భర్త నుంచి విడిపోయే హక్కు మహిళలకు ఉండాలని ఆనాడే సూచించిన స్త్రీ పక్షపాతి. జీవించింది ఐదు దశాబ్దాలే అయినా ఐదు తరాలకు దిశానిర్దేశం చేసే రచనలు సమాజానికి అందించిన గురజాడ విశాఖ జిల్లా యలమంచిలి సమీపంలోని సర్వసిద్ధి రాయవరంలో మేనమామ ఇంట్లో జన్మించారు. ఆయన రచనల్లో 'కన్యాశుల్కం' యావత్ సాహితీ ప్రపంచాన్ని, సమాజాన్ని కదిలించింది. ఆలోచింపజేసింది, లోతుల్ని తొంగిచూసేలా చేసింది. స్త్రీ విద్య ప్రాధాన్యం, సాంఘికంగా వారు ప్రధాన భూమిక వహిస్తారని ఆనాడే ఊహించి చెప్పగలిగారు. సంప్రదాయ కట్టుబాట్లకు తలొగ్గనవసరం లేదని, మహిళా సాధికారత వస్తుందని, మహిళలు తమ సమస్యలు తామే పరిష్కరించుకుంటారని చెప్పగలిగిన ధైర్యశాలి. గురజాడ తన కన్యాశుల్కాన్ని తొలి సారి 1892లో రాశారు. ఇందులో మధురవాణి పాత్రకు అంత ప్రాధాన్యం లేదు. కేవల వేశ్యగానే చిత్రీకరించారు. దీంతో 1902లో మలిముద్రణ సమయానికి దానిలో చాలా మార్పులు చేశారు. ఈమధ్య కాలంలో ఆయన ఎంతటి ప్రాపంచిక జ్ఞానాన్ని సాధించారనడానికి రెండింటినీ విశ్లేషిస్తే అవగతమవుతుంది. మధురవాణి పాత్రను వేశ్యగానే కాకుండా విద్యాంసురాలిగా నాయకురాలిగా తీర్చిదిద్దారు. నేటి సమాజాన్ని, సమాజంలోని అవలక్షణాలని ఆవిష్కరించారు. అప్పట్లో కేవలం గ్రాంధికంలోనే చదవాల్సి వచ్చేది. అందుకే సామాన్యులు ఎక్కువగా చదువుకు దూరమయ్యేవారు. ఆ పరిస్థితిని మార్చి వ్యవహారిక భాషను తీసుకువచ్చేందుకు ఆయన ఉద్యమించారు. మద్రాస్ ప్రెసిడెన్సీకి తన అసమ్మతి పత్రం ద్వారా విద్యా రంగంలో చేయాల్సిన సంస్కరణలు సూచించారు.

మేకర్ ఆఫ్ మోడర్న్ వరల్డ్



వాడుక భాషను తీసుకొచ్చిన ఘనత ఆయనది. ప్రత్యేకంగా నాటకంలో విజయనగరం మాండలికాన్ని చూడొచ్చు. కన్యాశుల్కం అని పేరు పెట్టినా ఎన్నో అంశాల సమాహారం ఆ నాటకం. కులాన్ని ఏకిపారేశారు. అతని విజన్, సృజనాత్మకత, సామాజిక ధృక్పథం అనిర్వచనీయం. ఆయన ఆనాడు వేసిన జోకులు నేటికీ మనం వేయలేం. అతను మేకర్ ఆఫ్ మోడర్న్ వరల్డ్. - చందు సుబ్బారావు, రచయిత

జాతీయ చైతన్యానికి మూలం



గురజాడ జాతీయ చైతన్యానికి మూలం. ఆధునికతకు అద్దం పట్టిన ఆయన రచనలు సమాజానికి చైతన్య వారధులుగా నిలుస్తాయి. అన్ని వర్గాలకు అవసరమైన ఆలోచనలు 125 ఏళ్ల ముందే ఆయన అందించారు. తెలుగు జాతిని స్మరించుకునేలా చేశారు. వర్తమాన సాంకేతిక సంఘంలో గురజాడ ముందుచూపు ఇవాల్టి తరానికి ఆదర్శం. ఆయన చూపిన బాట శిరోధార్యం. కన్యాశుల్కాన్ని నేటికీ ఆదరిస్తున్నారంటే.. సమాజాన్ని ఎంత ప్రభావితం చేస్తున్నదో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. - **రామతీర్థ**, రచయిత



ప్రాచీనత నుంచి ఆధునిక దశకు



ఒక నాటకం శతాబ్దం తర్వాత కూడా సమాజంపై ప్రభావం చూపగలుగుతోందంటే అందులోని సాహిత్య గొప్పతనాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రాచీనత నుంచి ఆధునికతవైపు అడుగులు వేసేందుకు ఒక పెద్ద మలుపునిచ్చిన నాటకం అది. మధురవాణి పాత్ర గురజాడదే అంటారు. ఆ పాత్ర సమాజాన్ని ప్రశ్నిస్తుంది. అందులో సార్వజనీయమైన సత్యాలు వున్నాయి.

- **కె.ఎన్.మల్లీశ్వరి**, రచయిత్రి

స్త్రీల కన్నీటి గాథలు తెలుసు

కన్యాశుల్కంలో స్త్రీ కన్నీటి గాథలను.. ఆయన స్త్రీ కాకపోయినా చూపిన వైనం అద్భుతం. సాహిత్యాన్ని వారధిగా చేసుకుని సమాజంలోని లోటుపాట్లు నిర్మూలించేందుకు కృషి చేశారు. పునర్వివాహం, విడాకుల హక్కు, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడమే ఆడవారి కన్నీటికి కారణమని ఎలుగెత్తారు. ఆధునిక మహిళలు దేశ చరిత్రను సృష్టిస్తారని ఆనాడే చెప్పారు. మధురవాణి పాత్ర ఆయనకున్న ప్రపంచ జ్ఞానాన్ని తెలియజేస్తుంది. - **కృష్ణాబాయి**, రచయిత్రి

ఆ పాత్రలు ఎప్పటికీ సజీవం



కన్యాశుల్కం కాలప్రాసస్త్యాన్ని తట్టుకుని 125 ఏళ్ల పాటు ప్రదర్శింపబడుతోంది. నాటకాన్ని రచించిన తీరు, అందులోని పాత్రలు కళ్లముందు కదలాడుతాయి. ఆయన భావాలు సమాజంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా కనపడుతూనే వుంటాయి. ఆయన నాటకంలో పలికించిన ఎన్నో మాటలు వినపడుతూనే వుంటాయి. ఈ నాటకం తెలుగు వారి సంస్కృతిలో భాగం. నరనరాల్లో జీర్ణించుకున్న అంశం. అవి తెలుగు వారి జీన్స్‌లో కలిశాయేమో..? - **ఎల్.ఆర్.స్వామి**, రచయిత

జాతీయ ఉత్సవాలు

'కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమయింది. గురజాడ స్మారక మందిరంలో 125 ఏళ్ల గౌరవ రజత ఫలక ప్రతిష్టాపన చేపడుతున్నారు. ఈ గౌరవ దక్కిన ఏకైక వ్యక్తిగా గురజాడ. మూడు రోజులు విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో నిర్వహిస్తున్న ఈ వేడుకలకు సాహితీ లోకంతో పాటు మంత్రులు తరలివస్తున్నారు. 26న ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ప్లాటినమ్ జూబ్లీ హాలులో వేడుకలు ప్రారంభం కానున్నాయి. కన్యాశుల్కం సంక్షిప్త సంగ్రహ నాటక ప్రదర్శన ఉంటుంది. అర్థం మారకుండా సంగ్రహ కథనం ప్రదర్శిస్తారు. 20 మంది కళాకారులు పాల్గొంటారు. ఆఖరి రోజైన సోమవారం విజయనగరం గురజాడ స్మారక మందిరంలో కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయోత్సవాల గౌరవ రజత ఫలక ప్రతిష్టాపన, సావనీర్ ఆవిష్కరణ వుంటాయి. ప్రభుత్వ భాషా, సాంస్కృతిక శాఖ సహకారంతో నిర్వహిస్తున్న ఈ వేడుకలో తొలిరోజు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా 'ఆంధ్రజ్యోతి' సంపాదకుడు కె.శ్రీనివాస్ హాజరుకానున్నారు. రెండవ రోజు సాయంత్రం మొజాయిక్ సాహిత్య సంస్థ సమర్పణలో విజయనగరం కళాకారులు ఏయూ అసెంబ్లీ హాలులో నాటకాన్ని ప్రదర్శిస్తారు. సుమారు ఎనిమిదిన్న గంటల నిడివివున్న ఈ నాటకాన్ని నాలుగు గంటలకు కుదించి ప్రదర్శించనున్నారు. ఉచిత ప్రదర్శన కావడంతో భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రేక్షకులకు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. విజయనగరంలో నిర్వహించే కార్యక్రమాలకు అతిథులుగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరు కానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా 'జెండాపై గురజాడ' కన్యాశుల్క జానపదం వంగపండు ప్రసాదరావు బృందంతో నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా విశాఖలో గురజాడ అధ్యయన కేంద్రం ఏర్పాటు చేసే దిశగా తీర్మానం చేయనున్నారు.





విష్ణు అంశ సంభూతుడు విఘ్నేశ్వరుడు. పురాణాల ప్రకారం కూడా త్రిమూర్త్యాత్మక స్వరూపుడు గణపతి. 'శుక్లాంభరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం, ప్రసన్నవదనంధ్యాయేత్ సర్వవిఘ్నోపశాంతయే' అన్న శ్లోకం ప్రకారం నాలుగు భుజాలు కలిగిన విష్ణువుగా గణపతిని ఆరాధిస్తారు. 'జ్యేష్టరాజ్యం బ్రాహ్మణాం' అని గణపతిని రుగ్వేదంలో స్తుతించారు. దీని ప్రకారం సకల దేవతలలో గణపతి ప్రథముడు. తొలిపూజకు అర్హుడు. మంత్రాలకు మూలం బీజాక్షరాలు. అటువంటి బీజాక్షరాలకు కూడా అధిపతి గణపతి. ప్రణవం (ఓంకారం) అన్ని చందస్సుల్లో మొదటిది. 'ప్రణవశ్చంద్రస్వామి' అని గణపతిని స్తుతిస్తారు. అందుకే వినాయకుడిని ఆదిదేవుడని అంటారు.

ఆదిదేవుని స్మరణకు వేళాయె

- వాడవాడలా ముస్తాబైన మండపాలు
- విధాత నుంచి సామాన్యుల వరకు విఘ్నేశ్వరుడు అందరి వాడు
- ప్రణవానికి ఆకృతి గణపతి
- శివశక్త్యాకృతే వినాయకుడంటారు
- కొలిచినంతనే కోరిన కోర్కెలు తీర్చేనాథుడు
- ఏ కార్యక్రమమైనా తొలి పూజ అతనికే
- పత్రాలతో పూజలో దాగివున్న ఆరోగ్య రహస్యం

నేడు వినాయక చవితి

గం గణపతయే నమః

గరికతో పూజిస్తే మేలు

వినాయకుడిని గరికతో పూజిస్తే వేల యజ్ఞాలు, వ్రతాలు, దానాలు, తీర్థయాత్రలు చేసిన పుణ్యఫలం లభిస్తుంది. లోకకంఠకుడిగా మారిన అనిలాసురుడనే రాక్షసుడిని సంహరించేందుకు వినాయకుడు బాలగణపతి రూపం ఎత్తి అతని మింగేస్తాడు. అతన్ని మింగడం వల్ల ఒళ్లంతా మంట పుడుతుంది. ఎన్ని ఉపశమన చర్యలు చేపట్టినా ప్రయోజనం లేకపోతే చివరికి 88 వేల మంది మునులు ఒక్కొక్కరు 21 పచ్చటి గరిక పూసలు వినాయకుని శిరస్సుపై ఉంచడంతో అతని దేహం చల్లారిందట. అందుకే తనకు గరికపూసలు సమర్పించే వారికి ఎంతో పుణ్యం లభిస్తుంది విఘ్నేశ్వరుడు అన్నాడంటారు.



సింహాచలం : భారత దేశంలో అన్ని ప్రాంతాల వారు అన్ని సంప్రదాయాల్లో పూజించే ఏకైక దైవం విఘ్నేశ్వరుడు. శైవం, వైష్ణవం, శాక్తేయం, జైనం, బౌద్ధ మతస్తులందరూ వినాయకునికి పూజలు చేస్తారు. అలాగే, చైనా, నేపాల్, జపాన్, టిబెట్, ఇండోనేషియా వంటి విదేశాల్లోనూ వినాయక ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం విశేషం.

ఏ కార్యక్రమానికైనా ఆదిదేవుడు వినాయకుడే.

'గణానామ్ త్వా గణపతిమ్ హవామహే,
కవీం కవనాముపమశ్రమస్తవం,
జ్యేష్ట రాజ్యం బ్రాహ్మణాం బ్రహ్మణస్పత
అనఃశుణ్వన్నూతిభిః సీతసాధనం'

...అని రుగ్వేదంలో చెప్పినట్లు తొలుత గణనాథుని అర్చించిన తర్వాత ఏ కార్యక్రమమైనా చేపడతారు. సృష్టికర్త విధాత నుంచి సామాన్య మానవుల వరకు అంతా తొలుత కొలవాల్సింది ఆయన్నే. కొలిచినంతనే సకల విఘ్నాలు హరించే విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడే. హిందువులు జరుపుకొనే పండుగల్లో విశిష్టమైనది వినాయక చవితి. ఏటా బాద్రపద మాసం శుక్లపక్ష చతుర్థి (చవితి) నాడు చిన్నాపెద్దా వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ. శుక్రవారం నుంచి వాడవాడలా గణపతి వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకునేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. కొలిచినంతనే సకల విఘ్నాలు హరించే విఘ్నాధిపతి విఘ్నేశ్వరుడే.

'ఏకదంతాయ విద్మహే వక్రతుండాయ
ధీమహీ తన్నోదంతి ప్రచోదయాత్
వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ
నిర్విఘ్నం కురమేదేవ సర్వకార్వేషు సర్వదా'

.... అన్న శ్లోకాన్ని స్మరిస్తూ వినాయక చవితి రోజున



కోరిన కోర్కెలు సిద్ధించాలని కోరుకుంటూ ఆది దేవునికి నమస్సుమాంజలి ఘటించడం ఆనవాయితీ. శివపార్వతుల తత్వరూపమే గణపతి. శరీరం శక్తిమయం, శిరస్సు శివమయం. శివుడిచ్చిన తల, గౌరీదేవి ఒసగిన తనువు కలిసి శివశక్త్యాకృతిగా గణపతిని అభివర్ణిస్తారు. సుఖ దుఃఖాలను హృదయంలో అనుభవించే తత్వమే మూషికం. దాన్ని అధిష్ఠించిన ఈశ్వర చైతన్యమే వినాయకుడు. త్రిగుణాలకతీతమైన తురీయ స్థితియే చతుర్థతత్వం. ఆ తత్వస్వరూపమైన సచ్చిదానంద పరబ్రహ్మ గణపతి. అందుకే చతుర్థి గణపతి ఆవిర్భావ తిథి. గణపతితత్వం గురించి ప్రత్యేకంగా ముద్గల పురాణం, గణేశ పురాణం, స్కంద పురాణంలోని గణేష ఖండం తదితరాల్లో వివరించి ఉంది. గఫపతి ఆరాధనలో దాగిన తత్వ రహస్యాలు ఆధ్యాత్మిక కారణాలు, వేదార్థాల వల్ల గణపతి ఆరాధనను సకల శుభాల సాధనంగా విజ్ఞులు అభివర్ణిస్తారు. హిందూ సంప్రదాయంలో శుభకార్యానికి ముందు గణపతి ఆరాధన సకల శుభదాయకం అంటారు. బాలగణపతి మొదలుకుని మహాగణపతి వరకు వివిధ రూపాల్లో స్వామిని ఆరాధిస్తారు. వేదాల ప్రకారం మంత్ర గణాలకు, జీవగణాలకు అధిపతి అయిన పరమాత్మ గణపతి విద్యలకు నిధిగా గణపతిని ఆరాధిస్తారు. విద్యార్థులు అక్షర గణపతిగా హేరంబ గణపతిని పూజించి విద్యాబుద్ధులను పొందుతారు. సంగీతంలో కూడా గణపతికి ప్రముఖ స్థానం ఉంది. అందుకే కొందరు నాట్యగణపతిని పూజిస్తారు. అందుకే 'గణపతి తాళం' అని తాన్‌సేన్ ఆవిష్కరించారు. నాట్యంలో నృత్యగణపతి ఆరాధనీయుడు. ఓంకార తత్వమే ఆయన వక్రతుండమని 'వాతాపి గణపతిం భజామ్యహం' అని ముత్తుస్వామి దీక్షితులు కీర్తించారు.

విఘ్నేశ్వర పూజ ఎలా చేయాలి?

మంగళస్నానం చేసి ఇంటిలో అలంకరించుకున్న వేదికపై ధాన్యం లేదా బియ్యం రాశిపై మట్టితో చేసిన గణేశ్వర ప్రతిమను ప్రతిష్ఠించి ఆవాహనం చేయాలి. భాద్రపద మాసంలో దొరికే మాచిపత్రి, తులసి, బిల్వం మరువం, బృహతి, గరిక, ఉమ్మెత్త, రేగు, ఉత్తరేణి, మామిడి, గన్నేరు, విష్ణుక్రాంత, దానిమ్మ, దేవదారు, వావిలి, జాజి, గణకి, జమ్మి, రావి, మద్ది, జిల్లేడు వంటి 21 పత్రాలతో, వివిధ రకాల పుష్పాలతో పూజలు చేస్తారు. గరికతో ప్రత్యేకంగా అర్చిస్తే గణపతి ప్రసన్నుడవుతాడని కథనం. తినుబండారాల్లో కుడుములు, ఉండ్రాళ్లు గజాననునికి అత్యంత ప్రీతి. కనుక వాటితోపాటు మరొక 21 రకాల పిండివంటలు తయారుచేసి నైవేద్యంగా సమర్పిస్తారు. పండ్లలో నేరేడు, వెలగ వంటి వాటిని నివేదిస్తారు. పూజా సమయంలో వెలిగించిన అఖండ దీపారాధన మరునాటి సాయంత్రం అంటే పంచమినాటి సాయంవేళ వరకు వెలుగుతుండాలి. అప్పుడు విఘ్నేశ్వరుని విసర్జన చేసి సమీపంలోని బావి, చెరువు, నది నీటిలో నిమజ్జనం చేయాలి. కొన్ని ప్రాంతాల్లో విగ్రహాన్ని ధాన్యపు గాదెల్లో పెడతారు. కొందరు గోడల్లోని గూళ్లలో పెట్టి అద్దం వేసి మెత్తేస్తారు. ఆ విధంగా చేయడం వల్ల ధాన్యం అక్షయం అవుతుందని, అపుత్రులు పుత్రవతులవుతారని వారి విశ్వాసం.

పత్రాల్లో దాగిన ఆరోగ్య రహస్యం

వినాయక వ్రతంలో వాడే వివిధ రకాల ప్రతుల్లో అనేక రకాల ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయని విజ్ఞాన శాస్త్రం కూడా చెబుతోంది. మాచీ పత్రం కంటి రోగాలను నయం చేస్తుంది. కంటికి చలవ చేస్తుంది. బృహతీపత్రం శ్వాసకోశ వ్యాధులను తగ్గిస్తుంది. గుండెకు మేలు చేస్తుంది. బిల్వ (మారేడు) పత్రంలో రక్తపోటును నివారించే శక్తి ఉంది. దూర్వాయుగ్మం (గరిక) మూత్ర సంబంధిత వ్యాధులను దూరం చేస్తుంది. చర్మవ్యాధులు రాకుండా కాపాడుతుంది. దుత్తూర (ఉమ్మెత్త) పత్రానికి విషాన్ని హరించే గుణం ఉంది. బదరీ (రేగు)పత్రం తినడం వల్ల ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. పొట్టపెరగదు. అపామార్గ (ఉత్తరేణి) పత్రం దంతధావనానికి మేలైన మొక్క. ఉత్తరేణి ఆకులు కూడా విషాన్ని విరిచేస్తాయి. తులసీపత్రం కఫ రోగ నివారిణి. చర్మవ్యాధుల నివారిణిగా ఉపయోగపడు తుంది.

కరవీర (ఎర్రగన్నేరు) పత్రం ఆకులను కుంకుడు కాయలతో కలిపి తలంటుకుంటే పేలు పోతాయి. జుట్టు పెరుగుతుంది. చూత పత్రానికి (మామిడి) కంఠ దోషాలను కడిగే గుణం ఉంది. మూత్ర సంబంధ వ్యాధులను తొలగిస్తుంది. దాడిమీ (దానిమ్మ) పత్రం చిగురులు నమిలితే నోటి పూత పోతుంది. జీర్ణక్రియపై ప్రభావం చూపిస్తుంది. హిమాలయాల్లో లభించే దేవదారు పత్రం దోమలు, కీటకాలను దరిచేరనీయదు. శమీ (జమ్మి) పత్రం వారసత్వంగా వచ్చే రోగాలను తొలగిస్తాయి.



సినిమా గైడ్



- **విఐపి-2 :** శ్రీ వెంకటేశ్వర, గోకుల్, పరమేశ్వరి (కంచరపాలెం)
- **అరున్‌రెడ్డి :** మెలోడి, కిన్నెర, శంకర (గోపాలపట్నం)
- **వివేకం :** శ్రీలీలామహల్, సంగం, కామేశ్వరి, విమ్యాక్స్-3, లక్ష్మీనరసింహ స్క్రీన్-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం)
- **ఆనందోబ్రహ్మ :** విమ్యాక్స్-2, శారద, శ్రీకన్య, సత్యం (గోపాలపట్నం)
- **అనబెల్ :** రమాదేవి (మ్యాట్నీ)
- **లై :** వెంకటేశ్వర
- **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, శ్రీరామ, ఊర్వశి (కంచరపాలెం), సుకన్య (గోపాలపట్నం)
- **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా)
- **ఫిదా :** జగదాంబ, సౌజన్య (గోపాలపట్నం)

రైతు బజార్‌లో ధరలు

ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	44	గోరుచిక్కుడు	22
ఆగాకర	70	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	34	కంద	22
చిలకడదుంప	24	కాకరకాయలు	22
ఆనప	14	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	38
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	24	బంగాళాదుంపలు	11
బెండకాయలు	26	ఉల్లిపాయలు	25
బరబాటి	26	ఉల్లిపాయలు (దేశీవాళి)	25
బీన్స్	44	టమాటా	46
బీన్స్ పిక్కలు	52	టమాటా(హైబ్రీడ్)	46
బీట్‌రూట్	26	మునగకాయలు (కిలో)	38
వంకాయలు (తెలుపు)	27	కర్రపెండలం	20
వంకాయలు (నలుపు)	27	పెండలం	24
వంకాయలు (వెల్లంకి)	36	చిక్కుడు	40
క్యారట్	36	దేవుడు చిక్కుడు	48
క్యాబేజీ	18	పచ్చబఠాని	95
క్యాబేజీ (అరకు)	20	వెల్లుల్లి	55
కాప్సికమ్	38	కాలీఫ్లవర్	32
దొండకాయలు	18	మిర్చి (నలుపు)	34
దోసకాయలు	14	మిర్చి (తెలుపు)	20
కీరదోస	24	మిర్చి (బజ్జీ)	24
		ముల్లంగి	18

చికెన్ ధరలు

	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	93.00	90.00
విత్ స్కిన్	130.00	150.00
స్కిన్ లెస్	153.00	160.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)

విశాఖపట్నం	362
విజయనగరం	366
శ్రీకాకుళం	366

రైల్వే సమాచారం

రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

విద్యుదాఘాతానికి కూలి మృతి

అనాథలైన నలుగురు చిన్నారులు.... పరిహారం కోసం బంధువుల డిమాండ్

ఆరిలోవ : పుట్టీ పనులు చేసేందుకు ఇంటి నుంచి బయలు దేరిన భర్త తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడని తెలియడంతో ఆమె కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. రెక్కా డితే గాని డొక్కాడని ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయింది. తమ చిన్నారులను (ఆడపిల్లలు) ఎలా పోషించాలో తెలియక ఆమె వేదనకు గురవుతోంది. వివరాలిలా ఉన్నాయి. ముడసర్లోవ బీఆర్‌టీఎస్ రోడ్డుకు చేరువలో ఓ ప్రైవేటు నర్సరీలో ఉన్న షెడ్డుకు పుట్టి (పెయింటింగ్) పనులు చేసేందుకు శ్రీకృష్ణాపురానికి చెందిన సూర్యనారాయణతో పాటు మరో ఇద్ద రు రూ.20వేలకు ఒప్పందం కుదుర్చు కున్నారు. సూర్యనారాయణ గురువా రం మధ్యాహ్నం విద్యుత్ వైర్లతో పుట్టి పనులు చేస్తుండగా, వైర్లు జారి పడి



విలపిస్తున్న భార్య లక్ష్మి



అనాథలైన చిన్నారులతో బంధువులు

అతడి కాలు మీద పడ్డాయి. దీంతో అతడు విద్యుదాఘాతానికి గురై మృతిచెందాడు.

విషయం తెలుసుకు న్న కుటుంబ సభ్యులు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలిం చేందుకు యత్నించగా, బంధు వులు అడ్డుకున్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోడంతో నలుగురు చిన్నారులు గల ఆ కుటుంబం రోడ్డుమీద పడుతుంద ని, రూ.10 లక్షల పరిహారం ఇస్తేనే గాని మృతదేహాన్ని తీసుకెళ్లనీయమని బంధువులు అడ్డుకున్నారు. కుటుంబా నికి తగిన పరిహారం అందేవిధంగా చూస్తామని ఆరిలోవ సీఐ షణ్ముఖరా వు వారికి నచ్చజెప్పి మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

లారీ పై నుంచి పడి డ్రైవర్ మృతి



పరవాడ: సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ)లోని ఫ్లయాష్ సైలో పాయింట్ వద్ద గురువారం జరిగిన ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. వివరాలిలావున్నాయి. మండల కేంద్రం ప రవాడ బొంకులదిబ్బ వీధికి చెందిన రెడ్డి అప్పలనాయుడు (58) లారీ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా గురువారం ఫ్లయాష్ (బూడిద) కోసం సింహాద్రి ఎన్టీపీసీకి చెందిన ఫ్లయాష్ సైలో పాయింట్‌కు లారీతో వెళ్లాడు. అక్కడ సిబ్బంది లా రీలో ఫ్లయాష్ లోడ్ చేశారు. అనంతరం డ్రైవర్ అప్పలనాయుడు ఫ్లయాష్‌పై టార్బాలిన్ కట్టడం కోసమని లారీ క్యాబిన్ ఎక్కాడు. ఆ సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోవడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే సిబ్బంది ఎన్టీపీసీకి చెందిన ఆంబులెన్స్‌లో గాజువాకలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే అప్పలనాయుడు మృతి చెందాడు. మృతుడికి భార్య చింతల్లి, ముగ్గురు కుమార్తెలు వున్నారు. వినాయక చవితి ముందు రోజునే అనుకోని విధంగా జరిగిన ప్రమాదంలో అప్పలనా యుడు మృతి చెందడంతో బొంకుల దిబ్బ వీధిలో విషాద చాయలు అలముకున్నాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రియురాలిని గాయపర్చిన వ్యక్తి అరెస్టు

తాటిచెట్లపాలెం: ప్రియురాలి తలపై గాయపర్చి పరారైన ప్రియుడిని పోలీసులు అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి... జ్ఞానాపురానికి చెందిన బిందు కుమారి, డబ్బూరి హేమంత్ సన్నిహితంగా ఉండేవారు. బిందుకుమారి వేరే వ్యక్తితో తరచూ మాట్లాడడాన్ని గమనించిన హేమంత్ ఆమెతో గొడవ పడేవాడు. ఈ నెల 17వ తేదీన కంచరపాలెం దయానంద్‌నగర్ చాకలి గెడ్డ వద్ద బిందుకుమారి తలపై ఇనుపరాడ్‌తో గాయపర్చి హేమంత్ పరారయ్యాడు. పోలీసులు గురువారం అతడిని అదుపులోకి తీసుకున్నారని సీఐ సూర్యనారాయణ తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

సీతంపేట: ద్వారకా పోలీసు స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న ఒక వివాహిత ఫ్యాను హుక్కుకు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కేసు వివరాలిలా ఉన్నాయి. సీతంపేటలో పార్వతీశ్వరా లయం వెనుక వీధిలో నివాసం ఉంటున్న జె.కనకమహాలక్ష్మి (25), కె.ఈశ్వరరావు దంపతులు. వీరికి ఇద్దరు కుమారులు. ఈశ్వరరావు ప్రైవేటు బస్సు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అయితే కనకమహాలక్ష్మి కొద్ది కాలంగా రుతుక్రమం సమయంలో కడుపు నొప్పితో బాధపడు తుంది. ఈ క్రమంలో ఆమె గురువారం తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడింది. ఆమె భర్త ఈశ్వరరావు ఆసుపత్రికి తీసుకువెళ్లే నిమిత్తం డబ్బుల కోసం బయటకు వెళ్లాడు. కడుపు నొప్పితో బాధ పడుతున్న కనకమహాలక్ష్మి ఇంటిలో ఫ్యాను హుక్కుకు చీరతో ఉరివే సుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ విషయాన్ని గమనించిన స్థాని కులు ద్వారకా పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్ఐ మురళి విచారణ చేపట్టారు. కనకమహా లక్ష్మి మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు.

ట్రాలర్ మీద నుంచి వెళ్లడంతో డ్రైవర్ దుర్మరణం

ఉక్కుటౌన్‌షిప్: పడుకున్న డ్రైవర్‌పై ట్రాలర్ మీద నుంచి వెళ్లిపోవడంతో ఓ డ్రైవర్ సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. బీసీ గేటు వద్ద గురువారం జరిగిన ఈ సంఘటన వివరాలిలా వున్నాయి...తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్డు ప్రాంతానికి చెందిన బూరి శ్రీను (45) ట్రాలర్ డ్రైవ ర్‌గా పని చేస్తున్నాడు. కోల్‌కత్తా నుంచి లోడుతో స్టీల్ ప్లాంట్‌కు వెళ్లేందుకు గురువారం ఉదయం వచ్చాడు. గేటు తెరవకపోవడంతో క్లీనర్‌కు చెప్పి పడుకున్నాడు. గేటు తెరి చిన తరువాత నిద్ర లేపమని చెప్పాడు. అయితే శ్రీను తన ట్రాలర్ కింద కాకుండా వేరొక ట్రాలర్ కింద పడుకున్నాడు. కొంత సమయం తరువాత గేటు తెరవడంతో పక్కనే ఉన్న ట్రాలర్ ఒక్కసారిగా ముందుకు కదిలింది. దీంతో ట్రాలర్ కింద ఉన్న శ్రీను తలపై వెళ్లిపోవడంతో సంఘటనా స్థలం లోనే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్టీల్‌ప్లాంట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేక రించి కేసు నమోదు చేశారు.

40 కిలోల గంజాయి పట్టివేత

కూర్మన్నపాలెం: గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ముగ్గురిని గాజువాక ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వివరాలిలా వున్నాయి...పాడేరుకు చెందిన కేదారి రాజు చెన్నై దరి వెల్లూర్ కు చెందిన జగదీష్ ఆటోలో 40 కిలోల గంజాయిని దువ్వాడ రైల్వే స్టేషన్‌కు తరలిస్తున్నారు. ముందస్తు సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు దువ్వాడ రైల్వే స్టేషన్ దరి మంగళపాలెం సమీపంలో ఆటోను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 40 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని శ్రీనగర్ లోని ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. గంజాయి విలువ రూ.2.5 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.నిందితులను రిమాండ్‌కు తరలించారు.

ఖైనీ , గుట్కా స్వాధీనం

ఎంవీపీకాలనీ: నగరంలోని పలు ప్రాంతాలలో అక్రమంగా నిల్వ ఉంచిన నిషేధిత ఖైనీ, గుట్కాలను సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

నగరంలోని అచ్చియమ్మపేట, అల్లిపురం, ఆరిలోవ, పీఎం పాలెం, వాంబేకాలనీ తదితర ప్రాంతాలలో నిషేధితఖైనీ, గుట్కా అను అక్రమంగా నిల్వచేశారన్న సమాచారం అందుకున్న సిటీ టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఏసీపీ ఐ.చిట్టి బాబు పర్యవేక్షణలో దాడులు నిర్వహించి ఓ.చంద్రశేఖర్, పి.సన్యాసిరావు, ఎస్.మోహనరావు, పి. శ్రీనివాసరావు, పి.మురళిని అరెస్టు చేశారు. వారు అక్రమంగా నిల్వ ఉంచిన రూ. 8 లక్షల విలువైన ఖైనీ, గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు.

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఆంధ్రజ్యోతి-గాజువాక: మహావిశాఖ ఐదో జోన్‌లో అక్రమ నిర్మాణాల తొలగింపు మొదలైంది. ఈ ప్రక్రియ ఆరంభం కావడం నిర్మాణదారుల్లో గుబులు రేపుతోంది. రాజకీ య పైరవీలతో నెట్టుకురావచ్చని చేసిన ప్రయత్నాలకు చెక్‌పెడుతూ అధికారులు తొల గింపునకే మొగ్గు చూపడంతో ఆందోళన రేపు తోంది. 61వ వార్డు పరిధి శ్రీనగర్‌లో అక్రమ నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో గురువారం తొల గించారు. అదే వార్డులో మరికొన్ని చిన్న నిర్మా ణాలపైనా చర్యలు తీసుకున్నారు. ఇకపై అనుమతులు లేని నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతామని జోనల్ కమిషనర్ సోమన్నారా యణ 'ఆంధ్రజ్యోతి'కి స్పష్టం చేశారు. గా జువాక పరిసర ప్రాంతాల్లో ఇష్టారాజ్యంగా వెలసిన అక్రమ నిర్మాణాలపై 'ఆంధ్రజ్యోతి'లో రెండు రోజులపాటు వరుస కథనాలు ప్రచు రించడంతో గాజువాక పట్టణంలో అలజడి రేగింది. ఈ క్రమంలో ఇక్కడి అవినీతి కట్టడా లపై నేరుగా అవినీతి నిరోధక శాఖ అధికారు



అక్రమ నిర్మాణం తొలగిస్తున్న దృశ్యం

లు విచారణ ప్రారంభించడంతో నిర్మాణదారు లంతా తమ పలుకుబడి ఉపయోగించారు. తెలిసిన రాజకీయ నాయకులను ఆశ్రయిం చారు. నిర్మాణానికి విఘాతం కలగకుండా చూడాలని కోరారు. అయినప్పటికీ తొలగింపు లు అనివార్యమని టౌన్‌ప్లానింగ్ అధికారులు స్పష్టం చేయడంతో భవన యజమానులకు పాలుపోవడం లేదు. వినాయకచవితి అనంతరం తొలగింపుల ప్రక్రియ కొనసాగు తుందని ఏసీపీ నాయుడు స్పష్టం చేశారు. ఇకపై ప్రారంభించనున్న నిర్మాణాలపైనా దృష్టి సారిస్తామని, అక్రమ నిర్మాణాలు చేప డితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు

ఆరిలోవ : స్థానిక ఆఖరి బస్టాప్ వద్ద ఈ నెల 19న సాడె వినయ్‌సంపత్‌ను హతమార్చిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్టు చేసినట్టు ఎస్సీ, ఎస్టీ సెల్ ఏసీపీ బి.మోహనరావు తెలిపారు. ఆయన గురువా రం విలేఖరులకు కేసు వివరాలను తెలిపా రు.గాజువాకలో నివాసం ఉంటున్న సారె వినయ్‌సంపత్ నేరప్రవృత్తి గలవాడు. ఇతడు గతంలో ఆరిలోవ ప్రాంతంలో ఉండేవాడు. 2011, శివ అనే వ్యక్తి హత్య కేసులో నిందితుడు. ఈ ప్రాంతంలో ఉంటే గొడవల్లో తలదూర్చుతున్నాడని భావించిన తల్లిదండ్రు లు తమ నివాసాన్ని గాజువాకకు మార్చారు. అప్పటి నుంచి గాజువాకలో ఉంటున్నా రు.అయితే, దుర్గా బజారుకు చెందిన చెందిన ఇడుసుమండ ఆదినారాయణ (21), గణ బాబు నగర్‌కు చెందిన బుద్దలు శ్రీను (21), శ్రీకాంత్ నగర్‌కు చెందిన చిక్కల మోహన్ కుమార్ (25)ను చంపుతానమంటూ బెది రించేవాడు. ఈ క్రమంలో వీరు ముగ్గురు పథకం ప్రకారం వినయ్‌సంపత్‌ను ఈ నెల 19 బీరు సీసాలతో దాడి చేసి హతమార్చారు. ఈ కేసులో నిందితులను అరెస్టు చేసినట్టు ఏసీపీ తెలిపారు.

సెంట్రల్ జైలుకు గణేశ్వరరావు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి) : విశాఖ భూకుంభకోణం, రెవెన్యూ రికార్డుల ట్యాంప రింగ్ అక్రమాల్లో ప్రధాన నిందితుల్లో ఒకరైన సర్వే ఇన్‌స్పెక్టర్ గేదెల గణేశ్వరరావును గురు వారం విశాఖ సెంట్రల్ జైలుకు తరలించారు. జ్యుడీషియల్ కస్టడీలోవున్న గణేశ్వరరావును ఆరు రోజుల కిందట పోలీసు కస్టడీకి తీసు కొని గత ఆరు రోజులుగా ఏలేరు గెస్ట్‌హౌస్‌లో గణేశ్వరరావును విచారించిన సంగతి తెలిసిందే. భిన్నకోణాల్లో ప్రశ్నలువేసిన అధికా రులు ఆయన నుంచి మరిన్ని వివరాలు రాబ ట్టినట్లు తెలిసింది. భీమిలి, ఆనందపురం, విశా ఖ గ్రామీణ మండలాల పరిధిలోని ప్రభుత్వ భూముల కబ్జా వివరాలు సేకరించినట్లు సమాచారం. రికార్డుల ట్యాంపరింగ్‌లో ప్రమే యమున్నమరికొందరు రెవెన్యూ ఉద్యోగులతో పాటు, ప్రైవేటు వ్యక్తుల వివరాలను గణేశ్వర రావు నుంచి సిట్ విచారణలో సేకరించి క్రిమి నల్ కేసులకు సిద్ధమవుతునట్లు తెలిసింది.

నేషనల్ డాగ్స్ డే రేపు



విశ్వాస నేస్తాలు.. శునకాలు

అందరికీ ఇవంటే ప్రాణం



జగదాంబ సెంటర్, ఆగస్టు 24:
విశ్వాసానికి మారుపేరుగా వీటిని పిలుస్తారు. యజమాని పట్ల ఎంతో విశ్వాసంగా... ప్రేమగా ఉంటాయి. ఇంటికి రేయింబవళ్లు గస్తీ కాస్తాయి.... అవసరమైతే యజమాని కోసం ప్రాణాలను సైతం అర్పిస్తాయి... అవే విశ్వాసానికి మారుపేరైనా శునకాలు. కుక్కలంటే చాలా మందికి ఎంతో ఇష్టం. ఇంకొందరికి ప్రాణం కూడా. ఒక్క విశాఖ నగరంలోనే సుమారు లక్ష వరకు పెంపుడు కుక్కలు ఉన్నాయంటే... శునక ప్రేమికులు ఎంత ఎక్కువ మంది ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 26న 'నేషనల్ డాగ్స్ డే' సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..



ప్రతి సంవత్సరం ఆగస్టు 26న 'నేషనల్ డాగ్స్ డే'ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. దీన్ని 2004 నుంచి ప్రారంభించారు. కుక్కల ప్రేమికుడు కూలెన్ ఫైజ్ అనే వ్యక్తి డాగ్ డేను ప్రవేశపెట్టాడు. ఆయన పదేళ్ల వయస్సులో ఆగస్టు 26న తొలిసారిగా కుక్కను కొనుగోలు చేశాడట. అప్పడి నుంచి తన శునకానికి బర్త్‌డే చేస్తూ వచ్చాడు. ఆ తర్వాత మరికొన్ని డాగ్‌లను కూడా పెంచాడట. వీధిలో తిరిగే కుక్కలను సైతం చేరదీసి తిండి పెట్టేవాడట. అయితే కూలెన్ ఫైజ్ తొలి డాగ్ పుట్టిన రోజునే 'నేషనల్ డాగ్ డే'గా ప్రకటించారట. అయితే ప్రతి కుటుంబం ఒక కుక్క జాతిది లేదా వీధి శునకాన్ని దత్తత తీసుకుని పెంచాలన్నది ఆయన ఉద్దేశమట. ప్రతిఒక్కరూ ఒక కుక్కను చేరదీస్తే వీధి కుక్కలనేవి ఉండవన్నది ఆయన అభిమతం. ఏదిఏమైనా అందరూ జాతీయ కుక్కల దినోత్సవాన్ని జరుపుతున్నారు.

ఖర్చుతో కూడుకున్నదే అయినా..

కుక్కల పెంపక్కం అన్నది కాస్త ఖర్చుతో కూడుకున్నదనే చెప్పాలి. కొన్ని కుక్కలకు పెద్దగా ఖర్చు ఉండదు. వాటికి రోజు పాలు, గుడ్డు, అన్నం వంటివి పెట్టినా పరవాలేదు. కానీ కొన్ని జాతి కుక్కలకు ప్రత్యేక ఆహారాన్ని అందించాలి. శునకాలకు పెడిగ్రీ (కుక్కల ఆహారం) చాలా ముఖ్యమైనది. వీటిని నాలుగైదు కంపెనీలు అందిస్తున్నాయి. కిలో రూ.200 నుంచి ఇది లభ్యమవుతుంది. నాన్ వెజ్ పెడిగ్రీ కూడా లభిస్తుంది. రెడీమేడ్ బోన్స్ కూడా ఉన్నాయి. ఇవి కిలో రూ.90 నుంచి ప్రారంభవుతాయి. ఇక శునకాల బిస్కెట్లు రూ.వంద నుంచి రూ.250 వరకు ధర పలుకుతోంది. అంతేకాక కుక్కల కోసం డ్రెస్‌లు, షాంపోలు, పౌడర్లు, బెడ్స్, దుప్పట్లు, క్యాప్‌లు, చైన్‌లు, ఆహారం తినే గిన్నెలు, ఆడుకునే పరికరాలు... ఇలా ఎన్నో అందుబాటులో ఉన్నాయి. అయితే వీటికి షెడ్యూల్ ప్రకారం ఎప్పటికప్పుడు వ్యాక్సిన్లు వేయించాలి. అప్పుడే శునకాలకు, వాటి యజమానులకు కూడా మంచిది.

శునకాలు...రకాలు



స్వదేశీ డాగ్‌లు రాజపాలెం, జాగిదం, జొన్నంగి, మజుల్ హౌండ్, రాంపుర్ హౌండ్, చిప్పిపారాయ్, గడ్డి కుత్తా వంటివి ఉన్నాయి. విదేశీ డాగ్‌ల్లో సైబేరియన్ హస్కి (లాగే కుక్కలు), సెంట్ బర్నాడ్, యాక్సర్ టేరియర్, గ్రేట్‌డెన్, పగ్, సెయింట్ బెర్నాడ్, బిగిల్, బాక్సర్, లేబ్రాడర్, జర్మన్‌షపర్డ్, పాయరిన్, డేస్ హౌండ్, డాల్మిషన్, బాక్సర్, రాట్‌వీలర్, బుల్‌డాగ్ వంటివి ఉన్నాయి. వీటిలో జర్మన్ షెపర్డ్ పిల్లల ధర రూ.10 వేల నుంచి లక్షల్లో ఉంటాయి. అదేవిధంగా డాబర్‌మెన్ కూడా రూ.10 వేల నుంచి లక్షల రూపాయల్లో ధర పలుకుతాయి. అలాగే చాలా శునకాల పిల్లలు వాటి జాతి, అలవాట్లు, వ్యవహారాన్ని బట్టి లక్షల రూపాయలకు పైగా ఖరీదు చేస్తాయి. గతంలో విదేశాల నుంచి శునకాలు దిగుమతి అయ్యేవి. అయితే ఇప్పుడే వాటికి అనుమతిని నిలిపేశారు. మనదేశంలోని కుక్కలను మాత్రమే పెంచుకోవాలి.

పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ తప్పనిసరి



ఇంట్లో శునకాలను పెంచుకోవడం ఎన్నో విధాలుగా లాభదాయకం. కానీ పెంపుడు కుక్కలపై మరింత జాగ్రతగా ఉండాలి. వాటికి సరైన ఆహారాన్ని అందించాలి. క్రమం తప్పకుండా ఆరోగ్య తనఖీలు చేయిస్తుండాలి. షెడ్యూల్ ప్రకారం వాటికి వ్యాక్సిన్లు వేయించాలి. అప్పుడే అవి ఆరోగ్యకరంగా ఉంటాయి. అవి బాగుంటే యజమానులు కూడా బాగుంటారు కదా.

-డాక్టర్ కె.బసవారెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అండ్ ఇన్‌చార్జి, శ్రీవెంకటేశ్వరా వెటర్నరీ ఆస్పత్రి

శిక్షణ ఇస్తే ఎంతో మేలు



కుక్కలను పెంచుకోవడం చాలా మందికి ఇష్టం. కానీ వాటిని పద్ధతి ప్రకారం పెంచితే ఎన్నో లాభాలున్నాయి. సమయానికి భోజనం పెట్టాలి. వాటికంటూ ప్రదేశాన్ని ఏర్పాటుచేయాలి. అలాగే పెంపుడు శునకాలకు ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించాలి. దీనివల్ల అపరిచితులు ఏదైనా పెడితే అవి తినకుండా ఉంటాయి. దొంగలను పట్టుకోవడంలో ఎంతో అప్రమత్తంగా ఉండడంతో పాటు చాకచక్యంగా వ్యవహరిస్తాయి.

-ఎండీ బాషా, డాగ్ ట్రైనర్, కెనైన్ అసోసియేషన్ ప్రతినిధి

ప్రతి ఇంట్లో ఓ శునకముండాలి



కుక్కల నుంచి ఎంతో నేర్చుకోవాలి. ప్రేమ, ఆప్యాయత, విశ్వాసం, క్రమశిక్షణ వంటివి అలవర్చుకోవాలి. మనిషి కంటే ఎక్కువ ప్రేమ చూపుతాయి. దొంగతనాలు, దోపిడీల్లో, హత్యల్లో డాగ్‌ల వల్లే ఎందరో నేరస్తులు దొరికారు. శత్రువెవరో, మిత్రుడెవరో అవి అరుపు ద్వారా సిగ్నల్ ఇస్తాయి. శునకాల బాగోగులను జాగ్రత్తగా చూసుకోవాల్సిన బాధ్యత యజమానిదే.

-డాక్టర్ వేమలి పెదసోములు, వెటనరీ సర్జన్, కెనైన్ స్పెషలిస్ట్



లోకేశ్‌కు ఘన స్వాగతం

ఎన్ఏడీ జంక్షన్, ఆగస్టు 24:
రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖా మంత్రి నారా లోకేశ్ గురువారం ఉదయం నగరానికి చేరుకున్నారు. ఉదయం 7.30 గంటలకు ఎయిరిండియా విమానంలో వచ్చిన ఆయనకు స్థానిక నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ముందుగా విమానాశ్రయం నూతన టెర్మినల్ భవనానికి చేరుకున్న ఆయనకు స్థానిక నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం లోకేశ్ బయటకు వచ్చి కార్యకర్తలకు అభివాదం చేశారు. ప్రత్యేక కాన్వాయ్‌లో నగరంలోకి వెళ్లిపోయారు.

నవ వధువు మృతి

పెళ్లింట పెను విషాదం



భర్తతో నవ వధువు అశ్విని (ఫైల్)

నక్కపల్లి, ఆగస్టు 24:
మూడు ముళ్లు పడి మూడు నెలలు కాక మునుపే నవవధువును మృత్యువు అనారోగ్యం రూపంలో కబళించింది. నక్కపల్లి మండలం డొంకాడ గ్రామంలో చోటుచేసుకున్న ఈ విషాదానికి సంబంధించిన వివరాలిలా వున్నాయి. నక్కపల్లి మండలం డొంకాడ గ్రామానికి చెందిన పాలూరి అశ్వినికి (20) ఈ ఏడాది జూన్ 13న పాల్తేరుకు చెందిన విశ్వనాథుల నానాజీతో వివాహం జరిగింది. శ్రావణమాసంలో అత్తవారింటికి వెళ్లిన అశ్విని పది రోజుల కిందటే మళ్లీ పుట్టింటికి వచ్చింది. తమ అత్తింటివారు, భర్త ఎంతో బాగా చూసుకుంటున్నారని చెప్పడంతో తల్లిదండ్రులు అమలావతి, నాగేశ్వరరావు ఎంతో సంబరపడ్డారు. పది రోజుల కిందట అశ్వినికి నాలుక, శరీరంపై చిన్నచిన్న మచ్చలు వచ్చాయి. కుటుంబసభ్యులు, బంధువులంతా చికెన్‌ఫాక్స్ (అమ్మవారు) అనుకున్నారు. ఆ తరువాత జ్వరం, తలనొప్పి తీవ్రం కావడంతో మంగళవారం తునిలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అశ్వినికి మలేరియా జ్వరం సోకిందని, శరీరంలో ప్లేట్‌లెట్స్ తగ్గిపోయిందని విశాఖ తీసుకువెళ్లాలని వైద్యులు సూచించారు. వెంటనే కుటుంబసభ్యులు విశాఖలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే శరీరంలో ప్లేట్‌లెట్స్ సంఖ్య కనిష్ఠ స్థాయికి పడిపోవడంతో పాటు, తలలో రక్తం గడ్డకట్టిందని, ఆమె శరీరం వైద్యానికి సహకరించడం లేదని వైద్యులు చెప్పారు. బుధవారం ఉదయం చికిత్స పొందుతూనే అశ్విని మరణించింది. దీంతో ఆ ఇంట పెను విషాదం అలముకుంది. ఇరవై ఏళ్లకే తమ గారాలపట్టికి నూరేళ్లు నిండిపోయాయంటూ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. తమ ఇంట ఆనందాన్ని చూసి ఓర్వలేకే మృత్యువు తమ కుమార్తెను తీసుకుపోయి తీరని కడుపుకోతను మిగిల్చిందని గుండెలవిసేలా రోదిస్తున్నారు. డొంకాడ గ్రామంలో నవ వధువు ఆకస్మిక మరణం తీవ్ర విషాదాన్ని నింపింది.

రిచీస్ సాఫ్ట్‌వేర్ కంపెనీపై ఉద్యోగుల ఫిర్యాదు

మూడు నెలలు జీతాలు ఇవ్వడం లేదని..

ఆశీల్‌మెట్ట, ఆగస్టు 24:
సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో వేలాది రూపాయలు వసూలు చేయడమే కాకుండా కంపెనీ అధినేత సక్రమంగా జీతాలు ఇవ్వలేదన్న విషయాన్ని కొందరు ఉద్యోగులు గురువారం పోలీసుల దృష్టికి తెచ్చారు. దీంతో పాండురంగాపురంలో రిచీస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ నిర్వాహకుడు తమ్మిన వెంకట్‌ను పోలీసులు పిలిపించి విచారించారు. క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపిక చేసుకున్నారని, ఆ సమయంలో తమ వద్ద రూ.20 వేలు డిపాజిట్ కట్టించుకున్నారని బాధిత అభ్యర్థులు తెలిపారు. మూడు నెలల జీతాలు చెల్లించాల్సి ఉందన్నారు. దీనిపై వెంకట్ సమాధానమిస్తూ.. కొన్ని ఆర్థిక ఒడిదొడుకుల వల్ల జీతాలు చెల్లించలేకపోయిన మాట వాస్తమేనని, వచ్చే నెల 6-17 తేదీల మధ్య చెల్లిస్తానని పోలీసుల ఎదుట అంగీకరించారు.

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ
2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010
3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854
4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర
5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా
6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958
7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్
8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు
9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956
10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961
11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు
12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో
13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం
14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు
15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్
16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923
17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973
18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు
19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ
20. బొకారో ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా
21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు
22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు
23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం
25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు
26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా
27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషేల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు
29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు
30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్
31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్తి
32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్
33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ
35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్
36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ
37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా
38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక
39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్
40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

		13) బి	20) డి	27) ఎ	34) సి
		14) సి	21) బి	28) సి	35) సి
1) డి	7) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
2) సి	8) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
3) బి	9) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
4) సి	10) బి	18) డి	25) సి	32) డి	39) ఎ
5) బి	11) ఎ	19) సి	26) ఎ	33) సి	40) బి
6) ఎ	12) సి				

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 26
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 40
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 25
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 16
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between _________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;

BANK PO/ CLERKS EXAM SPECIAL

b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large borrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. **When Asset Quality Review (AQR) excercisew as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Deri vatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d	4) b	7) b	12) a	17) a	22) d
2) b	5) c	8) c	13) d	18) b	23) d
3) c	6) d	9) a	14) b	19) b	24) b
		10) a	15) c	20) b	25) c
		11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్‌ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 7 (26-8-17)

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థిక పరిస్థితులను సమీక్షించుకుంటారు. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలకు అనుకూలం. క్లెయిములు మంజూరవుతాయి. యోగధ్యానాలపై దృష్టి పెడతారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరం.

మిథునరాశి: (మే21-జూన్21): వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. బదిలీలు, సీట్ల మార్పిడి కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. హోటల్, క్యాటరింగ్, ఔషధ రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): విద్యారులు లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వాయిదాపడుతున్న ఆర్థిక వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. బదిలీలు, మార్పులకు అనుకూలం. ఇల్లు మార్పు, స్థలసేకరణకు నిధులు సర్దుబాటవుతాయి. గృహరుణాలు మంజూరుకు, వాయిదాల చెల్లింపులకు అనుకూలం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. సోదరీసోదరుల విషయాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూలం. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, రవాణా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. మొండి బకాయిలు వసూలవుతాయి. గతంలో మీరు చేసిన కృషికి ఫలితం అందుకుంటారు. ఫొటోగ్రఫీ, గ్రానైట్, మత్స్య రంగాల వారికి ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సంబంధించిన వ్యవహారాల్లో స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. యూనియన్లు, సహకార సంఘాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): పూర్వానుభవంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. వృత్తిపరమైన చర్చలు, ప్రయాణాలకు అనుకూలం. బందుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. బ్యాంకులు ఆర్థిక సంస్థల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. గతంలో మీరు పడిన శ్రమకు ఫలితం అందుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పెద్ద కంపెనీల కోసం ప్రయత్నిస్తున్నాం

- డిసెంబర్ నుంచి పది రోజులకొకసారి వస్తా
- రాష్ట్ర ఐటీ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నం నగరానికి ప్రత్యేకమైన స్పిరిట్ (ప్రేరణ శక్తి) వుందని, దాన్ని స్థానిక ప్రజలు కొనసాగించాలని ఐటీ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఆయన గురువారం మధ్యాహ్నం టెక్ హబ్‌లో విలేఖరులతో మాట్లాడారు. హుద్‌హుద్ సమయంలో తుఫాన్ వచ్చినప్పుడు ఎంతో ధైర్యంగా, అందరికీ ఆదర్శనీయులుగా విశాఖ ప్రజలు వ్యవహరించారని, అదే స్ఫూర్తితో ఐటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. భారతదేశంలో బెంగళూరు, గోవా నగరాల తరువాత అత్యంత ఆదరణ కలిగిన నగరం విశాఖపట్నమేనని, అందుకే ఐటీ రంగాన్ని ఇక్కడ అభివృద్ధి చేస్తున్నామన్నారు. అందమైన బీచ్‌లు, విజ్ఞానవంతులను అందించే విశ్వవిద్యాలయాలు, ప్రశాంతమైన పౌరులు, దేశంలో ఎక్కడెక్కడో వున్న భారతీయులు అంతా విశాఖలో ఐటీ అభివృద్ధికి సహకరించాలని, ఇక్కడికి తరలిరావాలని కోరారు. కాపులుప్పాడలో ఐటీ లేఅవుట్ మొదటి దశను మార్చి 2018 నాటికి పూర్తిచేస్తామని ప్రకటించారు. అక్కడ ఏర్పాటయ్యే ఐటీ కంపెనీల్లో పని చేసే ఉద్యోగులకు అక్కడే గృహ వసతి కూడా కల్పిస్తామని, అందుకు భవన నిర్మాతలతో అవగాహన ఒప్పందాలు చేసుకుంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఐటీ మంత్రిగా నెలకు ఒకసారి విశాఖపట్నం వస్తున్నానని, గురు సమానులైన గీతం మూర్తి 15 రోజులకు ఒకసారి రమ్మని కోరుతున్నారని, డిసెంబర్ నుంచి ప్రతి పది రోజులకు ఒకసారి విశాఖపట్నం వచ్చి, ఇక్కడి అభివృద్ధిపై సమీక్షిస్తానని మంత్రి లోకేశ్ వెల్లడించారు.

టెక్ మహీంద్రాలో 8 అంతస్థుల్లో ఏర్పాటుచేసిన టెక్ హబ్ 'డిజిగ్నేటెడ్ టెక్నాలజీ పార్కు' పథకం ఏర్పాటైందన్నారు. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన సంస్థలు ఇందులో వున్నాయన్నారు. డిజిటల్‌పబ్లిషింగ్ చేసే ఓ సంస్థ తన తాత నందమూరి తారకరామారావుకు సంబంధించిన చిత్రాలను ఆన్‌లైన్ విధానంలో వాషింగ్టన్ పోస్టులో కూడా ప్రచురించిందని సంతోషం వ్యక్తంచేశారు. అది ప్రపంచం మొత్తం చూస్తుందని, నూతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తే ఇలాంటి అద్భుతాలు ఎన్నో చేయవచ్చునన్నారు. విశాఖపట్నంలో 70 శాతం చిన్న ఐటీ కంపెనీలే వున్నాయని, వాటిలోనే ఎక్కువ మందికి ఉపాధి లభిస్తోందని మంత్రి పేర్కొన్నారు. పెద్ద కంపెనీలను కూడా రప్పించేందుకు యత్నిస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉపయోగపడేలా గ్లోబల్ ఐటీ ఉత్పత్తులు తయారు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు. విశాఖపట్నం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ఇతర అధికారులు బాగా సహకరిస్తున్నారని, వారి సహాయంతోనే అనుకున్న పనులను సకాలంలో చేయగలుగుతున్నామనిఅభినందించారు.

ఎనిమిది కంపెనీలు ప్రారంభం

టెక్ హబ్‌లో అమ్‌జూర్, అపెక్స్ డిజి పబ్, ఐడీఏ ఎనాలసిస్, ఇన్సూరెన్స్‌బాక్స్, ఇన్‌వెంట్రాక్స్, వీజీఎస్, వర్చువల్ ఆఫ్ షోర్, విస్మయ కంపెనీలను మంత్రి లోకేశ్, తదితరులు ప్రారంభించారు. ఇదే వేదికపై పాత్ర ఇండియా, డబ్ల్యుఎన్ఎస్ కంపెనీలతో 3,500 మందికి ఉపాధి కల్పించేందుకు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. వర్చువల్ ఆఫ్ షోర్ కంపెనీ 15 మంది దివ్యాంగులకు ఉపాధి కల్పించగా, వారికి ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి లోకేశ్ అందించారు.

అక్కడ తండ్రి ఐటీ హబ్, ఇక్కడ తనయుడు టెక్ హబ్

గీతం అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి మాట్లాడుతూ నారా చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చారని, ఇప్పుడు ఆయన తనయుడు లోకేశ్ విశాఖపట్నాన్ని టెక్ హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారని ప్రశంసించారు.

చవితి శోభ

(మొదటి పేజీ తరువాయి)

పూజ ప్రారంభిస్తే మంచిదని పంచాంగాల్లో వుండడంతో దాదాపు అన్ని గృహాల్లో ఆ సమయానికి పూజలు పూర్తిచేసే వీలుంది. రెండు గంటల రాహుకాలం తర్వాత మళ్లీ పూజ చేసుకునే వీలుంది. షీలానగర్‌లో ఏర్పాటుచేస్తున్న 96 అడుగుల భారీ గణనాథుడి పనులు గురువారం అర్ధరాత్రి వరకు పూర్తి కాకపోవడంతో శుక్రవారం మధ్యాహ్నం నుంచి దర్శనాలు కల్పించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

పందిళ్ల అలంకరణలో...

ఎక్కడికక్కడ ఉత్సవ కమిటీల సభ్యులు చవితి నిర్వహణ కోసం ఏర్పాట్లు చేసుకుంటూ అర్ధరాత్రి వరకు డెకరేషన్ పనుల్లో తలమునకలై వున్నారు.

ఈ ఏడాది యువత ఏర్పాటు చేసుకునే పందిళ్ల సంఖ్య తక్కువగా కనిపించింది. అనేక నిబంధనలతోపాటు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ వంటి కార్యక్రమాలకు అనుమతులు లేకపోవడంతో ఉత్సవాలకు దూరంగా వుంటున్నారు. వీధుల్లో ఎక్కువగా స్కూల్ విద్యార్థులు ఏర్పాటుచేసిన పందిళ్లు దర్శనమిస్తున్నాయి. ఇక ప్రాంతాల వారీగా పెద్ద సంఘాలు యథాతథంగా ఉత్సవాలు నిర్వహిస్తున్నాయి. ప్రతి ఏడాదిలాగే వివిధ రూపాల్లో గణనాథులను తీర్చిదిద్దుతున్నారు. విభిన్న రూపాల్లో భక్తులను ఆకట్టుకునే విగ్రహాలను ప్రతిష్టిస్తున్నారు.

చుక్కలనంటిన ధరలు

(ఆంధ్రజ్యోతి/ విశాఖపట్నం, వన్‌టౌన్)

పండుగ అంటేనే ధరల దరువు తప్పడం లేదు. ఈ ఏడాది వినాయక ప్రతిమల ధరలు అమాంతం పెంచేశారు. ఒకవైపు ఎకో ఫ్రెండ్లీ వినాయక విగ్రహాలకు ప్రజలు ఆసక్తి చూపుతుండగా, ఆకర్షణీయమైన ప్రతిమలకు అదేవిధంగా మార్కెట్‌లో ఆదరణ కనిపించింది. పూలు, పండ్లు ఎప్పటిలాగే సాధారణ రోజుల్లో కంటే మూడు రెట్లు పెంచి విక్రయించారు. నిన్న మొన్నటి వరకు 15 రూపాయలు వున్న కొబ్బరికాయ 20-30 రూపాయలకు విక్రయించారు. అలాగే డజన్ అరటి పండ్లు 70 నుంచి 100 రూపాయలకు అమ్మారు. మామిడికొమ్మలు, పత్రులు చిన్న కట్ట 20 రూపాయలకు, వెలక్కాయ పది రూపాయలకు, బత్తాయిలు నాలుగు 50 రూపాయలకు, యాపిల్ నాలుగు 100 రూపాయలకు, చెరకు చిన్న ముక్కలు రెండు 10 రూపాయలకు, మొక్కజొన్న ఒకటి 10 రూపాయలకు విక్రయించారు. పూజకు అవసరమైన పూలధరలను గణనీయంగా పెంచేశారు. నిన్నటివరకు 10 రూపాయలకు ఇచ్చిన బంతిపువ్వులు 20 రూపాయలకు విక్రయించారు. ఇక అరటి ఆకులు రైతుబజార్‌లో పది రూపాయలకు మూడు ఇవ్వగా, బయట రెండు మాత్రమే ఇచ్చారు. గరికను ప్రత్యేకంగా కట్టలు కట్టి ఐదు చొప్పున విక్రయిస్తున్నారు.

పూల ధరలకు రెక్కలు

గురువారం పూలు రైతుబజార్‌లో చామంతి కిలో రూ.600, బంతి (ఆరెంజ్) కిలో రూ.200, బంతి పసుపు కిలో రూ.160, గులాబి హైబ్రీడ్ కిలో రూ.300, బంతి దండ రూ.30కి విక్రయించారు. కలువ పూలు ఒకటి రూ.10 చొప్పున విక్రయించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7 (25-8-17)

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు, సమావే శాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



విశాఖ సిటీ • శుక్రవారం 25 ఆగస్టు 2017

టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.



మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.



మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.

రంగులు అద్దాం



ఔనా!



ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.


తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచ ముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి



తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 23 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 23 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 23 నుంచి డిసెంబర్ 23 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: సెప్టెంబర్ 6 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 19, 23, 27, 28, 29, 30, అక్టోబర్ 1, 7, 14 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : అక్టోబర్ 25న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు 26, 27, 28, 30, 31, సెప్టెంబర్ 1, 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14, 15, 16, 17, 19 తేదీల్లో ఖాళీ ఉంది. **-ఎంవీపీకాలనీ**

సిటీ వెదర్

ఉష్ణోగ్రత	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	32.8	26.0
విమానాశ్రయం	33.8	26.0

శుక్రవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ గురువారం ఉదయం 7.30 గంటలకు వాల్తేరులో 74, ఎయిర్ పోర్టులో 80, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 87, ఎయిర్‌పోర్టులో 79 శాతంగా నమోదైంది.



విస్మయ కంపెనీని ప్రారంభిస్తున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్





పార్క్ హోటల్‌లో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను సత్కరిస్తున్న రియల్ ఎస్టేట్ డెవలపర్లు... పక్కన సమావేశంలో మాట్లాడుతున్న లోకేశ్



ఐడీఏ ఎనాలసిస్ కంపెనీని ప్రారంభిస్తున్న శాసనమండలి సభ్యుడు డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి



వర్చువల్ ఆఫ్ షోర్‌ను ప్రారంభిస్తున్న నారా లోకేశ్



వీజీఎస్ కంపెనీని ప్రారంభిస్తున్న శాసనమండలి సభ్యుడు పీవీఎన్ మాధవ్

ఐటీకి గమ్య నగరం

అందుకు రియల్ ఎస్టేట్ డెవలపర్స్ సహకరించాలి

రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయం

రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధంగా ఉన్న 40 కంపెనీలు

త్వరలో 21 రోజుల్లోనే ఐటీ కంపెనీల కార్యాలయ సముదాయానికి అనుమతులు


విశాఖలో ప్రతి ఎకరా కాపాడుకోవాల్సిందే..

రియల్ ఎస్టేట్ డెవలపర్స్ కమిటీల సమావేశంలో ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్

విశాఖపట్నం, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): రానున్న రోజుల్లో విశాఖ ఐటీ డెస్టినేషన్ కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అందరూ సహకరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం నగరంలోని పార్క్ హోటల్‌లో రియల్ ఎస్టేట్ డెవలపర్స్ కమిటీలతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి ఇటీవల తీసుకువచ్చిన డీటీపీ పాలసీని రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌కు లోకేశ్ వివరించారు. రాష్ట్రానికి పెద్దసంఖ్యలో ఐటీ కంపెనీలు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని, అయితే కావాల్సిన భవన సముదాయాలు అందుబాటులో లేవన్నారు. వచ్చే రెండేళ్లలో లక్ష ఐటీ ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సుమారు 40 కంపెనీలు రాష్ట్రానికి వచ్చేందుకు సిద్ధంగా వున్నా... భవన సముదాయాలు అందుబాటులో లేదన్నారు. రానున్న రెండేళ్లలో లక్ష ఉద్యోగాలు రావాలంటే రాష్ట్రంలో కోటి చదరపు అడుగుల భవన సముదాయాలు అవసరమన్నారు. అన్నీ పెద్ద కంపెనీలే రావాలని లేదని, చిన్న, మధ్యతరహా సంస్థల వల్లే 70 శాతం ఉద్యోగాలు వస్తున్నాయని మంత్రి అభిప్రాయపడ్డారు. ఒకప్పుడు ఐటీ కంపెనీలకు కార్యాలయ సముదాయం సమకూర్చాలంటే కనీసం ఏడాది పట్టేదని, ప్రస్తుతం 50 రోజుల్లో అనుమతులు ఇస్తున్నామన్నారు. ముందుముందు అన్నిరకాల అనుమతులు 21 రోజుల్లోనే ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు.

మన వైజాగ్‌ను మనమే అభివృద్ధి చేసుకోవాలి

పలువురు రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో మంత్రి లోకేశ్ మాట్లాడి వారి సాధకబాధలను అడిగి తెలుసుకున్నారు. క్రెడాయ్, అప్రెడా సంఘాల ప్రతినిధులు అనేక అంశాలపై మంత్రితో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఐటీ కంపెనీల ఏర్పాటుతో విశాఖను ఐటీ కంపెనీలకు కార్యా



లయ భవన సముదాయాలు నిర్మించి ఇచ్చిన బిల్డర్లకు అద్దె గ్యారంటీ పాలసీని అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో కోటి చదరపు గజాల భవన సముదాయాలు అవసరం కాగా.. ఒక్క విశాఖలోనే సుమారు 80 శాతం వరకు ఐటీ కంపెనీలు వచ్చే అవకాశం ఉందన్నారు. మిగతా 20 శాతం కెంపెనీలు కర్నూలు, కడప ప్రాంతాలకు వెళతాయన్నారు. విశాఖలో భూ సమస్య ఎక్కువగా ఉందని, ప్రతి ఎకరాను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. క్రెడాయ్ అధ్యక్షుడు కోటేశ్వరరావు బిల్డర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. బిల్డర్లకు రెంట్ గ్యారంటీతోపాటు ప్రభుత్వం తరపున ఆక్యుపెన్సీ గ్యారంటీ కూడా కల్పించాలని కోరారు. భవన నిర్మాణాలు చేపట్టాక ఐటీ కంపెనీలు ముందుకు రాకపోతే బిల్డర్లు నష్టపోయే అవకాశం ఉందన్నారు. నగర పరిధిలో భవన సముదాయాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని, అయితే కనీసం మూడేళ్ల అద్దె గ్యారంటీ ఇవ్వాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ స్థాయిలో నాలా అనుమతులు ఇచ్చేలా చూడాలన్నారు.

డిసెంబర్ వరకు విశాఖ వస్తూనే ఉంటా..

రియల్ ఎస్టేట్ డెవలపర్స్‌తో మళ్లీ ఎప్పుడు సమావేశం నిర్వహిస్తారో ఇప్పుడే తేదీ ఖరారు చేయాలని పలువురు కోరడంపై మంత్రి లోకేశ్ స్పందిస్తూ మరో 15 రోజుల్లో విశాఖ మళ్లీ వస్తాన్నారు. డిసెంబర్ నెలాఖరు వరకు దాదాపు ప్రతి పదిహేను రోజులకొకసారి విశాఖ వచ్చి, అందరితో చర్చిస్తాన్నారు. సమావేశంలో కలెక్టర్ ప్రవీణ్ కుమార్, క్రెడాయ్ కార్యదర్శి రాజు, రామకృష్ణారావు, పట్టాభిరామ్, రాజా శ్రీనివాస్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాపులుప్పాడలో 200 ఎకరాలు ఐటీ కంపెనీలకు..

విశాఖలో భూ సమస్య ఎక్కువగా ఉందని, కాపులుప్పాడలో సుమారు 200 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందని, బిల్డర్లు ముందుకొచ్చి అక్కడ భవన నిర్మాణాలు చేపడితే ప్రభుత్వ పాలసీ కింద రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. రానున్న కాలంలో విశాఖను ఐటీ హబ్‌గా ఫోకస్ చేసేందుకు సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారని, దీనికి రియల్ ఎస్టేట్ డెవలపర్స్ సహకరించాలని కోరారు. అందుకు పలువురు ప్రతినిధులు బదులిస్తూ తమవద్ద ప్రస్తుతం అందుబాటులో వున్న భవన సముదాయాలను ఐటీ కంపెనీలకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. విశాఖ వాసులు ఐటీ ఉద్యోగాల కోసం ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదని, రానున్న కాలంలో ఉద్యోగాల కోసం యువకులు ఇక్కడకు రావాల్సిన పరిస్థితి కల్పిస్తామన్నారు.



ఇన్సూరెన్స్ బాక్స్ కంపెనీని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



ఇన్‌వెంట్రాక్స్ కంపెనీని ప్రారంభిస్తున్న తిరుమలరావు



అపెక్స్ డీజీ పబ్‌ను ప్రారంభిస్తున్న ఆ కంపెనీ ప్రతినిధి



అమ్‌జూర్ కంపెనీని ప్రారంభిస్తున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ

ఉద్యమంలా మట్టి విగ్రహాల పంపిణీ

విద్యా సంస్థలు, ప్రైవేటు కార్యాలయాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవకులు, పర్యావరణ హితుల ఆధ్వర్యంలో భక్తులకు బొమ్మల అందజేత





ఎంవీపీ రైతుబజార్ వద్ద విగ్రహాలు పంపిణీ చేస్తున్న మంత్రి గంటా, ఏయూలో పంపిణీ చేస్తున్న వీసీ నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ కళాశాలలో విగ్రహాల పంపిణీ కార్యక్రమం

విశాఖపట్నం/ఎంవీపీ కాలనీ/ఆశీల్‌మెట్ట/ ఆరిలోవ/ విశాలాక్షినగర్: వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో గురువారం పలుచోట్ల మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. పర్యావరణ హితాన్ని కోరుతూ మట్టి విగ్రహాలనే వినియోగించాలని కోరుతూ ఈ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

◆ ఎంవీపీ రైతుబజార్‌లో వద్ద జరిగిన కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాల వినియోగాన్ని బాధ్యతగా భావించాలని కోరారు. వినాయక చవితిని ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

◆ ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఉద్యోగులకు, విద్యార్థులకు మట్టి వినాయకులను ఉపకులపతి జి.నాగేశ్వరరావు అందించారు. అనంతరం మాట్లాడుతూ మట్టి విగ్రహాలు వాడడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎండీ కృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ వి.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

◆ ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఎం.ఎస్.ప్రసాద్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై మట్టి విగ్రహాలు అందించారు. ఇంజనీరింగ్ కళాశాల గ్రంథాలయం, ఆంధ్రాబ్యాంక్, పోస్టాఫీస్, ఆసుపత్రికి చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు, స్కాలర్స్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి వీటిని అందజేసి చవితి శుభాకాంక్షలు తెలిపారు.

◆ పెదగదిలి జంక్షన్‌లో జరిగిన కార్యక్రమంలో అర్బర్ జిల్లా టీడీపీ కార్యదర్శి బుడుమూరు గోవింద్ పలువురికి మట్టి విగ్రహాలను సొంత నిధులతో సమకూర్చి పంపిణీ చేశారు. మూడో వార్డు టీడీపీ అధ్యక్షుడు ఒమ్మి పోలారావు తదితరులు పాల్గొన్నారు. పెదగదిలి శివాలయం సమీపంలోని శ్రీసుభం సిమెంటు షాపు యజమాని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. బీజేపీ తూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి పరసు రామరాజు, పార్టీ జిల్లా వీవర్స్ అసోసియేషన్ కార్యదర్శి కె.రామకుమార్, వెంకటేశ్వరరావు, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

◆ గ్రేటర్ ఆరో వార్డులో బీజేపీ వార్డు అధ్యక్షుడు కర్రి ధనుంజయ్‌నాయుడు ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం జరిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

◆ రోటరీ క్లబ్ వైజాగ్ కపుల్స్ ఆధ్వర్యంలో సంపత్ వినాయగర్ ఆలయం వద్ద పోలాక్స్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు గణేషాస్ గో గ్రీన్ పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ రజనీ చిత్ర మాట్లాడుతూ మట్టి విగ్రహాలు వాడడం వల్ల కాలుష్యాన్ని నివారించగలమన్నారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.



ఆరిలోవలో విగ్రహాలు అందిస్తున్న టీడీపీ నాయకులు



ఆరో వార్డులో పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు



పోలాక్స్ పాఠశాలలో విగ్రహాలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

● ఆరిలోవలో రైతుబజార్ ఏర్పాటు చేయాలి

జీవీఎంసీ పరిధి ఒకటి, రెండు, మూడు వార్డుల ప్రజల అవసరాల నిమిత్తం స్థానికంగా ఓ రైతు బజార్‌ను ఏర్పాటు చేయాలి. ఈ ప్రాంతంలో రైతుబజార్ లేకపోవడంతో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానికంగా ఉన్న అంబేడ్కర్ కూడలిలో ప్రతి మంగళవారం సంత నిర్వహిస్తున్నారు. స్థానికులకు ఇది ఉపయోగకమే అయినప్పటికీ, రహదారిపై దుకాణాలు ఏర్పాటు చేస్తుండడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. కలెక్టర్ గారు పరిస్థితిని గుర్తించి ఆరిలోవ ప్రాంతంలో రైతు బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- బి.సత్యనారాయణమూర్తి, శ్రీకాంత్‌నగర్

గిరిజన కళాశాల విద్యార్థినుల నిరసన



కంచాలు చూపి నిరసన తెలియజేస్తున్న విద్యార్థినులు

ఎంవీపీ కాలనీ: ఆహారం నాణ్యత లేదని, టైమ్ టేబుల్ ప్రకారం ఆహారం అందించడం లేదని గిరిజన సంక్షేమ కళాశాల బాలికలు గురువారం రాత్రి నిరసనకు దిగారు. ఎంవీపీ కాలనీ సెక్టార్-10లో ఉన్న ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల విద్యార్థినుల హాస్టల్‌లో ఉంటున్న 400 మంది విద్యార్థినులు తమ సమస్య పరిష్కారమయ్యేంత వరకు అన్నం ముట్టేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. వారంలో నాలుగు రోజులు మెనూ ప్రకారం గుడ్లు పెట్టవలసి ఉండగా గుడ్లు ఇవ్వడం లేదన్నారు. 300 మందికి వండి 400 మందికి సరిపెడుతున్నారని ఆరోపించారు. నాణ్యతలేని ఆహార పదార్థాలను వడ్డిస్తూ అడిగితే సిబ్బంది దౌర్జన్యం చేస్తున్నారని, బెదిరిస్తున్నారని ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి లోవరాజు విద్యార్థినుల నుంచి సమస్య తెలుసుకుని హాస్టల్ వార్డెన్ లేకపోవడంతో సిబ్బందిని ప్రశ్నించారు. తక్షణం సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మధు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ వేలీ విద్యార్థులు మట్టి విగ్రహాల తయారీ



విగ్రహాలను విద్యార్థులకు అందిస్తున్న ప్రిన్సిపాల్



విగ్రహాలు తయారు చేస్తున్న విద్యార్థులు

ఆరిలోవ: చినగదిలి మండల కార్యాలయానికి సమీపంలోని విశాఖ వేలీ విద్యార్థులు దాదాపు వందమంది యూకేజీ, ఎల్‌కేజీ విద్యార్థులు గురువారం మట్టి విగ్రహాలను తయారుచేశారు. వీటిని ప్రదర్శనగా ఉంచారు. విద్యార్థులు తయారు చేసిన విగ్రహాలను ప్రిన్సిపాల్‌తోపాటు సిబ్బంది పరిశీలించి వారిలోని కళానైపుణ్యాన్ని అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ ఆ విగ్రహాలను తిరిగి విద్యార్థులకే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, విద్యార్థులపై మరింత బాధ్యత ఉందని చెప్పారు. ప్రకృతిలోని అందాన్ని ఆస్వాదిస్తూ మనమంతా జీవిస్తున్నామని, ప్రకృతినికాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని చెప్పారు.

కాలువలపై మూతల్లేక తరచూ ప్రమాదాలు

ఆరిలోవ: మూడోవార్డు రవీంద్ర నగర్ ఆఖరి బస్టాప్ సమీపంలోని మలుపు వద్ద రోడ్డును ఆనుకుని కాలువలపై మూతలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సిటీ బస్సులు ఈ బస్సు స్టాప్ వద్దకు వచ్చి టర్న్ తీసుకుంటూ ఉంటాయి. ఆ సమయంలో ఎవరైనా ఆదమరిచి వస్తే కాలువలో పడిపోవడం ఖాయం. కొంతమంది పాదచారులు కూడా రాత్రి వేళల్లో కాలువలో పడి గాయపడిన సందర్భాలు ఉన్నాయి. పిల్లలు పడిపోయారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ సిబ్బంది సమస్య గుర్తించి తక్షణం ఈ మలుపు వద్ద కాలువలపై మూతలు వేయాలని స్థానికులతో పాటు ప్రయాణికులు కోరుతున్నారు.

డస్ట్‌బిన్ నిండిపోయినా తరలించరేం?



డస్ట్ బిన్ వద్ద చెత్త కుప్ప

ఆరిలోవ: పెదగదిలి జంక్షన్‌లో జీవీఎంసీ వారు ఏర్పాటు చేసిన డస్ట్‌బిన్ పూర్తిగా నిండిపోయింది. దీంతో స్థానికులు చెత్తాచెదారం బయటపడేస్తున్నారు. ఈ చెత్తంతా కుక్కలు, పందుల కారణంగా రోడ్డంతా విస్తరించి ఉండం, వర్షాల కారణంగా తడిచి దుర్వాసన వెదజల్లుతుండడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్ననరు. పారిశుధ్య సిబ్బంది స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే చినగదిలి, రవీంద్రనగర్, గాంధీనగర్, ఆరిలోవ ప్రాంతాల్లోనూ పలు బిన్‌లు నిండిపోయి పారిశుధ్య సిబ్బంది కోసం ఎదురు చూస్తున్నాయి. సిబ్బంది వెంటనే స్పందించాలని ఆయా ప్రాంతాల వారు కోరుతున్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

వన్‌టౌన్ / పూర్ణామార్కెట్	8333872166
జగదాంబ సెంటర్	9949131679
డాబాగార్డెన్స్	9705295939
జ్ఞానాపురం/ అల్లిపురం	9440190905
మహారాణిపేట	8341632746
దొండపర్తి	9177967694

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు: 0891- 2731250, 2711725



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9397870137 ikm.krishnamurty@gmail.com

● వైష్ణవ స్వాములతో అప్పన్న ప్రసాదాలు విక్రయించాలి

సింహగిరిపై గతంలో అమలు చేసిన ఆచారాలలో అంతర్భామైన ప్రసాదాలను విక్రయ కౌంటర్ల ద్వారా సత్‌సంప్రదాయ పరులైన శ్రీవైష్ణవ స్వాములతో భక్తులకు అందజేసే విధానాన్ని తిరిగి ప్రవేశ పెట్టడం ద్వారా అలనాటి ఆచారాన్ని కొనసాగించే విధంగా దేవాలయ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- ఎస్ఎస్ఎన్ మూర్తి, దొండపర్తి

క్లిక్.. పోస్ట్

Click... Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

'జీవీఎంసీ ఎన్నికల్లో ఐదు సీట్లు కేటాయించాలి'

మహారాణిపేట : జీవీఎంసీ ఎన్నికల్లో ఎస్టీల రిజర్వేషన్ ప్రకారం ఐదు సీట్లు కేటాయించాలని టీడీపీ నగర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మల్లెపూల నిర్మలాకుమారి డిమాండ్ చేశారు. గురువారం టీడీపీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎస్టీ సెల్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షుడు కిమిడి రామారావు, దాలిం దొర, బి.సత్యా రావు తదితరులు పాల్గొన్నారు.



రేడియో ద్వారా లెక్కల పాఠ్యాంశాన్ని వినిపిస్తున్న దృశ్యం

రేడియోలో లెక్కల పాఠ్యాంశం

జ్ఞానాపురం: విందాం- నేర్చుకుందాం కార్యక్రమంలో భాగంగా గురువారం మూడవ తరగతి విద్యార్థులకు రేడియోలో లెక్కల పాఠ్యాంశాన్ని బోధించారు. సంఖ్యారేఖపై అంకెలు అనే అంశంపై ఎంత ఎక్కువ, ఎంత తక్కువ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. లెక్కల పరిజ్ఞానంపై విద్యార్థులు పలు ప్రశ్నలడిగి సందేహాలకు నివృత్తి చేసుకున్నారు. అచ్చియ్యమ్మపేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడుఎం.రాజబాబు పర్యవేక్షించారు.

చవితి ఉత్సవాలకు సర్వం సిద్ధం



జ్ఞానాపురం: వినాయక చవితి ఉత్సవాలకు వేదికలు సిద్ధమయ్యాయి. కాన్వెంట్ జంక్షన్ హోల్‌సేల్ కూరగాయల వర్తక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది 20 అడుగుల ప్రత్యేక వేదికపై ఉత్సవాలు జరిపేందుకు ఏర్పాట్లు చేశారు. జ్ఞానాపురం గెడ్డ వీధి, పోస్టాఫీస్ వీధి, బాబూకాలనీ, సెబాస్టియన్ కాలనీ, జేఎన్ఎన్‌యూ ఆర్ఎం కాలనీ, శివాలయం వీధుల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. 29, 30, 28 వార్డులకు చెందిన కొబ్బరితోట, అచ్చియ్యమ్మపేట, నేతాజీ నగర్, భూపేష్‌నగర్, జెండాచెట్టువీధి, అల్లిపురం, నేరెళ్లకోనేరు, చలువతోట, దేవాంగుల వీధి, బంగారమ్మమెట్ట, వేంకటేశ్వరమెట్ట, గోవిందరోడ్డు, వివేకానందకాలనీ తదితర మురికివాడల్లో వినాయక చవితి ఉత్స వాలను పోటాపోటీగా నిర్వహిస్తున్నారు. జ్ఞానాపురం సమీపాన ఉన్న ఎంఎస్ఎంకాలనీ, గూర్ఖాలైన్, వైర్‌లెస్‌కాలనీ కోదండరామాలయం, డీబీకే కాలనీ శ్రీలక్ష్మీ వరసిద్ధి వినాయక భవానీ శంకర ఆలయం, గణపతి అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి వినాయక చవితి ఉత్సవాలను తొమ్మిది రోజుల పాటు నిర్వహించనున్నారు.

లక్ష్మీ వినాయక దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు

విశాఖకల్చరల్: ఎన్‌హెచ్ 5 ఆంధ్రజ్యోతి కార్యాలయం పక్కన ఉన్న లక్ష్మీవినాయక స్వామిదేవాలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఈనెల 25నుంచి సెప్టెంబరు 2వరకు బాలానంద శివాచార్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు గురుపాదసేవా సమితి ప్రతినిధి తెలిపారు. శుక్రవారం ఉదయం 4గంటలకు సుప్రభాతసేవ, మధ్యాహ్నం 1 గంట నుంచి 2గంటల వరకు అన్నదానం, సాయంత్రం రేడియో, టీవీ కళాకారులు జి.నారాయణ నాదస్వరం కచేరి ఉంటుందన్నారు. 25న మనో రంజని సంగీత పాఠశాలకు చెందిన గుడిమెట్ల శారద బృందం సంగీత కచేరి, 26న చైతన్య సోదరుల అన్నమాచార్య సంకీర్తన, 27న నటరాజ్ మ్యూజిక్, డాన్స్ అకా డమీ కూచిపూడి నృత్య ప్రదర్శన, 28న జేజినారాయణ హరికథాగానం ఉంటుందన్నారు. 29, 30న రామకృష్ణానంద ఆధ్యాత్మిక ప్రవచనం, 31న నిష్టల కృష్ణవేణి వీణానాదం, 1న విద్యాధరి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ జగదాంబ బృందంతో కర్ణాటక సంగీత కచేరి ఉంటుందన్నారు. 2న పురాణ ఇతిహాసాలపై క్విజ్ పోటీలు, కె.శ్రీనివాస్ మిమిక్రీ ఉంటాయన్నారు. కార్యక్రమాలకు ఎంవీ రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారు.

నేడు మాంసం, చేపల విక్రయాలు బంద్

జ్ఞానాపురం: వినాయక చవితి సందర్భంగా శుక్రవారం నగరంలో మాంసం, చేపల విక్రయాలు నిలిపివేస్తున్నట్టు జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ జి.హేమంత్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని ఏ ప్రాంతంలో వేటలు వేయరాదన్నారు. ఎప్పటికప్పుడు అధికారులతో దాడులు నిర్వహించేందుకు ఏ ర్పాట్లు చేశామన్నారు. ఎవరైనా మాంసం, చేపల విక్రయాలు సాగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

డీసీఎల్‌తో బ్యాంకు అధికారుల సమావేశం

విశాఖపట్నం: బ్యాంకు ఆఫీసర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసేందుకు అవసర మైన వెర్ఫికేషన్ సర్టిఫికెట్ కోసం గురువారం కార్మిక శాఖ ఉపకమిషనర్ నారం సూర్యనారా యణ వివిధ బ్యాంకుల అధికారులతో సమా వేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఆఫీసర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసుకునేందుకు ఆయా బ్యాంకు అధి కారుల గుర్తింపు కార్డులు, విశాఖ జిల్లాలోనే విధులు నిర్వహిస్తున్నారా లేదా వెర్ఫికేషన్ చేసి ట్రేడ్ యూనియన్లకు అర్హులని సర్టిఫికెట్ ఇస్తామన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

మహారాణిపేట : స్థానిక నెహ్రూ యువజన కేంద్రంలో పాఠశాల స్థాయి విద్యార్థులకు గురువారం పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి ఎస్.దామోదరం ప్రారంభించారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్, ఎస్.సునీల్‌కుమార్, రూపాకుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



వేలం నిర్వహిస్తున్న ఈవో కీర్తి శ్రీనివాసరావు తదితరులు

అమ్మవారి చీరల వేలం

జ్ఞానాపురం: దేవాదాయధర్మాదాయ శాఖ పరిధిలోని జ్ఞానాపురం ఎర్నిమాంబ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలకు గురువారం వేలం నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పది మంది పాల్గొనగా సంవత్సర కాలానికి ఇ.వై.జగదీశ్వరి రూ.2.21 లక్షలకు వేలం పాట ఖరారు చేసుకున్నారు. ఆలయ ఈవో కీర్తి శ్రీనివాసరావు నేతృత్వంలో దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ ఆర్‌వీవీఎస్ గౌరి, గవర రమణ, ఆళ్ల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రజా దర్బార్ రద్దు

జ్ఞానాపురం: వినాయక చవితి సందర్భంగా 29వ వార్డు, వన్‌టౌన్‌లో ప్రతి శుక్రవారం నిర్వహించే ముస్లింల ప్రత్యేక ప్రజా దర్బార్‌లను ఈ శుక్రవారం రద్దు చేసినట్టు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. వచ్చే శుక్రవారం యథావిధిగా ఉంటుందన్నారు.

కొనసాగుతున్న మద్యం ఉద్యమం

జ్ఞానాపురం: స్థానిక మద్యం దుకాణాలను సుదూర ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు చేపట్టిన ఉద్యమం గురువారానికి 66వ రోజుకు చేరింది. మహిళలు, ప్రజా సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.



ఎర్రిగెడ్డలో పూడికలు తొలగిస్తున్న దృశ్యం

ఎట్టకేలకు ఎర్రిగెడ్డలో పూడికల తొలగింపు

జ్ఞానాపురం: ఎట్టకేలకు జ్ఞానాపురం సెబాస్టియన్ కాలనీ వెనుక ఉన్న ఎర్రిగెడ్డలోని పూడికలు తొలగించే పనులు చేపట్టారు. గురువారం పూడికలు తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. జీవీఎంసీ ఏఎంఓహెచ్ డాక్టర్ మురళీమోహన్ నేతృత్వంలో 44వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్ పనులను పర్యవేక్షిస్తున్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

అల్లిపురం: కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక ప్రతిమలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు, కందుల నళినీదేవి, కేదరీనాథ్, బదరీనాథ్, 44వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు వి.వేలాంగిణిరావు, వాసవీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న ద్రోణంరాజు



ప్రతిమలు పంపిణీ చేస్తున్న పి.కుమార్

పూజా సామగ్రి పంపిణీ

గాడెస్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయక ప్రతిమలు, పూజా సామగ్రిని ట్రస్టు చైర్మన్ కె.వరలక్ష్మి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు వైస్ చైర్మన్ కేవీజీ నరేష్, ప్రతినిధులు బి.వై.వాహిలా తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో...

జగదాంబ సెంటర్: జగదాంబ, చౌల్ట్రీ, రెల్లివీధి, ఏవీఎన్ కాలేజీ తదితర ప్రాంతాల్లో టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పొడుగు కుమార్ గురువారం మట్టి వినాయక ప్రతిమలు, పూజా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చెన్నా రామారావు, కీర్తి ప్రసాద్, అల్లం నాని తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలుదారులతో మార్కెట్ల రద్దీ

సీతమ్మధార: వినాయకచవితి పండుగ సందర్భంగా గురువారం సీతమ్మధార రైతుబజార్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి రాత్రి వరకు బజార్‌లో సందడి ఏర్పడింది. బజారు బయట కూడా వినాయక బొమ్మలు, పూజ సామగ్రి అమ్మడంతో ఆ ప్రాంతమంతా రద్దీగా మారింది. బజార్‌లో ధరలకు రెక్కలొచ్చాయి. పువ్వులు, కొబ్బరికాయలు, అరటిపండ్ల ధరలు పెరిగాయి. చామంతులు, కనకంబారం, బంతులు, ధరలు బాగా పెంచి అమ్మడంతో బజార్‌కు వచ్చిన వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. కొబ్బరికాయ ఒక్కటి చిన్నది రూ.15లు, పెద్దది రూ.20లు అమ్మకాలు చేశారు. అరిటి పండ్లు డజన్ రూ.70 నుంచి వంద రూపాయిలు అమ్మారు. పూజ పత్రి కూడా పదిరూపాయిలకు నాలుగు కొమ్మలు ఇచ్చారు. మొక్కజోన్న, జామపండు, మారెడు, సీతఫలం, వెలంకాయలు చిన్నవి రూ.5లు పెద్దవి రూ.10, రూ.15లకు అమ్మకాలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు బజార్ వినియోగదారులతో కిక్కిరిసింది.


సీతమ్మధార రైతుబజార్ వద్ద సందడి


కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న అక్కయ్యపాలెం

బిర్లాకూడలిలో కొనుగొలుదారుల సందడి

మురళీనగర్: వినాయకచవితి ఉత్సవాలకు వాడ వాడల పందిళ్లు వెలిశాయి. మార్కట్లలో విగ్రహాల అమ్మకాలు ఊపందుకున్నాయి. బిర్లాజంక్షన్,మురళీనగర్, పట్టాబిరెడ్డి గార్డెన్స్ ప్రాంతాల్లో అమ్మకాలు జోరుగా సాగాయి. యువత ఊరేగింపుతో ఆటోలపై విగ్రహాలను పందిళ్లకు తరలించారు.

కొనుగోలుదారులతో దుకాణాలు కిటకిట

అక్కయ్యపాలెం: వినాయక చవితి సందర్భంగా అక్కయ్యఎలెఎం మార్కెట్ కొనుగోలుదారులతో కిటకిటలాడింది. పూజా సామగ్రి, వినాయక విగ్రహాలను కొనుగోలు చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు రావడంతో మార్కెట్ కిక్కిరిసింది. రహదారిపై కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కాగా గతేడాది కన్నా ఈ ఏడాది పూజా సామాగ్రి, వినాయక విగ్రహాల ధరలు అధికంగా ఉన్నాయని కొనుగోలుదారులు చెబుతున్నారు.

పెరిగిన పూజా సామగ్రి ధర

బజార్లకు వినాయక చవితి శోభ

తాటిచెట్లపాలె/కంచరపాలెం/మర్రిపాలెం: కంచరపాలెం, తాటిచెట్లపాలెం, మర్రిపాలెం పరిసర ప్రాంతాలు వినాయక చవితి పూజా సామగ్రి కొనుగోలు దారులతో కిటకిటలాడాయి. కంచరపాలెం మెట్టు, రైతు బజారుల వద్ద వినాయక పూజలకు కావాల్సిన సామగ్రి కోసం ప్రజలు కిటకిటలాడారు. ఉదయం, సాయంత్రం మెట్టు బజారు, రైతుబజారులు జనాలతో రద్దీగా కనిపించాయి. వినాయక వ్రతానికి కావాల్సిన పూలు, పండ్లు అధిక ధరలకు విక్రయాలు జరిగాయి.

డీసీఎల్‌తో బ్యాంకు అధికారుల సమావేశం

అక్కయ్యపాలెం: బ్యాంకు ఆఫీసర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన వెర్ఫికేషన్ సర్టిఫికెట్ కోసం గురువారం కార్మిక శాఖ ఉపకమిషనర్ నారం సూర్యనారాయణ వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఆఫీసర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసుకునేందుకు ఆయా బ్యాంకు అధికారుల గుర్తింపు కార్డులు, విశాఖ జిల్లాలోనే విధులు నిర్వహిస్తున్నారా లేదా వెర్ఫికేషన్ చేసి ట్రేడ్ యూనియన్లకు అర్హులని సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ఆ తర్వాత వారు అసోసియేషన్ ఏర్పాటు చేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకుంటారన్నారు.



నారా లోకేష్‌కు ఘన స్వాగతం

సీతంపేట: నగరానికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌కు గురువారం ఎయిర్‌పోర్టులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మైనార్టీ విభాగం ప్రతినిధి ఎండీ నజీర్ పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో గొంప ధర్మరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాకీ చాంపియన్ పోర్టు హైస్కూల్



పోటీల విజేత పోర్టు హైస్కూల్ జట్టు సభ్యులు

విశాఖపట్నం (స్పోర్ట్సు): ఫ్రెండ్స్ హాకీ అసోసియేషన్ నిర్వహించిన 28వ వీబీ నాయుడు స్మారక హాకీ టోర్నీలో పోర్టు హైస్కూల్ చాంపియన్‌గా నిలిచింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రన్నరప్ స్థానాన్ని దక్కించుకున్నది. ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో గురువారం జరిగిన ఫైనల్స్‌లో పోర్టు హైస్కూల్ 2-0 గోల్స్ తేడాతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై గెలుపొంది వీబీ నాయుడు స్మారక ట్రోఫీని సొంతం చేసుకుంది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి ద ఒలింపిక్ సంఘం విశాఖ అధ్యక్షుడు టీఎస్ఆర్.ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్టీల్ ప్లాంట్ స్పోర్ట్సు ఆఫీసర్ ఎంఎస్.కుమార్, డీఎస్‌డీవో జూన్ గ్యాలియట్, ఫ్రెండ్ హాకీ అసోసియేషన్ ప్రతినిధులు రవిశంకర్, సాయికుమార్, పీటర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానం వద్దు

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్

మురళీనగర్: బాలల హక్కులను హరించే విధంగా ఉన్న డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కన్వీనర్ ఆర్.వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గుండు సీతారాం డిమాండ్ చేశారు. బర్మాక్యాంపు కె.కాలనీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. డిటెన్షన్ విధానం అమలు పరిస్తే మంచిదా లేక పాత విధానం మంచిదా అన్న విషయంపై అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తు ప్రభుత్వపాఠశాలలను మూసివేసేందుకే ఇటువంటి విధానాలు తీసుకువస్తోందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సీతారాం మాట్లాడుతూ ఈ విధానం విద్యాహక్కు చట్టానికే గ్రహణం లాంటిదన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.నాయుడు, ఫోరం జిల్లా అధ్యక్షుడు పి.సత్యకుమార్, సభ్యులు డి.శకుంతల, జీవీ కుమార్, ఎల్లయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు

రెడీమేడ్ గార్మెంట్స్‌లో శిక్షణకు దరఖాస్తులు

అక్కయ్యపాలెం: డీడీయూ కేశల్ కేంద్రం బీవీకే కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత రెడీమేడ్ గార్మెంట్స్‌లో ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కందర్ప త్రినాథ్ తెలిపారు. తమ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శిక్షణ అందిస్తున్నట్టు చెప్పారు. శిక్షణానంతరం కేంద్ర ప్రభుత్వ డిప్లామాలో కోర్సులు చేరవచ్చన్నారు. ఒక సంవత్సరం శిక్షణ పూర్తి చేసిన వారికి ఉద్యోగ భరోసా ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, అర్హత గలవారు బీవీకే కళాశాల ప్రాంగణంలోని కేశల్ కేంద్ర కార్యాలయంలో సంప్రదించాలన్నారు. వివరాలకు 9491906340, 9441256256 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఆత్మహత్యకు కారకులైన ఇద్దరి అరెస్టు

సీతంపేట: వివాహితను వేధించి, ఆత్మహత్య చేసుకోవడానికి కారకులైన భర్తను, చిన్న అత్తను నాలుగో పట్టణ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. కేసు వివరాలిలా ఉన్నాయి. కైలాసపురం లక్ష్మీనారాయణపురం సమీపంలోని చర్చి పక్కన నివాసం ఉంటున్న సియాద్రి పుష్ప (28), దుర్గారావు దంపతులు. వీరికి 2012లో వివాహం అయింది. దంపతుల మధ్య గొడవలు జరుగుతుండేవి. దీంతో సియాద్రి పుష్ప ఈనెల 20న ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. దీనిపై మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాలుగో పట్టణ ఎస్‌ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గురువారం నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

చంద్రన్న బీమా పరిహారం పంపిణీ

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 35వ వార్డులో ఇటీవల మరణించిన వి.అప్పారావు కుటుంబసభ్యులకు గురువారం చంద్రన్న బీమా పరిహారాన్ని అందజేశారు. అప్పారావు భార్య వి.సత్యవతికి చంద్రన్న బీమా పథకంలో తక్షణ సహాయం కింద రూ.5 వేలను యూసీడీ ఏపీడీ చిట్టిబాబు, బీమా మిత్ర మంగాదేవి అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షులు దానేష్, నాయకులు బద్రీ మాధవ్, ఈతలపాక సుజాత, ఈతలపాక విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రేమించి మోసం చేసిన యువకుడిపై ఫిర్యాదు

సీతంపేట: ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు వివాహం చేసుకోవడానికి నిరాకరిస్తున్న యువకుడిపై ద్వారకా పోలీసుస్టేషన్‌లో యువతి ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. సీతంపేటకు చెందిన యువతికి డిగ్రీలో నరేష్ అనే యువకుడితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. నరేష్ ఆ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. శరీరకంగా లోబర్చుకున్నాడు. తరువాత నరేష్ అశోక్‌నగర్ నుంచి ఆదర్శనగర్ మారిపోయాడు. అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. వివాహం చేసుకోమని యువతి నరేష్ ఇంటికి వెళ్లి అడిగారు. దీంతో పెళ్లికి నిరాకరించడంతోపాటు పాటు యాసిడ్ పోసి చంపుతానని నరేష్ బెదిరించాడు. దీంతో ఆ యువతి బుధవారం పోలీసు కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. ఈ కేసును ద్వారకా పోలీసులకు బదలయించడంతో ఆమె ద్వారకా పోలీసు స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది. సీఐ ఎం.రాంబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అసభ్యకర సందేశాలపై కేసు నమోదు

తాటిచెట్లపాలెం: అసభ్యకర సందేశాలు పంపుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కంచరపాలెం గోకుల్ నగర్ చెందిన దీక్షా అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు సందీప్ అనే యువకుడిపై కేసు నమోదు చేసామని కంచరపాలెం ఎస్‌ఐ పి.సూర్యనారాయణ తెలిపారు.

గదిలో నిర్బంధించి కొట్టారంటూ పోలీసులకు ఫిర్యాదు

తాటిచెట్లపాలెం: తీసుకున్న అప్పు చెల్లించలేదని కోపంతో తనను గదిలో నిర్బంధించి కొట్టారని ఓ వ్యక్తి కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. జ్ఞానాపురానికి చెందిన బి.కిషోర్‌కుమార్ తనను గదిలో నాలుగు రోజులపాటు నిర్బంధించి కొట్టారని రియల్‌ఎస్టేట్ వ్యాపారి కె.రామారావును తెలిపారు. గాయపడిన రామారావును చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కంచరపాలెం సీఐ చంద్రశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మూర్తి

వింటేజ్ విశాఖ సమావేశం

అక్కయ్యపాలెం: వింటేజ్ విశాఖ సమావేశం గురువారం దసపల్లా హోటల్‌లో జరిగింది. సమావేశంలో సంస్థ గౌరవాధ్యక్షుడు వైవీఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ల సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో ప్రజా స్పందన అధ్యక్షుడు సీఎస్‌రావు, కె.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
93978 70137 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

అధ్వానంగా రహదారి



సుజాతనగర్ దరి పాపయ్యరాజుపాలెం మెహర్‌బాబా వీధి రోడ్డు అధ్వానంగా తయారయ్యింది. రోడ్డులో పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. ఈ గోతుల్లో మురికి నీరు, వర్షం నీరు నిలిచి ఉంటుంది. ఈ రోడ్డు నుంచి రాక పోకలు సాగించేందుకు పాదచారులు, వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డును బాగు చేయాలని జీవీఎంసీ పబ్లిక్ వర్క్స్ విభాగానికి పలుమార్లు విజ్ఞప్తి చేశాం. ఇప్పటి వరకు బాగు చేయలేదు. దశాబ్ధాల క్రితం వేసిన అప్రోచ్ రోడ్డు ఇప్పటికి శిథిలమై సమస్యాత్మకంగా తయారయ్యింది. సంబంధిత అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం

– మంగరాజు, పాపయ్యరాజుపాలెం

కష్టాలు తీర్చేదెవరు..?



కాలువలో ఏర్పాటు చేసిన కుళాయి

- సమస్యల వలయంలో చిట్టిబోయినపాలెం
- అవస్థలు పడుతున్న గ్రామ ప్రజలు
- ఇళ్ల మధ్యే మురుగు
- విజృంభిస్తున్న దోమలు
- మంచినీటి వనరుల వద్ద కాలుష్యం



చిట్టిబోయినపాలెం

పరవాడ: భరణికం పంచాయతీ పరిధి చిట్టిబోయినపాలెం సమస్యల వలయంలో చిక్కుకుంది. గ్రామంలో సుమారు 80 కుటుంబాలు నివాసముంటున్నాయి. గ్రామంలో మౌలిక వసతులు అంతంత మాత్రంగా ఉండడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాన్ని మురుగునీటి సమస్య ఏళ్ల తరబడి పీడిస్తుంది. గ్రామంలో కాలువలు ఏర్పాటు చేసినా ఫలితం లేకపోయింది. మురుగుంతా పొలాల్లోకి చేరుతుండడంతో దిగువన ఉన్న రైతులు కాలువలను మూసేశారు. దీంతో మురుగునీరు ప్రవాహానికి దారి లేకుండా పోయింది. వాడుక నీరంతా ఇళ్ల మధ్య ప్రవహిస్తుంది. వర్షం కురిసిన ప్రతిసారి పరిస్థితి దారుణంగా మారుతుంది. నెలల తరబడి మురుగు ఇళ్ల మధ్య నిల్వ ఉండి పోవడంతో భరించలేని దుర్వాసన వెదజల్లుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు కారణంగా ఈగలు, దోమలు విపరీతంగా పెరిగిపోయి కంటిపై కునుకులేకుండా చేస్తున్నాయని అంటున్నారు. ఇక గ్రామంలోని సామాజిక భవనం ఎదురుగా వున్న తాగునీటి బోరు మొరాయించి నెల గడుస్తున్నా పట్టించుకునే నాథుడే లేకపోయారు. రక్షిత మంచినీటి పథకంనకు సంబంధించిన కుళాయిలకు కనీసం దిమ్మలు కూడా ఏర్పాటు చేయలేదు. కొన్ని చోట్ల కుళాయిలను మురుగునీటి కాలువల మధ్యలోనే ఏర్పాటు చేశారు. పంచాయతీ పాలకులు పర్యవేక్షణ లేకపోవడం వల్లే ఈ పరిస్థితి దాపరించిందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. వీధి దీపాలు కూడా అక్కడక్కడ మాత్రమే వెలుగుతున్నాయని చెబుతున్నారు. దీని వల్ల రాత్రి సమయంలో ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేలా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



పనిచేయని మంచినీటి బోరు



ఇళ్ల మధ్య నిల్వ వున్న మురుగు

దోమలు విజృంభిస్తున్నాయి



ఇళ్ల మధ్యే మురుగునీరు నిల్వ ఉంటుంది. ఈగలు, దోమలు విపరీతంగా ఉన్నాయి. భరించలేనంత దుర్వాసన వెదజల్లుతోంది. ఇళ్లల్లో ఉండలేని పరిస్థితి నెలకొంది. మా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియడం లేదు.

– వడిశల పైడమ్మ, స్థానికురాలు

అధికారులు చర్యలు చేపట్టాలి



గ్రామంలోని సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలి. మురుగునీటి కాలువలు వినియోగించుకునేలా ప్రత్యామ్నాయం చూపాలి. పంచాయతీ పాలకులు దృష్టి సారించి సమస్య పరిష్కరించాలి.

– కట్టా గౌరీ, స్థానికురాలు

తాగి వాహనం నడిపిన వ్యక్తికి దేహశుద్ధి





టాటా సుమో, డ్రైవర్

వేపగుంట : మద్యం మత్తులో వాహనం నడిపి గందరగోళం సృష్టించిన ఓ వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉఉదయం ఏడు గంటల సమయంలో లక్ష్మీపురం నుంచి వస్తున్న ఓ టాటా సుమో వేపగుంట కూడలి నుంచి అప్పన్నపాలెం వైపు అతివేగంతో దూసుకెళ్లింది. డ్రైవర్ నాలుగు రోడ్ల కూడలి వద్ద బండిని ఒక్కసారిగా తిప్పాడు. ఈ క్రమంలో అక్కడ నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఇది గమనించిన ఆటో డ్రైవర్లు సుమోను వెంబడించి ఆపారు. డ్రైవర్ మద్యం తాగి ఉన్నాడని గుర్తించారు. దేహశుద్ధి చేసి పెందుర్తి పోలీసులకు అప్పగించారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోండి

వేపగుంట : ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రుణాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జోన్ 6 జడ్సీ నల్లి శివాజీ అన్నారు. నాయుడుతోట తులసీ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన రుణ మేళాలలో ఆయన పాల్గొన్నారు. ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు అధికారులు సమారు 200 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ బొజ్జ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటాద్రి ఆలయ హుండీ లెక్కింపు

పెందుర్తి : స్థానిక వెంకటాద్రి శిఖరంపై ఉన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలోని హుండీ లెక్కింపు గురువారం నిర్వహించారు. భక్తులు సమర్పించిన కానుకల ద్వారా వెంకటాద్రి ఆలయానికి రూ.2,20,918లు ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు జగన్నాథం, ఆలయ ఈవో బండారు ప్రసాద్, ఆలయప్రధానార్చకులు మహర్తి రామానుజుచార్యులు పాల్గొన్నారు.

1912కు కాల్ చేస్తే విద్యుత్ సమస్యకు పరిష్కారం

పెందుర్తి : వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే విద్యుత్ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కారామవుతాయని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) అధ్యక్షుడు విశ్రాంత జిల్లా జడ్జి డి.ధర్మారావు అన్నారు. పెందుర్తిలోని మండల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురువారం సీజీఆర్ఎఫ్ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా వినియోగదారుల నుంచి ఫిర్యాదుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఫోరం చైర్మన్ ధర్మారావు మాట్లాడుతూ 2016లో ఏర్పాటైన సీజీఆర్ఎఫ్ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంతో పాటు ఉభయగోదావరి జిల్లాలో విస్తరించిందన్నారు. ఐదేళ్లలో 65 శిబిరాలు నిర్వహించామన్నారు. ఫోరానికి 460 ఫిర్యాదులు అందగా అందులో 437 సమస్యలను పరిష్కరించామన్నారు. కొన్ని కేసుల్లో వినియోగదారులకు పరిహారం కూడా అందిందన్నారు. వినియోగదారుల సమస్యలపై విద్యుత్ అధికారులు స్పందించకపోతే ఫోరం నోటీసులు జారీ చేస్తుందన్నారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు లేకపోతే సిబ్బంది నుంచి ఫోరంకు కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. ఫోరం అందిస్తున్న సేవలపై అందరికీ అవగాహన అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బాలాజీ, పీవీ రమణారావు, బాలాజీప్రసాద్ పాండే, మండల ఏడీఈ బికె.నాయుడు పాల్గొన్నారు.



సదస్సులో పాల్గొన్న విశ్రాంత న్యాయమూర్తి ధర్మారావు

నగదు రహిత లావాదేవీలు చేసిన 12 మందికి సెల్‌ఫోన్లు

పెందుర్తి : చౌకధరల దుకాణంలో నగదు రహిత లావాదేవీలు నిర్వహించిన పెందుర్తి మండలం రాంపురానికి చెందిన 12 మంది మహిళలకు లాటరీలో సెల్‌ఫోన్ లభించింది. రాంపురం పంచాయతీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి 12 మంది మహిళలకు సెల్‌ఫోన్లు అందజేశారు. ఈసంద ర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి నారాయణరావు, పౌర సరఫరాల అధికారి లీల, ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికృష్ణ, వీఆర్వో సిరవరపు రమేష్ పాల్గొన్నారు.



సెల్‌ఫోన్ అందజేస్తున్న ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి

వంగలి రైతులకు పరిహారం చెల్లింపునకు ఏర్పాట్లు

సబ్బవరం రూరల్ : వంగలిలో పెట్రో వర్సిటీ ఏర్పాటుకు భూములిచ్చిన ఆరుగురు రైతులకు పరిహారం చెల్లించేందుకు ఏర్పాట్లు చేశామని ఉప తహసీల్దార్ ఆనంద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల 108 మంది రైతులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చేతులమీదుగా పరిహారం పంపిణీ చేశామన్నారు. అయితే 25మంది రైతుల పరిహారం విషయంలో కోర్టును ఆశ్రయించారని, వారిలో ఆరుగురు కేసును వదిలి పరిహారం తీసుకునేందుకు ముందుకొచ్చారన్నారు. రైతులు కర్రి సముద్రం, జెట్టి లక్ష్మి, బంగారయ్య, లంకె నర్సింహులు, అప్పికొండ సోంబాబు, కనుగుడి రవణమ్మకు సంబంధించి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తి చేశామని వారు బ్యాంకు ఖాతా వివరాలు ఇస్తే నగదు బదిలీ చేస్తామని చెప్పారు.

సినిమా గైడ్

నటరాజ్ పిక్చర్ ప్యాలెస్ (లక్ష్మీకాంతం)

స్క్రీన్ 1 : జయజానకీ నాయకా : 10.45 ; 1.45; 5.45, 8.45

స్క్రీన్ 2 : ఆనందో బ్రహ్మ – 10.45; 5.45, 1.45; 8.45

మట్టి ప్రతిమలనే పూజిద్దాం


బొమ్మలు అందజేస్తున్న గౌరీ సేవా సంఘం సభ్యులు


వినాయకుని బొమ్మలు పంపిణీ చేస్తున్న గణబాబు


విగ్రహాలు పంపిణీ చేస్తున్న పోతలనాయుడు

మల్కాపురం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ వినాయకుని మట్టి ప్రతిమలనే పూజించాలని ఎమ్మెల్యే పెతకంశెట్టి గణబాబు పిలుపునిచ్చారు. శ్రీహరిపురం ప్రధానరహదారి గురువారం ఆయన వినాయకుని మట్టి బొమ్మలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం పోలీసు స్టేషన్ సీఐ కేశవరావు, 47వ వార్డు టీడీపీ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు, నాయకులు శీరం పైడిరాజు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా విజ్ఞాన్ టాలెంట్ స్కూల్‌లో కూడా వినాయకుని మట్టి బొమ్మలు పంపిణీ చేశారు. అలాగే స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ వారు బొమ్మలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం పోలీసు స్టేషన్ సీఐ కేశవరావు, పీవీఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు పీవీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఏడీ జంక్షన్ : ఎన్ఏడీ కొత్తరోడ్డు పరిసర ప్రాంతాల్లో గురువారం వినాయక చవితి సందడి కనిపించింది. పూజా సామగ్రి కొనుగోలుకు వచ్చిన వారితో రహదారులు కిటకిటలాడాయి. పండుగ నేపథ్యంలో పూలు, పండ్లు ధరలు అమాంతం పెరిగిపోయాయి. యువకులు వీధుల్లో మండపాలు ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులు పలు మండపాలను పరిశీలించారు. పలు స్వచ్ఛంద సంస్థలు వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశాయి.


మట్టి బొమ్మలు పంపిణీ చేస్తున్న బొమ్మిడి రమణ


ప్రతిమలు పంపిణీ చేస్తున్న టాస్ సభ్యులు

గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో..

జిల్లా గౌరీ సేవా సంఘం సంయుక్త కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. మట్టి విగ్రహాలనే వినియోగించాలని ప్రచారం చేశారు. సుమారు వెయ్యి విగ్రహాలను పంపిణీ చేశారు.

సీతారామరాజునగర్ కాలనీలో..

జీవీఎంసీ 67వ వార్డు పరిధి సీతారామరాజునగర్ కాలనీలో టీడీపీ నగర కార్యదర్శి బొమ్మిడి రమణ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ జరిగింది. సుమారు 500 విగ్రహాలను పంపిణీ చేశారు.

ఆర్పీపేట : జీవిఎంసీ 41వార్డు టీడీపీ నేత పోతల నాయుడు ఆధ్వర్యంలో తుమ్మడిపాలెం, సుభాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో మట్టి విగ్రహాల పంపిణీ జరిగింది. సుమారు 500 విగ్రహాలను పంపిణీ చేశారు. టాలెంట్ ఆరిజన్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆశవానిపాలెం, సిద్దార్థనగర్ ప్రాంతాల్లో సుమారు వెయ్యి మట్టి ప్రతిమలు పంపిణీ చేశారు. ప్రముఖ న్యాయవాది మళ్ల చక్రవర్తి ఇంటింటికీ వెళ్లి బొమ్మలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ శ్రీనివాస్, హరినారాయణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తాగి వాహనం నడిపిన వ్యక్తికి దేహశుద్ధి


టాటా సుమో, డ్రైవర్

విశాఖపట్నం : మద్యం మత్తులో వాహనం నడిపి గందరగోళం సృష్టించిన ఓ వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం ఉఉదయం ఏడు గంటల సమయంలో లక్ష్మీపురం నుంచి వస్తున్న ఓ టాటా సుమో వేపగుంట కూడలి నుంచి అప్పన్నపాలెం వైపు అతివేగంతో దూసుకెళ్లింది. డ్రైవర్ నాలుగు రోడ్ల కూడలి వద్ద బండిని ఒక్కసారిగా తిప్పాడు. ఈ క్రమంలో అక్కడ నిలబడి ఉన్న ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఇది గమనించిన ఆటో డ్రైవర్లు సుమోను వెంబడించి ఆపారు. డ్రైవర్ మద్యం తాగి ఉన్నాడని గుర్తించారు. దేహశుద్ధి చేసి పెందుర్తి పోలీసులకు అప్పగించారు.

బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోండి

విశాఖపట్నం : ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న రుణాలను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జోన్ 6 జడ్సీ నల్లి శివాజీ అన్నారు. నాయుడుతోట తులసీ కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించిన రుణ మేళాలలో ఆయన పాల్గొన్నారు. ఎస్‌బీఐ, ఆంధ్రాబ్యాంకు అధికారులు సమారు 200 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ బొజ్జ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

హాకీ చాంపియన్ పోర్టు హైస్కూల్



ట్రోఫీ అందుకుంటున్న పోర్టు హైస్కూల్ జట్టు సభ్యులు

విశాఖపట్నం (స్పోర్ట్సు): ఫ్రెండ్స్ హాకీ అసోసియేషన్ నిర్వహించిన 28వ వీబీ నాయుడు స్మారక హాకీ టోర్నీలో పోర్టు హైస్కూల్ చాంపియన్‌గా నిలిచింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రన్నరప్ స్థానాన్ని దక్కించుకున్నది. ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో గురువారం జరిగిన ఫైనల్స్‌లో పోర్టు హైస్కూల్ 2-0 గోల్స్ తేడాతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై గెలుపొంది వీబీ నాయుడు స్మారక ట్రోఫీని సొంతం చేసుకుంది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి ద ఒలింపిక్ సంఘం విశాఖ అధ్యక్షుడు టీఎన్ఆర్.ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ స్పోర్ట్సు ఆఫీసర్ ఎంఎన్.కుమార్, డీఎస్‌డీవో జూన్ గ్యాలియట్, ఫ్రెండ్ హాకీ అసోసియేషన్ ప్రతినిధులు రవిశంకర్, సాయికుమార్, పీటర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

1912కు కాల్ చేస్తే విద్యుత్ సమస్యకు పరిష్కారం

పెందుర్తి : వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే విద్యుత్ సంబంధిత సమస్యలు తక్షణమే పరిష్కారామవుతాయని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సీజీఆర్ఎఫ్) అధ్యక్షుడు విశ్రాంత జిల్లా జడ్జి డి.ధర్మారావు అన్నారు. పెందుర్తిలోని మండల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురువారం సీజీఆర్ఎఫ్ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా వినియోగదారుల నుంచి ఫిర్యాదుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఫోరం చైర్మన్ ధర్మారావు మాట్లాడుతూ 2016లో ఏర్పాటైన సీజీఆర్ఎఫ్ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నంతో పాటు ఉభయగోదావరి జిల్లాలో విస్తరించిందన్నారు. ఐదేళ్లలో 65 శిబిరాలు నిర్వహించామన్నారు. ఫోరానికి 460 ఫిర్యాదులు అందగా అందులో 437 సమస్యలను పరిష్కరించామన్నారు. కొన్ని కేసుల్లో వినియోగదారులకు పరిహారం కూడా అందిందన్నారు. వినియోగదారుల సమస్యలపై విద్యుత్ అధికారులు స్పందించకపోతే ఫోరం నోటీసులు జారీ చేస్తుందన్నారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు లేకపోతే సిబ్బంది నుంచి ఫోరంకు కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. ఫోరం అందిస్తున్న సేవలపై అందరికీ అవగాహన అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు బాలాజీ, పీవీ రమణారావు, బాలాజీ ప్రసాద్ పాండే, మండల ఏడీఈ బికె.నాయుడు తదితరులు పాల్గొన్నారు.


సదస్సులో పాల్గొన్న విశ్రాంత న్యాయమూర్తి ధర్మారావు

మండపాల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

గోపాలపట్నం : చవితి ఉత్సవాల్లో భాగంగా మండపాల నిర్వాహకులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలపై గోపాలపట్నం పోలీసులు ఆటోలో ప్రచారం చేశారు. లౌడ్ స్పీకర్లు వాడోద్దని, రాత్రి వేళల్లో మండపం వద్ద ఎవరో ఒకరు ఉండాలని, అశ్లీల నృత్యాలు, డబ్బు వసూలు చేపట్టవద్దని సూచించారు. నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు.

ప్రచారం చేస్తున్న పోలీసులు →



ప్రేమించి మోసం చేసిన యువకుడిపై ఫిర్యాదు

విశాఖపట్నం: ప్రేమించి, పెళ్లి చేసుకుంటానని నమ్మించి ఇప్పుడు వివాహం చేసుకోవడానికి నిరాకరిస్తున్న యువకుడిపై ద్వారకా పోలీసుస్టేషన్‌లో యువతి ఫిర్యాదు చేసింది. సీతంపేటకు చెందిన యువతికి నరేష్ అనే యువకుడితో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. నరేష్ ఆ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా లోబర్చుకున్నాడు. ఇక అప్పటి నుంచి తప్పించుకు తిరుగుతున్నాడు. వివాహం చేసుకోమని యువతి నరేష్ ఇంటికి వెళ్లి అడుగగా, నిరారకరించాడడమే కాకుండా బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో ఆ యువతి పోలీసు కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. ఈ కేసును ద్వారకా పోలీసులకు బదాలయించడంతో ఆమె ద్వారకా పోలీసు స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది.

అసభ్య సందేశాలు పంపుతున్న వ్యక్తిపై ఫిర్యాదు

విశాఖపట్నం: అసభ్యకర సందేశాలు పంపుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కంచరపాలెం గోకుల్ నగ ర్ చెందిన దీక్షా అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు సందీప్ అనే యువకుడిపై కేసు నమోదు చేశామని కంచరపాలెం ఎస్ఐ పి.సూర్యనారాయణ తెలిపారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గాజువాక	9985411180	ఉక్కుటౌన్‌షిప్	9966240100
గాజువాక టౌన్	9985411688	అగనంపూడి	9160903339
కూర్మన్నపాలెం	9246673446	పెదగంట్యాడ	7386962447
అక్కిరెడ్డిపాలెం	9618114765	ఆటో నగర్	9030939948




మార్కెట్‌లో పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళలు



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న కొత్తగాజువాక మార్కెట్

మార్కెట్‌లో చవితి సందడి

కొనుగోలుదారుల కోలాహలం ● చుక్కలనంటిన ధరలు



పండ్లు కొనుగోలు చేస్తున్న మహిళ

గాజువాక టౌన్: వినాయక ఉత్సవానికి పూజా సామగ్రి కొనుగోలుదారులతో కొత్తగాజువాక మార్కెట్ గురువారం కిటకిట లాడింది. పూజాసామగ్రి ధరలు చుక్కలనంటడంతో కొనుగోలుదారులు అవాక్కయ్యారు. అరటి పండ్లు పెడ రూ.60, కొబ్బరికాయ రూ.30, ఇతర రకరకాల పండ్లు రెట్టింపు ధరలకు విక్రయించారు. పూల ధరలు కూడా డజన్ రూ.50లకు చేరుకున్నాయి. అధిక ధరలకు విక్రయించినప్పటికీ పండుగ కావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో కొనుగోలు చేశారు. సాయంత్రానికి భారీగా జనాలు తరలిరావడంతో కొత్తగాజువాక జంక్షన్, కణితిరోడ్డు, గాజువాక మెయిన్ రోడ్డు కొనుగోలుదారులతో కిటకిటలాడింది. తీవ్ర ట్రాఫిక్ సమస్య ఏర్పడింది.

దీంతో ట్రాఫిక్ సీఐ రమణ భారీవాహనాలను వేరొక మార్గం గుండా తరలించారు. కాగా.. ఉత్సవ ఏర్పాట్లతో వీధులు సందడిగా మారాయి. మంటపాలను ఆకర్షణీయంగా తర్చిదిద్దేందుకు నిర్వాహకులు పోటీపడుతున్నారు.

మట్టి ప్రతిమలకు డిమాండ్

ఆటోనగర్: మట్టి విగ్రహాలను పూజించాలని చేస్తున్న విస్తృత ప్రచారం సత్ఫలితాలను ఇస్తోంది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల మాదిరిగానే వివిధ భంగిమల్లో మట్టి ప్రతిమలు లభ్యమవుతుండడంతో భక్తులంతా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేస్తున్న భారీ వినాయక ప్రతిమలు కూడా ఇదే తరహాలో తయారు చేసుకునేలా నిర్వాహకులలో స్పందన తీసుకురాగలిగితే గణేశ ఉత్సవాల సందర్భంగా ఏర్పడుతున్న పర్యావరణంపై పట్టు సాధించినట్లు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

● **పెదగంట్యాడ:** హెచ్‌బీ కాలనీ శ్రీఉమారామలింగేశ్వరాలయంలో గురువారం విశ్వహిందూపరిషత్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.కార్యక్రమంలో రావు, అద్దంకి రాఘవాచార్యులు, తులసీదాస్, ఉరుకూటి అప్పారావు, రవిశర్మ, రమణ తదితరులు పాల్గొన్నారు.

● **అక్కిరెడ్డిపాలెం:** ఆంజనేయస్వామి ఆలయం వద్ద రోటరీ క్లబ్ కార్యదర్శి అదుపురెడ్డి గోవిందరావు, టీడీపీ నేతలు శీరం రాజేష్, అలమండ రాజు, ఎస్.గోపాలరాజు మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు.



పూజా సామగ్రి కొనుగోలు చేస్తున్న మహిళ



పండ్లు, చెరకు



సందడి షురూ..

పెదగంట్యాడ: స్థానిక పరిసర ప్రాంతాల్లో ఎక్కడికక్కడే మండపాలు ఏర్పాటు చేశారు. కొంతమంది నిర్వాహకులు విగ్రహాలను గురువారమే మండపాలకు తరలించారు.



వాహనదారులు నిబంధనలు పాటించాలి

అగనంపూడి: రహదారి భద్రత నిబంధనలు పాటించాలని భద్రత మొబైల్ వాహనం ఎస్ఐ కేవీ స్వామి పేర్కొన్నారు. అగనంపూడి టోల్‌గేట్ వద్ద ఆటో డ్రైవర్లు, వాహనదారులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై గురువారం అవగాహన కల్పించారు.

'గాజువాక యూత్'కు బ్లడ్ బ్యాంక్ అవార్డు



అవార్డు అందజేస్తున్న వరుణ్‌తేజ్

గాజువాక టౌన్: గాజువాక చిరంజీవి యూత్ అసోసియేషన్ అత్యధికంగా రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకుగాను చిరంజీవి బ్లడ్ బ్యాంకు అవార్డుకు ఎంపికైంది. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సినీ హీరో వరుణ్‌తేజ్ ఈ అవార్డును అందజేశారు.

ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా ప్రభుత్వ పాలన: పల్లా

కూర్మన్నపాలెం: ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. అప్పికొండ కాలనీలోన రూ.20 లక్షలతో నిర్మించిన అత్యాధునిక సామాజిక భవనాన్ని గురువారం పల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ టీడీపీ అధికారంలోని వచ్చాక ఈ ప్రాంతం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిందన్నారు. మాజీ కార్పోరేటర్ గొర్లె వెంకునాయుడు మాట్లాడుతూ ఉక్కు ఉద్యోగుల ఆర్-కార్డుల సమస్యలు, ఇళ్ల రిజస్ట్రేషన్‌ల సమస్యలను పరిష్కరించిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు బొండా జగన్, పెంటారావు, దుప్పాడ.సన్యాసిరావు, పెంటయ్య, బెల్లంకొండ రాజన్‌రాజు, లక్ష్మణరావు, చిన్నంనాయుడు, రాంబాబు, నాగభూషణం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా

కార్మిక సమస్యలు పరిష్కరించాలంటూ ఆందోళన

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ సీఈడీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం విభాగం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉక్కు అఖిలపక్ష కార్మిక నాయకులు మాట్లాడుతూ కార్మికులు పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. భద్రత లేకుండా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం విభాగాధిపతితో సమావేశమై సమస్యలపై చర్చించారు.

కార్యక్రమంలో నాయకులు పాండే, కన్నబాబు, బొడ్డు పైడిరాజు, యేల్లేటి శ్రీనివాసరావు, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

కన్య స్క్రీన్ 1: ఫిదా
స్క్రీన్-2: వివూరం
శ్రీకన్య స్క్రీన్-3: ఆనందో బ్రహ్మ
విశేష్: ప్రతిక్షణం;
లక్ష్మి: అర్జున్ రెడ్డి
లక్ష్మీకాంత్: నిన్ను కోరి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): అర్జున్‌రెడ్డి
అరుణ(పెదగంట్యాడ): వివేకం
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): వివేకం
ఎస్‌వీసి లిఖిత (శ్రీహరిపురం): వివేకం
ఎస్‌టీబీఎల్ స్క్రీన్1: నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); స్క్రీన్2: ఆనందోబ్రహమ (2 షోస్), అరున్‌రెడ్డి (2 షోస్) స్క్రీన్3: వివేకం

చవితి బజార్‌లో 'ధరల' దోపిడీ

అన్నింటి రేట్లు ఆకాశయానం...రైతుబజార్‌లోనూ తప్పని మోత...బహిరంగ మార్కెట్లో రెట్టింపు...తప్పని పరిస్థితుల్లో కొనుగోలు...రంగుల విగ్రహాలకు తగ్గిన మార్కెట్

ఎంవీపీ కాలనీ/ఆరిలోవ: చవితి మార్కెట్లు టకిటలాడాయి. శుక్రవారం వినాయక పూజకు కావాల్సిన పూజా సామగ్రి, విగ్రహం ఇతరత్రా కొనుగోలుకు వచ్చిన వారితో ఎక్కడికక్కడ రద్దీ నెలకొంది. ఎంవీపీ రైతుబజార్ కొత్త సినిమా రోజును తలపించింది. వినియోగదారు లతో కిటకిటలాడింది. రైతుబజార్ పరిసరాలు జనమయమయ్యాయి. డబ్బుల్ రోడ్డులో ట్రాఫిక్‌కు పలు మార్లు అంతరాయం కలిగింది. రోడ్డుకు ఇరువైపులా తాత్కాలిక దుకాణాలు వెలియడంతో మరింత సమస్య అయింది. ఆరిలోవ మార్కెట్‌లో జనసందోహం కనిపించింది. ఇదే అదనుగా వ్యాపారులు ధరలు పెంచి సొమ్ము చేసుకున్నారు. ఆశ్చర్యకరంగా ఈసారి వినాయక విగ్రహాలకు మాత్రం డిమాండ్ కనిపించలేదు. పర్యావరణ ప్రేమికులుమట్టివిగ్రహాల వాడకంపై ప్రచారం చేస్తుండడం, పలు సంస్థలు మట్టి విగ్రహాలను పంపిణీ చేయడంతో రంగులద్దిన విగ్రహాలు కొనేవారు అరుదయ్యారు. దీంతో విగ్రహాలు అమ్మేవారు డీలాపడ్డారు. కానీ, పూలు, పండ్లు, పత్రి, చివరికి పాలవెల్లి అమ్ముకున్నవారు భారీగా లాభాలార్జించారు. రైతుబజార్‌లో ఏ కాయ అయినా చిన్నది రూ.5, పెద్దది రూ.10లకు అమ్మగా, బజార్‌బయటు ఇందుకు రెట్టింపు ధరలకు అమ్మారు. ఏపిల్స్ డజను రూ.150 నుంచి రూ.250 వరకు పలికాయి.


రైతుబజార్‌లో వెలగ కాయలు, పూల ధరలు తెలిపే బోర్డు

ద్రాక్ష కిలో రూ.240 అమ్మారు. వినాయక పూజకు 21 రకాల పత్రి వినియోగిస్తారు. మార్కెట్‌లో 7 నుంచి 8 రకాల పత్రి ఒక కట్టగా కట్టి రూ.10 చొప్పున విక్రయించారు. పది రకాల పత్రి కట్ట రూ.20 విక్రయించారు. గరిక ప్రత్యేకంగా కట్టకట్టి రూ.5 విక్రయించారు. పూలధరలు ఆకాశయానం చేశాయి. అరటి పండ్లు డజను రూ.60 నుంచి రూ.100 మధ్య అమ్మి సొమ్ము చేసుకున్నారు. కొబ్బరి కాయలు రూ.17 అమ్మగా, బహిరంగ మార్కెట్‌లో రూ.20 అమ్మారు. కాగా, రైతుబజార్‌లో రద్దీతో జేబు దొంగలు చెలరేగిపోయారు. నలుగురి సెల్‌ఫోన్లు, ఇద్దరి బంగారు ఆభరణాలు అపహరించారు. ఇక ఆరిలోవ మార్కెట్‌లో ధరలకు రెక్కలొచ్చాయి. సంపంగి పువ్వు రూ.10, బంతి నాలుగు పూలు రూ.10, మామిడి కొమ్మ రూ.10, కొబ్బరి కాయ రూ.20 నుంచి రూ.30 అమ్మారు. అరటి పండ్లు చిన్నవి డజను 45 రూపాయలపైమాటే పలికింది. పాలవెల్లి రూ.20 చొప్పున అమ్మారు. ధర ఎంత చెప్పినా వినియోగదారులు మారుమాటాడకుండా కొనుగోలు చేయడంతో వ్యాపారులు దోపిడీకి పాల్పడ్డారు. ఆరిలోవ మార్కెట్ రోడ్డు కిటకిటలాడింది. ఆదర్శనగర్, రవీంద్రనగర్, పెదగదిలి జంక్షన్‌లలోనూ జోరుగా వ్యాపారం సాగింది.

మార్కెటింగ్ ఏడీ తనిఖీలు

వినాయక చవితి నేపథ్యంలో రైతుబజార్‌లో ధరలు అదుపు తప్పకుండా మార్కెటింగ్ శాఖ పర్యవేక్షించింది. ఆ శాఖ ఏడీలు కాళేశ్వరరావు, సత్యనారాయణలు బజార్‌లోని దుకాణాలను సందర్శించి వ్యాపారులతో మాట్లాడారు. ధరలు పెంచి అమ్మవద్దని ఆదేశించారు. ధరలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఎస్టేట్ అధికారి లింగమూర్తి, సహాయకుడు ప్రతాప్‌లకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.


కొనుగోలుదారులతో రద్దీగా ఉన్న ఎంవీపీ రైతుబజార్


ఆరిలోవ మార్కెట్‌లో వినియోగదారులు


పూల వ్యాపారులతో మాట్లాడుతున్న మార్కెటింగ్‌శాఖ ఏడీ

1న మెగా రక్తదాన శిబిరం

ఎంవీపీ కాలనీ: ఆంధ్ర విశ్వ విద్యాలయంలో సెప్టెంబర్1న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు వీసీ జి.నాగేశ్వరరావు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ గురువారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రక్తం కొరత తీర్చాల్సిన బాధ్యత అందరిదన్నారు. అందుకే ఏటా వర్సిటీ విద్యార్థులు, ఉద్యోగులను భాగస్వాములను చేస్తూ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు, ఏయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఎన్.ఎ.డి.పాల్, పలువురు ఆచార్యులు పాల్గొన్నారు.

'జీవీఎంసీ పరిధిలో అక్రమార్కులపై చర్యల్లేవు'

ఆశీల్‌మెట్ట: జీవీఎంసీ పరిధిలో పలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకోవడం లేదని మానవ హక్కుల కౌన్సిల్ కార్యదర్శి శ్యామ్ ప్రసాద్ ఆరోపించారు. హోటల్ మేఘాలయలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక పర్యవేక్షణలో క్షేత్రస్థాయిలో అక్రమ కట్టడాలను తొలగించే వారని, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. నగరంలో 60 శాతం అపార్ట్‌మెంట్లు పరిమితులకు మించి కట్టినా చట్టపరమైన చర్యలు కరువవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పి.పెంటారావు, ఎన్.నాగమణి, చింతాడ సూరి, జి.అప్పారావు, జాన్‌విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు కూల్చివేతకు నిరసనగా సీపీఎం ధర్నా


ధర్నా చేస్తున్న సీపీఎం క్యాడర్

ఆరిలోవ: ప్రభుత్వ స్థలం అంటూ నిరుపేదల ఇల్లు కూల్చి వేయడం దుర్మార్గమని సీపీఎం ధ్వజమెత్తింది. బీఎన్ నగర్‌లో రేకుల షెడ్డును చిన గదిలి రెవెన్యూ సిబ్బంది బుధవారం కూల్చివేయడాన్ని నిరసిస్తూ సీపీఎం నాయకులు, కార్యకర్తలు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నగర కార్యదర్శి గంగారావు మాట్లాడుతూ భూపోరాటం చేసి జైలుకు వెళ్లి నిరుపేదలకు సీపీఎం ఎప్పుడో స్థలాలు కేటాయించిందని, ఆ స్థలం ఇప్పుడు ప్రభుత్వానిది అనడం విడ్డూరంగా ఉందన్నారు. దళితులైన చిట్టిరాణి దంపతుల ఇల్లు హుద్‌హుద్ తుఫాన్ సమయంలో కూలిపోయిందని, ఆర్థిక పరిస్థితి అనుకూలించక వారిప్పటి వరకు కట్టుకోలేదని చెప్పారు. ఇప్పుడు కట్టుకుంటే ఆక్రమణ స్థలం అంటూ కూల్చివేయడం దారుణమన్నారు. ప్రజాసంక్షేమానికి పాటుపడాల్సిన ఎమ్మెల్యే వెలగపూడి అధికారులను నిరుపేదలపైకి ఉసిగొల్పడం సరికాదన్నారు. రెవెన్యూ అధికారులు తిరిగి ఇల్లు నిర్మించే వరకు తమ ఉద్యమం ఆగదని తెలిపారు. అనంతరం చినగదిలి రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చిట్టిరాణి, వరదరాజు, ఐద్వా నాయకురాలు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకులు


మంత్రి లోకేష్‌తో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు

ఎంవీపీ కాలనీ: నగర పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఐటీ, పంచాయతీరాజ్ శాఖామాత్యులు నారా లోకేష్‌ను టీఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త దాసరి శ్యామ్‌చంద్రశేషు ఆధ్వర్యంలో పలువురు నాయకులు కలిశారు. మంత్రి పదవి చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధికి, విశాఖపట్నం అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు. దక్షిణాసియాలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో డేటా సెంటర్ ఏర్పాటు చేయడం పట్ల మంత్రి వద్ద హర్షం వెలిబుచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను యువతకు అవగాహన కల్పించాలని మంత్రి నారా లోకేష్ వారిని ఆదేశించినట్లు శేషు తెలిపారు. ఈ కార్యక్రమంలోప్రణవ్ గోపాల్, బాలాజి, ముజాహిద్, వినోద్, శివ, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ వినాయక దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు

విశాఖకల్చరల్: రాష్ట్ర రహదారిని ఆనుకుని ఉన్న ఆంధ్రజ్యోతి కార్యాలయం పక్కన ఉన్న లక్ష్మీవినాయక స్వామిదేవాలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఈనెల 25 నుంచి సెప్టెంబరు 2 వరకు బాలానంద శివాచార్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు గురుపాదసేవా సమితి ప్రతినిధి తెలిపారు. శుక్రవారం ఉదయం 4గంటలకు సుప్రభాతసేవ, మధ్యాహ్నం 1 గంట నుంచి 2గంటల వరకు అన్నదానం, సాయంత్రం రేడియో, టీవీ కళాకారులు జి.నారాయణ నాదస్వరం కచేరి ఉంటుందన్నారు.

25న మనో రంజని సంగీత పాఠశాలకు చెందిన గుడిమెట్ల శారద బృందం సంగీత కచేరి, 26న చైతన్య సోదరుల అన్నమాచార్య సంకీర్తన, 27న నటరాజ్ మ్యూజిక్, డాన్స్ అకాడమీ కూచిపూడి నృత్యప్రదర్శన, 28న జెజినారాయణ హరికథా గానం ఉంటుందన్నారు. 29, 30న రామకృష్ణానంద ఆధ్యాత్మిక ప్రవచనం, 31న నిష్టల కృష్ణవేణి వీణానాదం, 1న విద్యాధరి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ జగదాంబ బృందంతో కర్ణాటక సంగీత కచేరి ఉంటుందన్నారు. 2న పురాణ ఇతిహాసాలపై క్విజ్ పోటీలు, కె.శ్రీనివాస్ మిమిక్రీ ప్రదర్శన ఉంటాయన్నారు. కార్యక్రమాలకు ఎంపీ రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారని తెలిపారు.


కిటకిటలాడుతున్న పూర్ణామార్కెట్ రోడ్డు


దొండపర్తి మార్కెట్ వద్ద సందడి

అంతటా చవితి సందడి

వన్‌టౌన్: వినాయక చవితి నేపథ్యంలో నగరంలోని పలు మార్కెట్లు కిటకిటలాడాయి. కొనుగోలుదారులతో సందడిగా మారాయి. శుక్రవారం వినాయక చవితిని పురస్కరించుకుని పూజా ద్రవ్యాల కొనుగోలులో నగరవాసులు బిజీ అయ్యారు. పూజా సామగ్రి ధరలు అమాంతం పెరగడంతో వినియోగదారుల జేబుకు చిల్లుపడింది.

ట్రాఫిక్‌కు అంతరాయం

వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో పూజా సామగ్రి కోసం నగరవాసులు పూర్ణామార్కెట్, కురుపాం మార్కెట్‌కు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. దీంతో వన్‌టౌన్ ప్రాంతం రద్దీగా మారింది. జగదాంబ జంక్షన్ నుంచి పాతపోస్టాఫీస్ వరకు రహదారికి ఇరువైపులా చిరు వ్యాపారులు పూజా ద్రవ్యాలు విక్రయించారు. దీంతో ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏ ర్పడింది. బుధవారం ఉదయం నుంచి రద్దీ ఉన్నప్పటికీ సాయంత్రానికి రద్దీ మరింత ఎక్కువ కావడంతో ట్రాఫిక్ పోలీసులు వాహనాలను దారి మళ్లించారు.

రామకృష్ణా రైతుబజార్‌లో..

జ్ఞానాపురం : వినాయక చవితి నేపథ్యంలో మార్కెట్లు గురువారం కిటకిటలాడాయి. పూజా సామగ్రి కొనుగోలుకు వినియోగదారులు అధిక సంఖ్యలో రావడంతో రామకృష్ణా జంక్షన్ వద్ద ఉన్న రైతుబజార్ కిక్కిరిసిపోయింది. కొన్ని ప్రాంతాల్లో స్వల్పంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఈ రైతు బజార్‌కు నగర శివారు ప్రాంతాలైన చింతల అగ్రహారం, పొర్లుపాలెం, అచ్యుతాపురం మండలం, పెందుర్తి తదితర ప్రాంతాల నుంచి వినాయక చవితి పూజలకు అవసరమైన పత్రీ, ఇతర పూజాసామగ్రిని రైతులు తరలించారు. ఇతర మార్కెట్లతో పోలిస్తే ఇక్కడ ధరలు అందుబాటులో ఉంటాయనే ఉద్దేశంతో కొనుగోలుదారులు అధిక సంఖ్యలో ఇక్కడికి రావడంతో సందడి నెలకొంది. అల్లిపురం, దొండపర్తి, నెహ్రూబజారు, రైల్వే న్యూకాలనీ, జ్ఞానాపురం, కంచరపాలెం తదితర ప్రాంతాల మార్కెట్లు కూడా రద్దీగా కనిపించాయి.


రామకృష్ణా జంక్షన్ రైతు బజార్ వద్ద..


వినాయక ప్రతిమతో యువకులు

దొండపర్తిలో...

దొండపర్తి: స్థానిక మార్కెట్లు వినియోగదారులతో కిటకిటలాడాయి. వినాయక ప్రతిమలు, పూజా సామగ్రి, పండ్ల విక్రయాలతో సందడిగా మారాయి. దొండపర్తి రహదారిపై కొద్ది సేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గతేడాది కన్నా ఈ ఏడాది పూజా సామగ్రి ధరలు పెరగడంతో కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేశారు.


విజేత జట్టు పోర్టు హైస్కూల్‌కు ట్రోఫీ అందజేస్తున్న దృశ్యం

హాకీ చాంపియన్ పోర్టు హైస్కూల్

రన్నరప్‌గా వైజాగ్ స్టీల్‌ప్లాంట్

విశాఖపట్నం (స్పోర్ట్సు): ఫ్రెండ్స్ హాకీ అసోసియేషన్ నిర్వహించిన 28వ వీబీ నాయుడు స్మారక హాకీ టోర్నీలో పోర్టు హైస్కూల్ చాంపియన్‌గా నిలిచింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ రన్నరప్ స్థానాన్ని దక్కించుకున్నది. ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో గురువారం జరిగిన ఫైనల్స్‌లో పోర్టు హైస్కూల్ 2-0 గోల్స్ తేడాతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్ గెలుపొంది వీబీ నాయుడు స్మారక ట్రోఫీని సొంతం చేసుకున్నది. టోర్నీ ముగింపు కార్యక్రమానికి ద ఒలింపిక్ సంఘం విశాఖ శాఖ అధ్యక్షుడు టీఎస్ఆర్.ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ స్పోర్ట్సు ఆఫీసర్ ఎంఎస్.కుమార్, డీఎస్‌డీవో జూన్ గ్యాలియట్, ఫ్రెండ్ హాకీ అసోసియేషన్ ప్రతినిధులు రవిశంకర్, సాయికుమార్, పీటర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థినికి పరామర్శ

మహారాణిపేట: తీవ్ర రక్తహీనతతో బాధపడుతున్న నర్సింగ్ విద్యార్థినిని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున్ గురువారం పరామర్శించారు. కేజీహెచ్ నర్సింగ్ విద్యార్థిని తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెకు ప్రత్యేక వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. ఆమెకు మెరుగైన చికిత్స అందించాలని సూపరింటెండెంట్ సూచించారు. ఆయన వెంట ఆర్ఎంవో డాక్టర్ శాస్త్రి, డాక్టర్ సాధన ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప జన్మనక్షత్ర పూజలు

అల్లిపురం: శ్రీఅయ్యప్ప షిర్డీసాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం అల్లిపురం సమీపాన ఉన్న శ్రీకోదండరామాలయ ఆవరణలో అయ్యప్ప జన్మనక్షత్ర పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అర్చనలు, అభిషేకాలు జరిపారు.


పర్యావరణ ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పర్యావరణంపై అవగాహన ర్యాలీ

జగదాంబ సెంటర్: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాస్టర్ మైండ్స్ ప్రిన్సిపాల్ సీహెచ్ అంజిరెడ్డి అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో గురువారం పర్యావరణంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలని అవగాహన కల్పించారు. డాబాగార్డెన్స్ నుంచి సరస్వతి పార్కు, జగదాంబ లేపాక్షి వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో సంస్థ అకడమిక్ ప్రిన్సిపాల్ హనుమంతరావు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో షిర్డీసాయి పల్లకీ ఉత్సవం

అల్లిపురం: స్థానిక వైర్‌లెస్‌కాలనీ శ్రీకోదండరామాలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం షిర్డీసాయి పల్లకీ తిరువీధి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఊరేగించారు.


వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న యునిసెఫ్ ప్రతినిధి ప్రసూన్స్

బాలికలకు పౌష్టికాహారం అందించాలి

దొండపర్తి, ఆగస్టు 24: కౌమార దశలో ఉన్న బాలికలకు పౌష్టికాహారం అందిస్తే ఆరోగ్యంగా ఉంటారని విజయనగరం జిల్లా ఆర్ఎన్ఎంహెచ్ కన్సల్టెంట్ డాక్టర్ చైతన్య బాలికల తల్లిదండ్రులకు సూచించారు. యునిసెఫ్, ఆంధ్రా యూనివర్శిటీ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం లీలామహల్ జంక్షన్‌లోని ఓ హోటల్‌లో హెల్త్, న్యూట్రిషియన్ పేరిట వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తినే ఆహారంలో పోషకాలు లేకపోతే వివిధ రకాల వ్యాధులు సంభవించే అవకాశం ఉందన్నారు. అదే విధంగా నెలలు నిండని గర్భిణులకు ప్రసవం అయితే శిశువులు మరణించే అవకాశం ఉందని చెప్పారు. అల్పాహారం, ఆహారం తీసుకున్న తరువాత ఐరన్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఏయూ జర్నలిజం విభాగం ప్రొఫెసర్ డీవీ మూర్తి మాట్లాడుతూ దేశంలోని బాలికల భవిష్యత్తును బాగు చేసేందుకు ఇటువంటి వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి ప్రసూన్స్ పాల్గొన్నారు.

గెడ్డల్లో పారిశుధ్యం పట్టదా?

గెడ్డల్లో పేరుకుపోతున్న చెత్తా, చెదారం

పూడికల తొలగింపులో సిబ్బంది నిర్లక్ష్యం

గెడ్డల మరమ్మతులో అలసత్వం

దోమలు వృద్ధి చెందుతున్నాయంటూ స్థానికుల ఆందోళన



శంకుస్థాపన చేసి మూడు నెలలు గడిచినా మరమ్మతులకు నోచుకోని జాషువానగర్ గెడ్డ

కంచరపాలెం: జీవీఎంసీ 36వ వార్డు జాషువానగర్ ప్రధాన గెడ్డకు మరమ్మతులు చేపట్టడంలో అధికారుల అలసత్వంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రోడ్డును ఆనుకుని ఉన్న ప్రధాన గెడ్డకు రక్షణ గోడ శిథిలం కావడంతో ప్రమాదకరంగా మారింది. ఈనేపథ్యంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుకు పలుమార్లు సమస్యను వివరించగా స్పందించిన ఎమ్మెల్యే గెడ్డకు రిటైనింగ్ వాల్ తోపాటు ఇతర మరమ్మతు పనుల కోసం దాదాపు రూ.20లక్షల నిధులను కేటాయించారు. మూడు నెలల కిందట స్వయంగా ఎమ్మెల్యే శంకుస్థాపన కూడా చేశారు. శంకుస్థాపన జరిగి మూడు నెలలు గడుస్తున్నా నేటి వరకు పనులను ప్రారంభించకపోవడంపై జాషువానగ్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది ప్రజలు సతమతమవుతున్న సమస్యలపై అధికారులు, నాయకులు స్పందించే తీరు ఇదేనా అంటు వాపోతున్నారు. గెడ్డకు రక్షణ లేకపోవడంతో పక్కనే రోడ్డుపై వెళ్తున్న వాహనాలు గెడ్డలోకి జారిపడుతున్నాయి. అంతే కాకుండా దోమలు,పురుగులు గృహాల్లోకి చేరి రాత్రి వేలలో కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి జాషువానగర్ గెడ్డకు తక్షణమే మరమ్మతులు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

జ్యోతినగర్ గెడ్డలో పేరుకున్న వ్యర్థాలు

మర్రిపాలెం: జీవీఎంసీ 40వ వార్డులోని లక్ష్మీనగర్, మహారాణివీధి, శివనగర్ కాలనీలలో వారంలో రోజులలో పలుమార్లు వర్షం కురవడంతో ఎగువప్రాంతాలనుంచి



గెడ్డలో పేరుకుపోయిన వ్యర్థాలు

వచ్చిన వ్యర్థాలు గెడ్డల్లో పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోకపోవడంతో జీవీఎంసీ 40వ వార్డు మర్రిపాలెంలోని పలుకాలనీలలో ప్రజలు జ్వరాలబారిన పడుతున్నారు. వార్డు పరిధిలోని గెడ్డలకు ఆనుకొని ఉన్నకాలనీలవారు రోగాలబారిన పడుతున్నారు. వార్డు పరిధిలోని కాలనీలలో గెడ్డల్లో పూడికలు సక్రమంగా తొలగించకపోవడంతో మురుగునీరు, చెత్త గెడ్డల్లో పేరుకుపోతున్నాయి. దీంతో దోమలు, పురుగులు, కీటకాలు వృద్ధి చెంది సమీపంలోని ఇళ్లలోకి వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీంతో జ్వరాలు వ్యాపిస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని గెడ్డల్లో పూడికలు తొలగించి దోమలు, పురుగులు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని గెడ్డలకు ఆనుకొని నివాసం ఉంటున్న వారు కోరుతున్నారు.

గెడ్డలోనుంచి తీశారు..
రోడ్డుపై వదిలేశారు..

మర్రిపాలెం: మర్రిపాలెం శివనగర్ కాలనీ గెడ్డలో పేరుకుపోయిన వ్యర్థాలను వారం రోజుల కిందట తొలగించారు. అయితే గెడ్డలో తొలగించిన వ్యర్థాలను పెద్ద కుప్పలుగా ప్రధాన రహదారిపైన వేసి వదిలేశారు. దీనితో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు వ్యర్థాలు రోడ్డంతా విస్తరించి ఈ మార్గంలో రాకపోకలు సాగించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈవ్యర్థాల నుంచి దుర్వాసన వెదజల్లడంతోపాటు దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే వ్యర్థాలను తొలగించే విధంగా చర్యలు తీసు కోవాలనివారు కోరుతున్నారు.



రోడ్డుపై వదిలేసిన వ్యర్థాలు



ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

సీతమ్మధార: సీతమ్మధార ఆంధ్రాబ్యాంకు జోనల్ కార్యాలయం వద్ద మట్టి వినాయక ప్రతిమలను గురువారం ఉచితంగా పంపిణీ చేశారు. ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బ్యాంకు జోనల్ మేనేజర్ ఈ.కోటిరెడ్డి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఏజీఎంలో బాబూజీ, చీఫ్ మేనేజర్లు జయరాజ్, శ్రీధర్, వీరభద్రరావు, నాయుడు, యూనియన్ నాయకులు సుందరరావు, వసంతరావు, శివ పాల్గొన్నారు.







రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో మధురానగర్ విద్యార్థుల ప్రతిభ

సీతంపేట: మధురానగర్‌లోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో జరిగిన బాక్సింగ్ పోటీల్లో బంగారు పతకాలను సాధించారు. కృష్ణా జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఒపెన్ మెన్ అండ్ వుమెన్ బాక్సింగ్ చాంపియన్ షిప్ ఈనెల 20న విజయవాడలో నిర్వహించారు. ఈ పోటీలో మధురానగర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల నుంచి పదో తరగతి చదువుతున్న ఎండీ రీఫాత్ ఆరా 44-46 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించింది. తొమ్మిదో తరగతి చదువుతున్న ఎండీ లీయాఖత్ అలీ బాలుర 45-50 కిలలో విభాగంలో బంగారు పతాకం సాధించాడు. ఎనిమిదో తరగతి చదువుతున్న ఎండీ సానియా నిఖాత్ 40-42 కిలోల బాలికల విభాగంలో సిల్వర్ మెడల్ సాధించింది. వీరిని గురువారం పాఠశాలలో హెచ్‌ఎం వై.కృష్ణ, ఉపాధ్యాయులు ఎ.సూర్యానారాయణ, నాగలక్ష్మి తదితర ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో వీరు మరిన్ని పతకాలు సాధించాలన్ని కోరారు.



పతకాలు సాధించిన విద్యార్థులు

నవరాత్రి ఉత్సవ నిర్వాహకులకు పోలీసుల అవగాహన

తాటిచెట్లపాలెం: కంచరపాలెం, ఎయిర్‌పోర్టు పోలీసుస్టేషన్ పరిధిలో వున్న వినాయక మండపాలను గురువారం పోలీసులు పరిశీలించి నిర్వాహకులకు అవగాహన కల్పించారు. మండపాల ఆవరణలో అశ్లీల నృత్యాలు, ధ్వని కాలుష్యం ఉంటే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ప్రతి మండప నిర్వాహకుల నుంచి ఐదుగురు సభ్యుల ఆధార్ కార్డు, వారి పూర్తి వివరాలను తెలుసుకొన్నారు. స్మార్ట్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి మండపానికి బార్‌కోడ్ జారీ చేస్తున్నారు. ఈ రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో 150కి పైగా నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తినా నిర్వాహకులపై చర్యలు తీసుకోంటామన్నారు. కార్యక్రమంలో కంచరపాలెం, ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ల సీఐలు చంద్రశేఖర్, ప్రభాకర్ ఎస్‌ఐలు పాల్గొన్నారు.

లక్ష్మీ వినాయక దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు

విశాఖకల్చరల్: ఎన్‌హెచ్ 5 ఆంధ్రజ్యోతి కార్యాలయం పక్కన ఉన్న లక్ష్మీవినాయక స్వామిదేవాలయంలో వినాయక చవితి ఉత్సవాలు ఈనెల 25నుంచి సెప్టెంబరు 2వరకు బాలానంద శివాచార్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్టు గురుపాదసేవా సమితి ప్రతినిధి తెలిపారు. శుక్రవారం ఉదయం 4గంటలకు సుప్రభాతసేవ, మధ్యాహ్నం 1 గంట నుంచి 2గంటల వరకు అన్నదానం, సాయంత్రం రేడియో, టీవీ కళాకారులు జి.నారాయణ నాదస్వరం కచేరి ఉంటుందన్నారు. 25న మనో రంజని సంగీత పాఠశాలకు చెందిన గుడిమెట్ల శారద బృందం సంగీత కచేరి, 26న చైతన్య సోదరుల అన్నమాచార్య సంకీర్తన, 27న నటరాజ్ మ్యూజిక్, డాన్స్ అకాడమీ కూచిపూడి నృత్యప్రదర్శన, 28న జేజినారాయణ హరికథాగానం ఉంటుందన్నారు. 29, 30న రామకృష్ణానంద ఆధ్యాత్మిక ప్రవచనం, 31న నిష్టల కృష్ణవేణి వీణానాదం, 1న విద్యాధరి స్కూల్ ఆఫ్ మ్యూజిక్ జగదాంబ బృందంతో కర్ణాటక సంగీత కచేరి ఉంటుందన్నారు. 2న పురాణ ఇతిహాసాలపై క్విజ్ పోటీలు, కె.శ్రీనివాస్ మిమిక్రీ ఉంటాయన్నారు. కార్యక్రమాలకు ఎంవీ రాజశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తారని తెలిపారు.

వినాయక చవితి సందడి



సబ్బవరంలో విక్రయానికి సిద్ధంగా ఉన్న బొమ్మలు



పెందుర్తిలో విగ్రహానికి తుదిమెరుగులు దిద్దుతున్న దృశ్యం



పరవాడ మార్కెట్‌లో పండ్ల దుకాణం వద్ద రద్దీ

- కొలువదీరనున్న గణనాథులు
- మండపాలకు తుదిమెరుగులు దిద్దుతున్న నిర్వాహకులు
- విస్తృతంగా మట్టి బొమ్మల పంపిణీ
- కిటకిటలాడిన మార్కెట్లు
- పూజా సామగ్రి ధరలకు రెక్కలు

పెందుర్తి : వినాయక చవితి సందడి పెందుర్తిలో గురువారం కనిపించింది. వివిధ రూపాల్లో ఉన్న గణనాథుని విగ్రహాలు కొలువదీరనున్నాయి. ఈ ఏడాది మట్టితో తయారు చేసిన బొమ్మల కొనుగోలుకే ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. వినాయక చవితి పూజకు సంబంధించిన సామగ్రి కొనుగోలుకు వచ్చిన ప్రజలతో పెందుర్తి మార్కెట్ రద్దీగా మారింది. మరో పక్క మండపాలు ఏర్పాటు చేస్తున్న యువత తుది మెరుగులు దిద్దే పనిలో ఉన్నారు. చాలామంది పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో అపశృతికి తావు లేకుండా ఉండేందుకు పోలీసులు సూచనలిస్తున్నారు.

సబ్బవవరం : వినాయకచవితి నేపథ్యంలో గురువారం ఉదయం నుంచి స్థానిక మార్కెట్ కిటకిటలాడింది. వినాయకుని ప్రతిమలు, పూలు, పళ్లు, పత్రి, ఇతర పూజా సామగ్రి కొనుగోలుకు పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.డిమాండ్ ఉండడంతో వ్యాపారులు ధరలు విపరీతంగా పెంచేశారు.

పరవాడ: వినాయక చవితికి సంబంధించిన పూజా సామాగ్రి ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. మండల కేంద్రం పరవాడలో పండ్లు, పత్రి ధరలు చుక్కలను తాకాయి. యాపిల్ రూ.15, జామకాయ రూ.5, ఇక పువ్వుల విషయానికొస్తే రెండు చామంతి పువ్వులు రూ.5 చొప్పున విక్రయించారు. అరటిపళ్లు, కొబ్బరికాయల ధరలు కూడా పెంచేశారు. ధరల సంగతి ఎలా ఉన్న దుకాణాలన్నీ కిటకిటలాడాయి.

విస్తృతంగా మట్టి బొమ్మల పంపిణీ..

పెందుర్తి: న్యాయవాది మళ్ల తులసీరామ్ ఆర్థిక సహకారంతో సమకూర్చిన వినాయకుని మట్టి బొమ్మలను ఓజా జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకుడు వాల్మీకి తదితరులు పాల్గొన్నారు. మండల పరిషత్‌లో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి మట్టి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. సాయి హెల్పింగ్ చారిటిబుల్ ట్రస్ట్ వారు పెందుర్తి కూడలిలో మట్టి బొమ్మలు పంపిణీ చేశారు.

పరవాడలో..

పరవాడ: వినాయక చవితి పూజకు ప్రతి ఒక్కరూ వినాయకుని మట్టి ప్రతిమలనే వినియోగించాలని ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు పిలుపునిచ్చారు. వాడచీపురపల్లి యువ యూత్ ఆధ్వర్యంలో సమకూర్చిన వినాయకుని మట్టి ప్రతిమలను సంతబయలు వద్ద గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూండ్రపు శ్రీనివాసరావు, యువ యూత్ ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా రామసేన, శ్రీ లక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మండల కేంద్రం పరవాడలో మట్టి ప్రతిమలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు గొర్లె గోపాల కృష్ణ, కూండ్రపు స్వామినాయుడు, పైలా రాధాకృష్ణ, పైలా బుజ్జి, గొర్లె శ్రీను, మాసవరపు చిన్న, చుక్క వెంకటరావు, చుక్క గోపి పాల్గొన్నారు. ఫార్మాసిటీలోని లారస్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో పరవాడ సంతబయలు వద్ద మట్టి ప్రతిమల పంపిణీ జరిగింది. కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సీహెచ్ నరసింహారావు, ఇతర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు. వినాయకుని మట్టి ప్రతిమలనే పూజిద్దాం అంటూ సాలాపువానిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు గురువారం గ్రామంలో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మి కాంతం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సబ్బవరంలోని న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన మట్టి బొమ్మల తయారీ పోటీలో పాల్గొన్న విద్యార్థులు

లా వర్సిటీలో బొమ్మల తయారీ పోటీలు

సబ్బవరం రూరల్ : సబ్బవరం దామోదారం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయంలో విద్యార్థులకు గురువారం వినాయకుని ప్రతిమల తయారీ పోటి నిర్వహించారు. వీసీ కేశవరావు ఆధ్వర్యంలో జరిగిన పోటిలో 21మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా గుర్తించడమే కాకుండా తోటి వారికి అవగాహన కల్పించాలని విద్యార్థులను కోరారు. పోటిలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. విజేతలకు వర్సిటీ వార్షికోత్సవం రోజున బహుమతులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ దయానందమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పద్మావతి కళాశాలలో చవతి పూజలు

సబ్బవరం : మండలంలోని పద్మావతి డిగ్రీ, డీఈడీ కళాశాలలో గురువారం వినాయకచవితి ఉత్సవాలు నిర్వహించారు. శుక్రవారం సెలవు కావడంతో విద్యార్థులతో కలిసి ఒక రోజు ముందుగా పూజ చేసుకున్నామని కళాశాల ప్రిన్సిపాల్ గాయత్రీ తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన వినాయకుని మట్టి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యకమ్రంలో వైస్ ప్రిన్సిపాల్ పి అప్పారావు, ఇతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వినాయక పూజలో పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు →





వాడచీపురపల్లిలో ప్రతిమలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు



పరవాడలో మట్టి వినాయక ప్రతిమలను అందజేస్తున్న రామసేన ప్రతినిధులు



పెందుర్తి మార్కెట్‌లో రద్దీ

'మట్టి వినాయకుని పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం'

సబ్బవరం రూరల్ : సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయకుని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో నర్సింగ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ వినాయకుని మట్టి ప్రతిమలనే ఉపయోగించాలని పిలుపునిచ్చారు. మరో అతిథి విశ్రాంత అధ్యాపకుడు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వినాయక చవితిని సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని కోరారు.

అనంతరం విద్యార్థులు తయారు చేసిన మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ఎస్.సత్యప్రసాద్, బోటనీ లెక్చరర్ షర్మిళ, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో నర్సింగరావు

ఆంధ్రజ్యోతి
విశాఖ పశ్చిమ
విశాఖ సిటీ। శుక్రవారం 25 ఆగస్టు 2017

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్‌ల ఫోన్ నంబర్లు
గోపాలపట్నం ట్రాఫిక్: 2760264
లా అండ్ ఆర్డర్: 2520933


కొనుగోలుదారులతో కిక్కిరిసిన గోపాలపట్నం


రద్దీగా ఉన్న రైతుబజారు రోడ్డు


రద్దీగా ఉన్న మర్రిపాలెం మార్కెట్

మార్కెట్లకు వినాయక చవితి శోభ

కొనుగోలుదారులతో కిటకిటలాడిన మార్కెట్లు

పండ్లు,పూలు ధరలకు రెక్కలు

గోపాలపట్నం: గోపాలపట్నం మార్కెట్‌కు వినాయక చవితి సందడి వచ్చింది. చవితి పర్వదినం సందర్భంగా గోపాలపట్నం కూడలి, రైతుబజారు ఏరియా, బంకు కూడలి కొనుగోలుదారులతో కిటకిటలాడాయి. కాగా బజారులకు కొనుగోలుదారుల తాకిడి అధికంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో గోపాలపట్నం కూడలి నుంచి బంకు కూడలి వరకూ సర్వీసురోడ్డులో ఉదయం నుంచి వాహన రాకపోకలను నిషేధించారు. ఉదయం నుంచి బజారుల్లో పూజాసామగ్రి అమ్మకాలు ప్రారంభించారు. అయితే వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ పోలీసులు నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇక రైతుబజారు కూడా కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయింది. సాధారణ రోజుల్లో సుమారు వెయ్యిమంది కొనుగోలుదారుల వస్తే పండుగ సందర్భంగా సుమారు 6వేలకు పైగా కొనుగోలుదారులు బజారుకు వచ్చినట్లు అంచనా. రైతుబజారులో పూజాసామగ్రి, కూరగాయలు కొనుగోలుచేసే కొనుగోలుదారులతో రైతుబజారు రోడ్డు కిక్కిరిసిపోయింది.

పండ్లు,పూల ధరలకు రెక్కలు...

వినాయ చవితి సందర్భంగా పండ్లు, పూలకు డిమాండ్ పెరగడంతో వీటి ధరలకు రెక్కలొచ్చాయి. సాధారణ రోజులతో పోలిస్తే చాలా పూల ధరలు రెట్టింపు కంటే ఎక్కువ ధర పలికాయి. ఎన్నడూ లేనివిధంగా చామంతి, బంతి పూలు రూ.10కి మూడు చొప్పున విక్రయించడంతో కొనుగోలుదారులు కళ్లుతేలాశారు. అదే విధంగా అరటిపండ్లు, కొబ్బరికాయల ధరలు కూడా స్వల్పంగా పెరగడంతో కొనుగోలుదారులపై భారం పడింది.

గణపతి పూజకు సర్వం సిద్ధం

మల్కాపురం: గణనాథుని పండుగకు సర్వం సిద్ధమైంది. పారిశ్రామిక ప్రాంతంలో ఏ మూల చూసిన వినాయకచవితి పందిళ్లతో సందడి వాతావరణం నెలకొంది. శుక్రవారం వినాయకచవితి సందర్భంగా గురువారం ఉదయం ఆరు గంటల నుంచి మల్కాపురం, శ్రీహరిపురం మార్కెట్‌లలో వినాయక విగ్రహాలు, చెరుకు, వెలంకాయ, తదితర పండ్లు, ఇతర పూజ సామగ్రితో నిండిపోయాయి. ఈప్రాంతంలో శ్రీహరిపురంలో వినాయకుని భారీ విగ్రహాన్ని పూజకు సిద్ధం చేశారు. ప్రకాశనగర్‌లో లడ్డువినాయకుడు పూజలు అందుకోవడానికి సిద్ధమయ్యాడు. కాగా మట్టి విగ్రహాలను వినియోగిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదం జోరుగా ప్రచారం సాగిన నేపథ్యంలో దాదాపు అన్ని చోట్ల మట్టి వినాయక విగ్రహలను పూజకు సిద్ధం చేశారు.

కిటకిటలాడిని మర్రిపాలెం మార్కెట్

మర్రిపాలెం: వినాయకచవితి సందర్భంగా మర్రిపాలెం మార్కెట్ ఉదయం నుంచి కొనుగోలుదారులతో కిటకిటలాడింది. గణనాథుని పూజకు సంబంధించిన పూజా సామగ్రి, వినాయకుని ప్రతిమలు కొనుగోలు చేసేందుకు పెద్దఎత్తున కొనుగోలుదారులు రావడంతో దుకాణాలు రద్దీగా కనిపించాయి. కిరాణా దుకాణాలు కూడా కొనుగోలుదారులతో రద్దీగా కనిపించాయి. పూజా సామగ్రి ధరలు గత సంవత్సరంతో పోల్చుకుంటే చాలా ఎక్కువగా ఉన్నాయని కొనుగోలుదారులు అసంతృప్తి వ్యక్తం చేసారు. డజను ఆరటిపళ్ళు రూ.60నుంచి 80కు, కొబ్బరికాయ చిన్నసైజులో ఉన్నది రూ.25కు పెద్దసైజు రూ.30కు విక్రయిస్తున్నారు. పత్రికూడా రూ.30కు విక్రయిస్తున్నారని పలువురు వాపోయారు.


భూగర్భపైప్ లీకేజీలకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

పైపులైను లీకేజీకి మరమ్మతులు

సింధియా: కొండవాలు గ్రామాల ట్యాంకులకు తాగునీరు పంపింగ్ చేసే భూగర్భ పైప్‌లైన్ లీకవడంతో జీవీఎంసీ మంచి నీటి విభాగం సిబ్బంది గురువారం మరమ్మతులు చేశారు. రెండు రోజుల కిందట 49వ వార్డు చింతల్లోవ కూడలి ప్రధాన రహదారిలో భూగర్భ పైప్‌లైన్ జాయింట్లలో రబ్బరు వాచర్లు పాడవడంతో తాగునీరు లీకేజీ అయినట్టు సిబ్బంది గుర్తించారు. ఈ పైప్‌లైన్‌తో మల్కాపురం పోలీస్‌స్టేషన్‌కు ఎదురుగా ఉన్న పంపింగ్‌హౌస్ నుంచి కొండవాలు కాకరలోవ, చింతల్లోవ, క్రాంతినగర్‌లలోని మూడు ట్యాంకులకు తాగునీరు సరఫరా అవుతుంటుంది. అధికారులు లీకేజీలకు మరమ్మతులు చేశారు. కాగా ఇదే లైన్‌లో మరో రెండుచోట్ల లీకేజీలను గుర్తించినట్టు జీవీఎంసీ తాగునీటి సరఫరా విభాగ వర్క్‌ఇన్‌స్పెక్టర్ తెలిపారు. కొండవాలు గ్రామాలకు మంచినీటి సరఫరాకు అంతరాయం లేకుండా మరమ్మతులు చేస్తామని ఆయన పేర్కొన్నారు.


సమావేశమైన రిటైర్డ్ ఉద్యోగులు

మా బకాయిలపై ప్రకటన చేయాలి

షిప్‌యార్డు రిటైర్డు ఉద్యోగుల డిమాండ్

మల్కాపురం: తమ బకాయిల చెల్లింపులపై షిప్‌యార్డు యజమాన్యం స్పష్టమైన ప్రకటన చేయాలని రిటైర్డ్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. మల్కాపురం సీపీఎం కార్యాలయంలో గురువారం రిటైర్డు ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడారు. తమకు రావాల్సిన బకాయిలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇది యజమాన్యానికి తగదని ఆవేదన వ్యక్తం చేశారు. షిప్‌యార్డు ఆస్తుల అటాచ్‌మెంట్‌తో తమకు ఏటువంటి సంబంధం లేదని తమకు న్యాయబద్దంగా చెల్లించవలసిన బకాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈమేరకు తమ బకాయిలు కోసం ఆందోళన కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేశామని తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి రెయిన్‌కోట్లు పంపిణీ

ఎన్ఏడీ జంక్షన్: జీవీఎంసీ 41, 42 వార్డుల్లోని పారిశుధ్య సిబ్బందికి రెయిన్‌కోట్లను పంపిణీ చేశారు. వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఎంహెచ్‌వో మురళీమోహన్ హాజరై వంద మంది సిబ్బందికి రెయిన్ కోట్లు అందజేశారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య నిర్వాహణకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. ఎండ,వాన తేడా లేకుండా వారు నిరంతరం సేవలందిస్తున్నారన్నారు. వర్షాకాలం నేపథ్యంలో వారికి ఉపయోగపడేవిధంగా రెయిన్‌కోట్లు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, సత్యం, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న కిరణ్

వినాయక ప్రతిమల పంపిణీ

గోపాలపట్నం: వినాయ చవితిని పురస్కరించుకుని వైసీపీ 66వ వార్డు అధ్యక్షుడు దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో గణపతినగర్‌లో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా కిరణ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యనివారణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలనే వినియోగించాలని పిలుపునిచ్చారు. పరిసర ప్రాంతాలకు చెందిన ప్రజలకు సుమారు 500 వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు.

డిటెన్షన్ విధానం వద్దు

విశాఖపట్నం: బాలల హక్కులను హరించే విధంగా ఉన్న డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని చైల్డ్‌రైట్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కన్వీనర్ ఆర్.వెంకటరెడ్డి, రాష్ట్ర అధ్యక్షుడు గుండు సీతారాం డిమాండ్ చేశారు. బర్మాక్యాంపు కె.కాలనీ ప్రాథమిక, ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. డిటెన్షన్ విధానం అమలు పరిస్తే మంచిదా, లేక పాత విధానం మంచిదా అన్న విషయంపై అవగాహన కల్పించారు.


మల్కాపురం మార్కెట్ వీధిలో క్షీణించిన పారిశుధ్యం


మల్కాపురం వీధిలో అధ్వానంగా ఉన్న పరిసరాలు

మల్కాపురంలో క్షీణించిన పారిశుధ్యం

కొద్ది రోజులుగా తొలగించని చెత్తకుప్పలు

వైద్య, ఆరోగ్య అధికారి ఆదేశాలు బేఖాతరు

మల్కాపురం: మల్కాపురంలో పారిశుధ్యం క్షీణించింది. ఎక్కడికక్కడ చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. రోజులు గడస్తున్నా పారిశుధ్య సిబ్బంది చెత్తకుప్పలను తొలగించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. చెత్తను ఎందుకు తీయడం లేదని ప్రశ్నిస్తే మీరు అధికారులకు ఫిర్యాదు చేయడం వల్లే చెత్తను తీయడం లేదని పారిశుధ్య సిబ్బందే చెబుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిని బట్టి చూస్తే ఇక్కడ శానిటేషన్ విభాగం తీరు ఏలా ఉందో అర్థమవుతుందని వాపోతున్నారు. గ్రేటర్ విశాఖ 49వ వార్డు మల్కాపురం గ్రామంలో వీధులన్నీ కంపుకొడుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఈ ప్రాంతంలో ఇటీవల తొలగించిన అక్రమణల వ్యర్థాలన్నీ కాలువలోనే ఉన్నాయి. కొన్నింటిని బయటకు తీసి రోడ్డు మీద అలాగే వదిలేశారు. రోజులు గడస్తున్నా వాటిని అక్కడి నుంచి తొలగించడంలేదు. స్వయంగా జోన్ 4 సహాయ వైద్యఆరోగ్యశాఖ అధికారి మురళీమోహన్ ఈ చెత్తలను తొలగించాలని వారం రోజుల కిందట సంబంధిత సిబ్బందిని ఆదేశించినా ఆయన మాటాను కూడా ఇక్కడ శానిటేషన్ విభాగం సిబ్బంది లెక్కచేయడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. చెత్తను తొలగించకపోవడంతో దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పిల్లలకు ఎంఆర్ టీకాలు

పెదగంట్యాడ: నెలిముక్కులోని పలు పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సుమారు 200 మంది పిల్లలకు టీకాలు వేశారు. తల్లిదండ్రులందరూ పిల్లకు టీకాలు తప్పక వేయించాలని వైద్యాధికారిణి ఎస్తేర్‌రాణి సూచించారు.

గ్రామాల అభివృద్ధిలో పారిశుధ్య కార్మికులు కీలకం

జడ్సీ ఆర్.సోమన్నారాయణ

అగనంపూడి: గ్రామాల అభివృద్ధిలో పారిశుధ్య కార్మికులు కీలకపాత్ర పోషిస్తున్నారని గాజువాక జోనల్ కమిషనర్ ఆర్.సోమన్నారాయణ పేర్కొన్నారు. స్థానిక రాజీవ్‌గాంధీ కల్యాణమండపంలో జీవీఎంసీ 55, 56, 57 వార్డులకు చెందిన పారిశుధ్య కార్మికులను గురువారం తడి, పొడి చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వాహణ పనుల అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్సీ మాట్లాడుతూ నిత్యం కార్మికలంతా గ్రామాల్లో తిరిగి పరిసరాల పరిశుభ్రంగా వుంచాలన్నారు. ఏఎంహెచ్‌వో జయరామ్ మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలన్నారు.



ప్రసంగిస్తున్న జడ్సీ సోమన్నారాయణ



సదస్సులో పారిశుధ్య కార్మికులు

ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బీవీ. రామారావు, బుద్ద మహాలక్ష్మినాయుడు, సూపర్‌వైజర్లు నాయుడు, పైడిరాజు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

యుగ పురుషుడు ఎన్టీఆర్: పల్లా

కూర్మన్నపాలెం: మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్‌టీ రామారావు యుగ పురుషుడు అని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. వడ్లపూడిలో ఎన్టీఆర్ పార్కులో గురువారం ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు పల్లా ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వార్డు పార్టీ అధ్యక్షుడు బొండా జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ 1983లో ఎన్టీఆర్ శంకుస్థాపన చేసిన ఈ పార్కులో మూడు దశాబ్దాల తర్వాత ఆయన విగ్రహాన్ని తాను ఆవిష్కరించడం ఆనందంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో గొర్లె వెంకునాయుడు, లేళ్ల కోటేశ్వరరావు, పల్లా శ్రీనివాసరావు, పప్పు రాజారావు, రాజన్‌రాజు, మాటూరి లక్ష్మణరావు, డి.వి.అప్పారావు, దుప్పాడ సన్యాసిరావు, వర్రె రాంబాబు, కళ్లేపల్లి శ్రీనివాసవర్మ, గొలగాని సన్యాసిరావు, కర్రి ఈశ్వరరావు, బొండా గోవిందరాజు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న పల్లా

స్వచ్ఛందంగా రక్తదానం చేయండి

కూర్మన్నపాలెం: రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని వీఎస్ఈజడ్ కమిషనర్ శోభనా కేఎస్ రావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీఎస్ఈజడ్‌లోని బయోమ్యాక్స్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఆయన మాట్లాడుతూ ప్రమాదాల్లో రక్తం అందక పలువురు మృత్యువాత పడుతున్నారని, ఇటువంటి శిబిరాల్లో సేకరించిన రక్తం ప్రమాద సమయాల్లో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ప్రసాద్, వర్మ, ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యానికి కుట్ర: గఫూర్

ఉక్కుటౌన్‌షిప్: ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యానికి ప్రభుత్వాలు కుట్ర చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఏ గఫూర్ అన్నారు. స్టీల్‌ప్లాంట్ సీఐటీయూ కార్యాలయంలో గురువారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు ప్రభుత్వాలు కొమ్ముకాసి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ పదిన విజయవాడలో అఖిలపక్ష కార్మిక సదస్సు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో అఖిలభారత జాతీయ నాయకులు ఎన్.రామారావు, యూనియన్ అధ్యక్షుడు జె.అయోధ్యరాం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఏ గఫూర్

'ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్‌లో ఏకపక్ష నిర్ణయాలు తగదు'

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ విషయంలో కొందరు నాయకులు ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం తగదని అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభా రాఘవలు పేర్కొన్నారు. స్టీల్ ప్లాంట్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసోసియేషన్ ఎన్నికల కౌంటింగ్ విషయం కోర్టులో ఉన్నందున ప్రస్తుతం జనరల్ బాడీ పెట్టడం కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందన్నారు. కార్యక్రమంలో శ్రీరాములనాయక్, కె.కృష్ణయ్య, కుంజా భిక్షమయ్య, సాంబశివ పాల్గొన్నారు.

కాగా.. జనరల్ బాడీ సమావేశం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న విషయం తమ దృష్టికి వచ్చిందని అసోసియేషన్ అధ్యక్షుడు బి.జగ్జీవన్‌రామ్ తెలిపారు. తన ప్రమేయం లేకుండా సమావేశం జరుపుతున్నారని స్పష్టం చేశారు.



మాట్లాడుతున్న రాఘవులు

'గొన్నా'లో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

అగనంపూడి: గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్‌డే వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆహ్వానం పలికారు. వేడుకలను గొన్నా విద్యా సంస్థల కార్యదర్శి జీబీ నాయుడు ప్రారంభించారు. విద్యార్థులసాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ప్రకాశ్, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.